పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 141 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శనివారం 22-8-2026 పేజీలు 12 వెల 5/-

# అమెరికాకు నో!

## రేవంత్ పర్యటనకు పొలిటికల్ క్లియరెన్స్ ఇవ్వని కేంద్రం

- కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై సీఎం రేవంత్ విస్మయం
- కేంద్రం నిర్ణయాన్ని గౌరవిస్తూ పర్యటన రద్దు
- 23న అమెరికాకు బదులు హైదరాబాద్‌కు రేవంత్
- వర్సిటీలతో ఒప్పందాల బాధ్యత అధికారులకు
- అమెరికాలో కార్యక్రమాలు సీఎం స్థాయికి తగవు
- అందుకే రాజకీయ అనుమతికి నిరాకరించాం
- విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వివరణ
- బ్రిటన్, అమెరికా పర్యటనల ఉద్దేశం ఒకటే అయినా అనుమతి నిరాకరణపై ప్రభుత్వ వర్గాల్లో విస్మయం



**హైదరాబాద్, ఆగస్టు 21 మీడియా టుడే**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన రద్దయింది. ఆయన బ్రిటన్ పర్యటనకు అనుమతులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం అమెరికా పర్యటనకు మాత్రం ఇవ్వడానికి నిరాకరించింది. దీంతో ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని గౌరవిస్తూ తన అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నారు. వాస్తవానికి ఈ నెల 21 నుంచి 29 వరకు రేవంత్‌రెడ్డి బ్రిటన్, అమెరికా దేశాల్లో అంతర్జాతీయ వర్సిటీలతో ఒప్పందాల కోసం పర్యటన పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయా దేశాల్లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు అనుమతులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కార్యాలయం ప్రతిపాదనలు పంపింది. తొలుత రేవంత్‌రెడ్డి బ్రిటన్ పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. సాధారణంగా రాష్ట్రాల ముఖ్యమంత్రుల పర్యటనలకు కేంద్ర ప్రభుత్వం తేలికగానే అనుమతులు మంజూరు చేస్తూ ఉంటుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇదే భావనతో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం రాత్రి లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్లి పోయారు. ఇంతలో కేంద్ర ప్రభుత్వం అమెరికా పర్యటనకు పొలిటికల్ క్లియరెన్స్‌ను నిరాకరించింది. బ్రిటన్ పర్యటనకు అనుమతినిచ్చి అమెరికా పర్యటనకు నిరాకరించడంపై ముఖ్యమంత్రి విస్మయం వ్యక్తం చేశారు. ఈ నెల 23న లండన్ నుంచి బోస్టన్‌కు వెళ్లాల్సిన ముఖ్యమంత్రి తాజా పరిస్థితుల నేపథ్యంలో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. సీఎం అమెరికా పర్యటనకు అనుమతిని నిరాకరించడం పైన కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శుక్రవారం ఢిల్లీలో వివరణ ఇచ్చారు. రేవంత్ బ్రిటన్ పర్యటనకు అనుమతిని ఇచ్చామని వెల్లడించిన ఆయన.. అమెరికా పర్యటనకు మాత్రం అనుమతి నిరాకరించినట్లు చెప్పారు. "ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖుల విదేశీ పర్యటనలకు పొలిటికల్ క్లియరెన్స్ ఇచ్చే ముందు కేంద్ర విదేశాంగ శాఖ ఆయా పర్యటనలను పరిశీలిస్తుంది. ప్రతిపాదిత కార్యక్రమాలు వారు నిర్వహిస్తున్న పదవికి, పర్యటన ఉద్దేశానికి తగిన విధంగా ఉండాలి. అమెరికా పర్యటన కార్యక్రమం ఆ ప్రమాణాలకు అనుగుణంగా లేదని భావించాం. అందుకే పొలిటికల్ క్లియరెన్స్ నిరాకరించాం" అని వివరించారు. విధి విధానాలు, ప్రొటోకాల్ ప్రకారం సీఎం రేవంత్‌రెడ్డి యూకే, అమెరికా పర్యటనలకు అనుమతిని ఇవ్వాల్సిందిగా తెలంగాణ సీఎంఓ కేంద్ర ప్రభుత్వాన్ని ముందే కోరింది. కేంద్ర ప్రభుత్వం తొలుత యూకే పర్యటనకు అనుమతిని ఇచ్చింది. ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలకు సర్వ సాధారణంగా అనుమతులు వచ్చే ఆనవాయితీ ఉండటం, అప్పటికే లండన్ పర్యటనకు కేంద్రం అనుమతులు ఇచ్చేయడంతో షెడ్యూల్‌ను ప్రకటించేసి తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందంతో సీఎం లండన్‌కు వెళ్లి పోయారు. బృందం యూకేకు చేరుకున్న తర్వాత అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వడం లేదని కేంద్రం తెలియజేసింది.

### 105 ఏళ్ల వృద్ధుడికి సుప్రీంకోర్టులో

# భారీ ఊరట..

## జీవిత ఖైదు రద్దు..



**హైదరాబాద్, ఆగస్టు 21 మీడియా టుడే**
హత్యకేసులో జీవిత ఖైదు శిక్ష పడిన 105 ఏళ్ల వృద్ధుడికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. మిగిలిన శిక్షా కాలాన్ని రద్దు చేస్తూ శుక్రవారం సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఆ వివరాల్లోకి వెళితే.. పశ్చిమ బెంగాల్‌లోని మల్ద జిల్లాకు చెందిన రసిక్ చంద్ర మొండల్ 1920లో జన్మించారు. 1988లో మర్డర్ కేసులో ఆయన జైలు పాలయ్యారు. 1994లో కోర్టు అతడిని దోషిగా తేల్చి జీవిత ఖైదు విధించింది. తనకు పడ్డ శిక్షను సవాల్ చేస్తూ మొండల్ 2018లో కోల్‌కతా హైకోర్టులో పిటిషన్ వేశారు. హైకోర్టు ఆయన పిటిషన్‌ను కొట్టేసింది. తర్వాత అపెక్స్ కోర్టుకు వెళ్లగా.. అక్కడ కూడా మొండల్‌కు నిరాశే ఎదురైంది. దీంతో మొండల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వయసును దృష్టిలో ఉంచుకుని శిక్షా కాలం ముగియటానికంటే ముందే తనను రిలీజ్ చేయాలంటూ ఆయన పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు 2024 నవంబర్ 29వ తేదీన మొండల్‌కు మధ్యంతర బెయిల్ మంజూర్ చేసింది. శుక్రవారం మరోసారి సుప్రీంకోర్టులో మొండల్ పిటిషన్‌పై విచారణ జరిగింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వీ మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం పిటిషన్‌పై విచారణ జరిపింది. పిటిషనర్ వయసును దృష్టిలో ఉంచుకుని కేసును ముగిస్తున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది. మిగిలిన శిక్షాకాలాన్ని కూడా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. సుప్రీంకోర్టు తీర్పుతో 105 ఏళ్ల వయసులో రసిక్ చంద్ర మొండల్ జీవిత ఖైదు నుంచి విముక్తి పొందారు.

### సర్కారు బడి తనిఖీకి వెళ్లిన

# సీజేపీ బృందంపై దాడి

- రాజస్థాన్‌లోని రాంపురా కన్వార్‌పురాలో ఘటన
- రాళ్లు, కర్రలతో విరుచుకుపడ్డ స్థానికులు
- వాహనాలు ధ్వంసం.. పలువురికి గాయాలు
- ఇది బీజేపీ గుండాల పనే: దీప్కే



**జైపూర్, ఆగస్టు 21:మీడియా టుడే**
రాజస్థాన్‌లోని జైపూర్‌లో సర్కార్ బడి తనిఖీ చేయడానికి వెళ్లిన కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) బృందంపై శుక్రవారం తీవ్రస్థాయిలో దాడి జరిగింది. 'స్కూల్ ఠీక్ కరో' కార్యక్రమంలో భాగంగా సీజేపీ కో–కన్వీనర్ అశుతోష్ రంకా నేతృత్వంలోని ప్రతినిధుల బృందం.. రాంపురా కన్వార్‌పురా గ్రామంలో బడుల స్థితిగతులను పరిశీలించేందుకు వెళ్లింది. సీజేపీ ప్రతినిధులు గ్రామానికి చేరుకోగానే.. స్థానికులు, బీజేపీ కార్యకర్తలు చుట్టుముట్టి రాళ్లతో, కర్రలతో విరుచుకు పడ్డారని అశుతోష్ ఆరోపించారు. పాఠశాల భవనం ప్రమాదకరంగా ఉందనే కారణంతో, గత కొన్నేళ్లుగా విద్యార్థులకు సమీపంలోని ఓ పశువుల కొట్టంలో తరగతులు నిర్వహిస్తున్నారని.. దీనిని ప్రశ్నించినందుకు తమపై దాడి చేయించారని ధ్వజమెత్తారు. తమ సభ్యులపై దాడి చేసి చొక్కాలు చింపేశారని, వాహనాల అద్దాలు, మొబైల్ ఫోన్లు ధ్వంసం చేశారని.. మహిళా ప్రతినిధులపై బురద చల్లి దుర్భాషలాడారని వాపోయారు. ఈ ఘర్షణల్లో పలువురు సభ్యులకు తీవ్ర గాయాలయ్యాయని, ఒకరి చెయ్యి కూడా విరిగిందని పేర్కొన్నారు. రాజస్థాన్ విద్యాశాఖమంత్రి మదన్ దిలావర్ ఆదేశాల మేరకే.. బీజేపీ గుండాలు తమపై దాడి చేశారని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆగ్రహం వ్యక్తం చేశారు. పశువుల పాకలో నడుస్తున్న బడిని బాగుచేయాలని కోరడమే తమ ప్రతినిధులు చేసిన నేరమా? అని నిలదీశారు. బాధ్యులైన వారిని 48గంటల్లో అరెస్ట్ చేయాలని లేదంటే తమ నిరసనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

### ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి

## ప్రభుత్వం సానుకూలం: మంత్రి సీతక్క

**హైదరాబాద్, ఆగస్టు21: మీడియా టుడే**



ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రతినిధులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. చాలా ఏళ్లుగా వారి సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. గత ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్‌లను విధుల నుంచి తప్పించిందని మండిపడ్డారు. వారిని తిరిగి ఫీల్డ్ అసిస్టెంట్లుగా తమ ప్రభుత్వం విధుల్లోకి తీసుకుందని గుర్తు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్‌ల మధ్య వేతనంలో వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సైజు, పనుల కల్పనకు ముడి పెట్టకుండా ఫీల్డ్ అసిస్టెంట్‌లందరికీ ఒకే విధంగా వేతనం ఉండేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని భరోసా కల్పించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు.. తమను ఎఫ్‌టీఈలుగా గా కన్వర్ట్ చేయాలని కోరుతున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలతో చర్చించి.. త్వరలో తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని వెల్లడించారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులను పెంచడంలో ఫీల్డ్ అసిస్టెంట్ల పాత్ర కీలకమైనదని ఈ సందర్భంగా మంత్రి సీతక్క అభివర్ణించారు. మీరు ఎక్కువ సంఖ్యలో కూలీలను నమోదు చేసి.. వారితో పనులు చేయించాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రతిరోజు రెండు లక్షల కంటే తక్కువగా కూలీల నమోదు ఉందని వివరించారు. ఆ సంఖ్యను కనీసం12 లక్షలకు పెంచాల్సిన అవసరం ఉందని సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

### వివేకా హత్య కేసులో..

# రంగంలోకి ఈడీ!

## ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి నివాసాల్లో తనిఖీలు

- శివశంకర్‌రెడ్డి, గంగిరెడ్డి, సునీల్, దస్తగిరి ఇళ్లలో కూడా..
- పులివెందుల, హైదరాబాద్ సహా ఏడు చోట్ల ఏకకాలంలో సోదాలు
- అవినాశ్ ఇంట్లో 24 లక్షల నగదు స్వాధీనం
- హత్య క్రమంలో చేతులు మారిన డబ్బుపై ఆరా
- మనీ ట్రయల్ కోణంలో తొలి అడుగు



**కడప/హైదరాబాద్, ఆగస్టు 21 మీడియా టుడే**
మాజీ సీఎం జగన్ చిన్నాన్న, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తొలిసారి రంగప్రవేశం చేసింది. శుక్రవారం ఏకకాలంలో హైదరాబాద్‌లోను, కడప జిల్లాలోనూ ఏడు చోట్ల ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి ఇళ్లతో పాటు వివేకా హత్య కేసు నిందితులైన దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, సునీల్ యాదవ్, దస్తగిరి, ఎర్ర గంగిరెడ్డి ఇళ్లలోనూ సోదాలు నిర్వహించింది. అవినాశ్‌రెడ్డి ఇంట్లో రూ.24 లక్షల నగదు, రెండు లాకర్ల తాళాలను, కొన్ని కీలక పత్రాలను, డిజిటల్, ఎలక్ష?ట్రనిక్ ఆధారాలను కూడా స్వాధీనం చేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన ఈడీ అధికారులు సుమారు 40 మంది ఏకకాలంలో పులివెందుల బాకరాపురంలోని ఎంపీ అవినాశ్‌రెడ్డి, జయమ్మ కాలనీలోని దస్తగిరి, మైత్రి లేఅవుట్‌లో ఉంటున్న సునీల్ యాదవ్, సుజాత థియేటర్ వెనుక ఉంటున్న దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, తొండూరు మండలం టి.తుమ్మలపల్లె లోని ఎర్ర గంగిరెడ్డి ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు. అయితే ఆ సమయంలో అవినాశ్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, ఎర్రగంగిరెడ్డి ఇళ్లలో లేరు. ఎంపీ ఇంటికి తాళం వేసి ఉంది. ఆయన చిన్నాన్న మనోహర్‌రెడ్డి వచ్చి తాళం తీయడంతో అధికారులు లోపలకు వెళ్లారు. దాదాపు ఆరున్నర గంటలు తనిఖీలు చేశారు. హైదరాబాద్‌లోని కోకాపేటలో అవినాశ్‌రెడ్డి నివాసంలోనూ 8 గంటలు సోదాలు నిర్వహించారు. బ్యాంకు ఖాతాలు, ఆర్థిక లావాదేవీలు, ఆస్తులకు సంబంధించిన పత్రాలు, ఇతర ఆర్థిక రికార్డులను పరిశీలించి కొన్ని కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే హైదరాబాద్‌లోని మైహోమ్ అవతార్‌లో శివశంకర్‌రెడ్డి నివాసంలోనూ సోదాలు జరిపి కొన్ని డిజిటల్ ఆధారాలు సేకరించినట్లు ఈడీ అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. దస్తగిరి ఇంట్లో కూడా దాదాపు 7 గంటల పాటు విచారణ చేపట్టి పలు వివరాలను రాబట్టడమే గాక 1400 పేజీల డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. తన తండ్రి హత్య కేసులో దర్యాప్తు సక్రమంగా సాగడం లేదని ఆవేదన వ్యక్తంచేస్తూ వివేకా కుమార్తె సునీతారెడ్డి ఈనెల 8వ తేదీన భారత రాష్ట్రపతికి లేఖ రాసిన సంగతి తెలిసిందే. హత్య జరిగి ఏడేళ్లు గడుస్తున్నా కొన్ని కీలక అంశాల చిక్కుముడి వీడలేదని, హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకోలేదని, డబ్బు మూలాలు, మనీ ట్రయల్, హత్య వెనుక ఉన్న విస్తృత కుట్ర, కీలక వ్యక్తుల కదలికలపై దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని ఆమె అందులో తెలిపారు. కేసులో కోట్లాది రూపాయల ఆర్థిక లావాదేవీల కోణాన్ని లోతుగా పరిశీలించాలని ఆమె అభ్యర్థించిన నేప?థ్యంలో ఈడీ దర్యాప్తును ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. హత్యకు డబ్బు ఎవరు సమకూర్చారు? ఆ డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరెవరికి చెల్లించారు? నగదు బదిలీ బ్యాంకు ఖాతాల ద్వారా జరిగిందా? హవాలా మార్గాలను వాడారా? దీని వెనుక ఎవరున్నారనే అంశాలపై ఈడీ దృష్టి సారించడం రాజకీయ వర్గాల్లో కలకలం సృష్టిస్తోంది.

# సురేఖపై వేటు!



- మంత్రివర్గం నుంచి తప్పించే యోచనలో అధిష్ఠానం
- సీఎం రేవంత్‌రెడ్డిపై కొండా సుస్మిత వ్యాఖ్యలతో సీరియస్

**హైదరాబాద్, ఆగస్టు 21: మీడియా టుడే**
సీఎం రేవంత్‌రెడ్డిపై మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మితా పటేల్ పదే పదే విమర్శలు చేస్తుండడంపై అధిష్ఠానం ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వంలో బాధ్యత గల మంత్రి అయివుండీ.. తన కుమార్తె వివాదాస్పద వ్యాఖ్యలు చేయకుండా కొండా సురేఖ అదుపు చేయకపోవడంపై హైకమాండ్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. స్వయంగా సురేఖ సైతం గతంలో సినీ నటులపై, సొంత పార్టీ నాయకులపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు లెక్కల్లోకి వస్తున్నాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆమెను మంత్రివర్గం నుంచి తప్పించే ఆలోచనలో అధిష్ఠానం ఉందని, తద్వారా సీఎం రేవంత్‌రెడ్డిపై, ప్రభుత్వంపై, కాంగ్రెస్ పార్టీపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడే నాయకులకు గట్టి సంకేతం ఇవ్వాలనుకుంటోందని ఏఐసీసీ వర్గాలు అంటున్నాయి. అయితే కొండా సురేఖను క్యాబినెట్ నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకోవాలా? లేక మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఆమెను తప్పించాలా? అన్నదానిపై తర్జన భర్జన పడుతున్నట్లు ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. వాస్తవానికి కొండా సుస్మితా పటేల్ గతంలోనూ ఓసారి సీఎం రేవంత్‌రెడ్డిపై, ఆయన సోదరులపై అనుచిత వ్యాఖ్యలు చేసి.. హైడ్రామా సృష్టించారు. అయితే అప్పుడు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ జోక్యం చేసుకుని మంత్రి సురేఖతో మాట్లాడారు. ఆ తర్వాత తన కుమార్తె చేసిన వ్యాఖ్యలపై మంత్రి క్షమాపణలు చెప్పడంతో ఆ వివాదం అప్పటికి సద్దుమణిగింది.

# రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్‌గా గజ్జల రాంచందర్ నియామకం

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగస్టు 21 న్యూస్**




రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్‌గా శ్రీ గజ్జల రాంచందర్ నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్‌ఆర్) చేతుల మీదుగా గజ్జల రాంచందర్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ నియామకానికి రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ శ్రీధర్ పూర్తి సహకారం అందించారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్‌ఆర్), జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ శ్రీధర్‌తో పాటు పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి గజ్జల రాంచందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గజ్జల రాంచందర్ మాట్లాడుతూ, ఎస్సీ సామాజిక వర్గాల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయడంతో పాటు పార్టీ బలోపేతానికి నిరంతరం పనిచేస్తానని తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ ప్రజలకు, పార్టీకి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. గజ్జల రాంచందర్ నియామకం పట్ల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ శ్రీధర్, జిల్లెలగూడ--మీర్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు చల్లా బాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సిద్ధాల శ్రీశైలం, సీనియర్ నాయకులు పల్లె పాండు, సిద్ధాల బాలప్ప, బల్వంత్ రెడ్డి, ఎస్. మల్లేష్, అర్జున్, ఎస్. సాంబశివ, శ్రీను, సైదులు తదితరులు పాల్గొని గజ్జల రాంచందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యను నిరసిస్తూ నిర్మల్‌లో ప్రైవేట్ టీచర్ల ర్యాలీ

**నిర్మల్ జిల్లా: (మీడియా టుడే) ఆగస్టు 21,2026**

నల్గొండ పాఠశాల ప్రిన్సిపాల్ కె. రూపారెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్మల్‌లో శుక్రవారం ప్రైవేట్ ఉపాధ్యాయులు నిరసన ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం నిర్మల్ జిల్లా అధ్యక్షులు షేక్ అన్సర్ పాషా ఆధ్వర్యంలో ఈ ర్యాలీ చేపట్టారు. జిల్లాలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన సుమారు 50 నుంచి 100 మంది ఉపాధ్యాయులు ర్యాలీలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులు చేతబట్టి తమ నిరసనను వ్యక్తం చేశారు. మంచిర్యాల చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు శాంతియుతంగా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు "రూపారెడ్డి హత్యకు న్యాయం చేయాలి", "ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలి" అంటూ నినాదాలు చేశారు. హత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని, ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బందికి తగిన భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫోరం జిల్లా అధ్యక్షులు షేక్ అన్సర్ పాషా మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయులపై దాడులు జరగడం ఆందోళనకరమన్నారు. ఉపాధ్యాయుల భద్రత విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రూపారెడ్డి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరిదాస్, దినేష్, అర్షద్, సునీల్, ప్రవీణ్, రమేష్,




మురాద్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై రూపారెడ్డి కుటుంబానికి సంఘీభావం తెలిపారు.

# మొగిలి పాక గ్రామంలో వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవం

### ఎస్సీ కాలనీలో వాటర్ ఫిల్టర్ ప్రారంభించిన మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ : ముద్దసాని కిరణ్ రెడ్డి

**మీడియా టుడే వలిగొండ ఆగస్టు : 21**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గ్రామ అభివృద్ధి ప్రదాత ముద్దసాని కిరణ్ రెడ్డి హాజరై వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జడిగే బుచ్చయ్య యాదవ్ ఉప సర్పంచ్ షేక్ సైదులు వార్డు మెంబర్లు



తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముద్దసాని కిరణ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎస్సీ కాలనీలో వాటర్ ఫిల్టర్ కోసం ఎస్సీ కాలనీ వాసులు అడగగా వెంటనే స్పందించి దానికి కావలసిన ఖర్చును తన సొంత నిధులతో ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జడిగే బుచ్చయ్య యాదవ్ గెలిపించినచో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని ఆనాడు చెప్పిన విధంగా మైనార్టీ సోదరులకు కబరస్థాన్ కోసం స్థలం ఎక్కడ చూపించిన దానిని ఏర్పాటు కావలసిన తన వంతు సహకారాన్ని అందిస్తానని రాబోయే రోజుల్లో గ్రామానికి కావలసిన ఎలాంటి సౌకర్యాలైన ముందుండి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్ పబ్బు వెంకటేష్ మచ్చ అండాలు పబ్బు శిరీష బాలు మచ్చ స్వామి సునీత బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భీమనబోయిన బిక్షపతి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, ఆగస్టు 21 (మీడియా టుడే):**

వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మాణం పూర్తిచేసుకున్న లబ్ధిదారుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఆర్డీవో రమణా రెడ్డి పాల్గొన్నారు. నూతనంగా నిర్మించిన ఇళ్లకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఆర్డీవో రమణా రెడ్డి రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నూతన గృహాల్లోకి లబ్ధిదారులను సాదరంగా ఆహ్వానించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. సొంతింటిలోకి అడుగుపెట్టిన లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రతి అర్హులైన కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది, గ్రామస్థులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, వారి కుటుంబ



సభ్యులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**చౌడాపూర్ మీడియా టుడే ఆగస్టు 21:-**

తెలంగాణ రాష్ట్రంలో పూరిగుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా చౌడాపూర్ మండలంలోని మొగులపల్లి గ్రామంలో పూరిగుడిసెలను పరిశీలించారు. పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గ్రామంలో పర్యటించి పూరిగుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాల పరిస్థితులను పరిశీలించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలోని కన్మన్‌కల్వా, కొత్తపల్లి, మల్కాపూర్, నిర్సబ్ తండా, వీరాపూర్, చౌడాపూర్, మందిపాల్ తదితర గ్రామాల్లో ఇళ్లు లేని నిరుపేదలు, పూరిగుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలను గుర్తించి, అర్హత కలిగిన వారికి ప్రభుత్వం ద్వారా ఇళ్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నట్లు ఎం. చంద్రశేఖర్ తెలిపారు. అర్హులైన వారికి త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్సబ్ తండా సర్పంచ్ నారాయణ, చాకల్‌పల్లి సర్పంచ్ చెన్నయ్య, చిన్నమేగ్య తండా సర్పంచ్ పద్మా కోట్యా, చాకల్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్, బొక్కా చెన్నయ్య, మండల ఎంఆర్‌పీఎస్ అధ్యక్షులు మొగులయ్య, మొగులపల్లి రవి, రాములు, సత్యం, శ్రీనివాసులు, శేరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# జ్వరంతో వచ్చిన వారికి మలేరియా, డెంగ్యూ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి - సీజనల్ వ్యాధుల నియంత్రణకు ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

### పట్టణంలో నిరుపయోగంగా ఉన్న పార్కులను గుర్తించి అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**ప్రతి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 21**

వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని రామ్‌నగర్ కాలనీలో కలెక్టర్ పర్యటించి ఆరోగ్య సిబ్బంది ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. కాలనీలో పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, ఇళ్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జ్వరం వంటి లక్షణాలు ఎవరికైనా ఉన్నట్లు గుర్తిస్తే వారికి మలేరియా, డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. దోమల వృద్ధికి అవకాశం లేకుండా నిల్వ నీటిని తొలగించడం, పారిశుద్ధ్యఅ చర్యలను నిరంతరం చేపట్టాలని సూచించారు. జలుపతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం రామ్‌నగర్ కాలనీలోని మున్సిపల్ పార్కును కలెక్టర్ పరిశీలించారు. పార్కు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. పార్క్ లో అవసరమైన మరమ్మతులు, అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఫైల్ పెట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, పట్టణంలో నిరుపయోగంగా ఉండి అభివృద్ధి నోచుకోని పార్కులను గుర్తించి నివేదిక సమర్పించాలని కమిషనర్ కు ఆదేశించారు. తద్వారా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా పార్కులను అభివృద్ధి చేయాలని సూచించారు. కేడీఆర్ బస్తీ దవఖాన పరిశీలన అనంతరం కేడీఆర్ నగర్‌లోని బస్తీ దవాఖానాను కలెక్టర్ సందర్శించి ఓపీ రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా పాము కాటు, కుక్క కాటు బాధితులకు అవసరమైన మందులు, వ్యాక్సిన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. జ్వరంతో వచ్చే ప్రతి రోగికి అవసరాన్ని బట్టి మలేరియా, డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. బస్తీ దవాఖానాలో మందుల నిల్వలు, వైద్య సేవలు, రోగుల వివరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, స్థానిక కౌన్సిలర్ పరుశురాం, ఇతర ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన KLR

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగస్టు 21 న్యూస్**



ఉప్పుగడ్డ తండాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మహేశ్వరం మండల నాయకుడు భరత్ ఇటీవల బైక్‌పై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుసుకున్న మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=) ఆసుపత్రికి వెళ్లి భరత్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులను అడిగి భరత్ ఆరోగ్య పరిస్థితి, అందుతున్న చికిత్స వివరాలను తెలుసుకున్న ఖూ=, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అనంతరం భరత్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. భరత్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఖూ= ఆకాంక్షించారు. ఈ కష్ట సమయంలో భరత్ కుటుంబానికి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. భరత్ త్వరగా కోలుకోవాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు.

# శ్రీ సూర్యగిరి రేణుక ఎల్లమ్మ బోనాలకు ఘన ఆహ్వానం

### మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్

### కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగస్టు 21 న్యూస్ :**

మహేశ్వరం నియోజకవర్గంలో ప్రసిద్ధి చెందిన శ్రీ సూర్యగిరి రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవం సెప్టెంబర్ 1న భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని బోనాల మహోత్సవానికి నిర్వాహకులు ఘనంగా ఆహ్వానించారు. ఈ మేరకు బోనాల మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆంబోజి శ్రీకాంత్ లక్ష్మారెడ్డికి అందజేశారు. ప్రతి ఏడాది వైభవంగా నిర్వహించే ఈ ఉత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ ఆలయ డైరెక్టర్ తోడేటి గోవర్ధన్ రెడ్డి, శ్రీ లక్ష్మీనరసింహ ఆలయ చైర్మన్ కోటగళ్ల రంజిత్ కుమార్, డైరెక్టర్ జమ్మల నారాయణరెడ్డి, కోటగళ్ల రాజ్ కుమార్, బొల్లు దర్శన్, నక్క మహేష్ తదితరులు పాల్గొన్నారు. శ్రీ సూర్యగిరి రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు భక్తులు, ప్రజలు సహకరించాలని నిర్వాహకులు కోరారు. అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని, బోనాల మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరగాలని ఆకాంక్షించారు.

# లోక్య తండాలో జిల్లా కలెక్టర్ పర్యటన

**మీడియట్ డే ఆగస్టు 21**

**త్రిపురారం ( నల్లగొండ జిల్లా బ్యూరో**



త్రిపురారం మండలంలోని లోక్య తండా గ్రామంలో నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పూరిగుడిసెలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలోని చిన్నారులతో కలెక్టర్ ముచ్చటించి వారి చదువు, పాఠశాల హాజరు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యకు దూరం కాకుండా పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని సూచించారు. అనంతరం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి, లబ్ధిదారుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్థుల సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గరుడ స్తంభం పునరుద్ధరణ కార్యక్రమం

### దాత -మాజీ సర్పంచ్ పిప్పిరి శెట్టి కృష్ణ వారి కుటుంబ సభ్యులు



చిలుకూరు ఆగస్టు 21 (మీడియా టుడే)-: **ప్రతినిధి డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ**

చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో గురువారం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గ్రామ పెద్దలు, గుడి చైర్మన్ దేవాలయ కమిటీ సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో దెబ్బతిన్న గరుడ స్తంభం స్థానంలో కొత్తగా గరుడ స్తంభాన్ని ప్రతిష్ట చేయాలని నిర్ణయించినారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తిపిరి శెట్టి కృష్ణ మాట్లాడుతూ కొత్తగా ప్రతిష్టాపన నిర్వహించే గరుడ స్తంభానికి అయ్యే ఖర్చు అయ్యగార్ల ఖర్చు మొత్తం తానే అందిస్తానని పెద్దల సమస్యలో వాగ్దానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నిగడాల వీరయ్య, దేవాలయ కమిటీ సభ్యులు వేమూరి వెంకటేశ్వర్లు, సాదే నాగేశ్వరరావు, గ్రామ సర్పంచి వేమూరి సతీష్ కుమార్, వార్డు నెంబర్లు పాయిలి వెంకటనారాయణ, గన్న కోటేష్ వర్మ, వేమూరి కృష్ణయ్య, గ్రామ పెద్దలు పిపరిశెట్టి కృష్ణయ్య, శ్రీనివాస్ రావు వేమూరి బ్రహ్మయ్య, టిపిరి శెట్టి వెంకన్న, రాయబారపు వెంకటేశ్వర్లు, పాయిలి కోటేశ్వరరావు, ధన మూర్తి వేమూరి వెంకటయ్య, కోటేశ్వరరావు, నరసింహారావు, నరేందర్, తిపిరిశెట్టి లక్ష్మీనారాయణ, వేమూరి జానకి, గోపతి శ్రీను, అమరగాని నరసింహారావు , బడేటి వెంకన్న , గన్న వెంకటేశ్వర్లు, పాయిలి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, రామ్మూర్తి, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

మీడియా టుడే

శనివారం, ఆగస్టు 22, 2026

## చింతపట్లలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ



**యాచారం,ఆగస్టు21(మీడియా టుడే):**
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు యాచారం మండలం చింతపట్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామ అధ్యక్షుడిగా కొంౖడు శంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధికార ప్రతినిధిగా కందుకూరి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శులుగా మస్కు లింగం, కుంటిరి శంకర్, ఉపాధ్యక్షులుగా మస్కు రమేష్, మచ్చ అరుణ్, కోశాధికారిగా మస్కు పృథ్వి, సహాయ కార్యదర్శిగా మస్కు శేఖర్‌ను నియమించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి మూలి మహేష్, మండల అధికార ప్రతినిధి మస్కు యాదగిరి, వీహెచ్పీఎస్ మండల అధ్యక్షుడు చెక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

## మోతే మండలంలో దంపతుల హత్య కేసులో నిందితుడిపై చర్యలు

**ప్రధాన నిందితుడు పోలీస్ కానిస్టేబుల్ మహమ్మద్ షరీఫ్**

**పోలీస్ ఉద్యోగం నుండి డిస్మిస్.**

**ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్.**

**కోదాడ, ఆగస్టు 21 (మీడియా టుడే)–:**
సూర్యాపేట జిల్లా మోతే మండల కేంద్రంలో సంచలనం సృష్టించిన భార్యాభర్తల హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న పోలీస్ కానిస్టేబుల్ మహమ్మద్ షరీఫ్‌ను పోలీస్ ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగిస్తూ (డిస్మిస్) జిల్లా ఎస్పీ) నరసింహ ఐపీఎస్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మోతే మండల కేంద్రంలోని ఒక వ్యవసాయ భూమిలో పాతిపెట్టిన భార్యాభర్తల మృతదేహాల ఘటనపై మోతే పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో అత్యంత వేగంగా దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, పక్కా సమాచారంతో కేవలం 24 గంటల వ్యవధిలోనే నేరానికి పాల్పడిన నిందితులను పట్టుకుని, వారిని రిమాండ్‌కు తరలించడం జరిగింది. ఈ దారుణ హత్య ఉదంతంలో మోతే పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ షరీఫ్ ప్రధాన నిందితుడిగా తేలడం, అతను ప్రస్తుతం రిమాండ్‌లో ఉండడంతో ఈ విషయాన్ని అత్యంత తీవ్రంగా పరిగణించింది. చట్టాన్ని రక్షించాల్సిన స్థానంలో ఉండి ఇటువంటి ఘాతుకానికి ఒడిగట్టడం తీవ్రమైన క్రమశిక్షణా రాహిత్యంగా భావిస్తూ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ సదరు కానిస్టేబుల్‌ను ఉద్యోగం నుండి తొలగిస్తూ తక్షణ ఆదేశాలు జారీ చేశారు. – కేసులో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి సెక్షన్ లు పెట్టడం జరిగినది.– డిఎస్పీ నీ కేసు దర్యాప్తు అధికారిగా నియమించాం.– కేసులో త్వరగా తీర్పు రావడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు కు పంపుతాం.– నేరస్థులకు త్వరగా కఠిన శిక్షలు పడేలా కృషి చేస్తున్నాం.– బాధిత కుటుంబానికి ప్రభుత్వం ద్వారా కంపెంజేశన్ త్వరగా వచ్చేలా చర్యలు తీసుకున్నాం.శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, నేరాలకు పాల్పడినా సొంత శాఖకు చెందిన వారైనా సరే ఉపేక్షించేది లేదని, చట్టం ముందు అందరూ సమానులేనని ఈ చర్య ద్వారా జిల్లా పోలీస్ యంత్రాంగం స్పష్టం చేసింది.

## వెనుకబడిన రంగాలకు రుణాల మంజూరులో వేగం పెంచాలి - అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే ఆగస్టు 21**
వెనుకబడిన రంగాలకు రుణాల మంజూరులో వేగం పెంచాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో 2026--27 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం నాటికి జిల్లాలో బ్యాంకింగ్ రంగం పనితీరు, ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రాధాన్యతా రంగాల వార్షిక రుణ లక్ష్యం రూ.2,599.49 కోట్లు కాగా, జూన్ త్రైమాసికం నాటికి రూ.451.73 కోట్లు, అంటే 17.38 శాతం సాధించారని స్పష్టంచేశారు. ఇతర ప్రాధాన్యతా రంగాలకు రూ.611.03 కోట్ల లక్ష్యానికి గాను రూ.261.51 కోట్లు, 42.80 శాతం రుణాలు అందించారని వివరించారు. వ్యవసాయ, మౌలిక సదుపాయాల కల్పన, విద్యా గృహ రుణాల వంటి రంగాల్లో రుణాల మంజూరు పురోగతి ఆశించిన స్థాయిలో లేదని, ఈ రంగాల్లో బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, ప్రతి నెలా పురోగతిని సమీక్షించుకోవాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందేలా బ్యాంకర్లు చొరవ చూపాలని తెలిపారు.డిపాజిట్లు సేకరిస్తూ రుణాల మంజూరులో వెనుకబడిన బ్యాంకులు పనితీరును మెరుగుపరచుకోవాలని సూచించారు. కోటక్ మహీంద్రా బ్యాంక్, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్‌లలో రుణాల మంజూరు పురోగతి లేకపోవడంపై సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించి, తక్షణ కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. పలిమేల, మొగుళ్లపల్లి, ఘన్‌పూర్ మండలాల్లో 10 రోజుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, నిరుపయోగంగా ఉన్న ఖాతాలను త్వరితగతిన పునరుద్ధరించాలని ఆదేశించారుౢవీ విశ్వకర్మ, ౢవీజుౘా దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలిౢవీ విశ్వకర్మ పథకంలో దరఖాస్తుల తిరస్కరణ రేటు 38.2 శాతంగా ఉండటంపై అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆరా తీశారు. దరఖాస్తుల తిరస్కరణకు గల కారణాలను క్షేత్రస్థాయిలో పునఃపరిశీలించాలని, అర్హులైన లబ్ధిదారులకు రుణాలు త్వరితగతిన మంజూరు చేసి పంపిణీ చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లా అభివృద్ధిలో బ్యాంకింగ్ రంగం కీలక పాత్ర పోషిస్తుందని, వ్యవసాయం, స్వయం ఉపాధి, మహిళా సంఘాలు, సూక్ష్మ పరిశ్రమలు, బలహీన వర్గాలకు రుణ సదుపాయాలను మరింత పెంచాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నాగరాజు, బ్యాంకుల అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి ఐసిడిఎస్12 మహాదేవపూర్

## ఐసిడిఎస్29 అంగన్వాడీ టీచర్ల పోస్టులకు ఆన్లైన్ దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా మహిళ సంక్షేమ అధికారి గొర్రె మల్లేశ్వరి**



**భూపాలపల్లి మీడియా టుడే ఆగస్టు 21**
జిల్లాలోని భూపాలపల్లి ఐసిడిఎస్ పరిధిలో 12 అంగన్వాడి టీచర్ పోస్టులు, మహాదేవపూర్ ఐసిడిఎస్ పరిధిలో 29 అంగన్వాడీ టీచర్ పోస్టులు భర్తీకి ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారి గొర్రె మల్లేశ్వరి తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తుల ప్రారంభ తేదీ 21-08-2026 నుండి చివరి తేదీ 02-09-2026 తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అంగన్వాడి టీచర్ పోస్టులకు విద్యార్హతలు ఇంటర్మీడియట్ లేదా దానికి సస్తమానమైన 12 తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. అభ్యర్థుల వయస్సు 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయసు తేదీ నాటికి 02-07-2026 కలిగి ఉండాలి. అంగన్వాడి పోస్ట్ కు అభ్యర్థి స్థానిక మహిళ అయి ఉండాలి. అంగన్వాడి పోస్ట్ పట్టణ ప్రాంతం అయితే ఆ వార్డు కు చెందిన వారై ఉండాలి, అంగన్వాడి టీచర్ పోస్ట్ కుగ్రామీణ ప్రాంతాల వారు అయితే గ్రామ పంచాయితీ పరిధి వారై ఉండాలన్నారు.ఎస్సీ సబ్ ప్లాన్ క్రింద కేటాయించిన అంగన్వాడీ టీచర్ పోస్ట్ కు అదే గ్రామపంచాయతీలోని ఆవాసాల గ్రామాల నుండి వచ్చిన ఎస్సీ అభ్యర్థులు మాత్రమే అర్హులు అన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ కింద ఎస్టి అంగన్వాడీ టీచర్ పోస్టులకు అదే గ్రామపంచాయతీలోని ఆవాసగ్రామాల హబిటేషన్ నుండి వచ్చిన ఎస్టి అభ్యర్థులు మాత్రమే అర్హులు అన్నారు. అభ్యర్థులఎంపిక క్రింది ప్రమాణాల ఆధారంగా జరుగుతుందన్నారు.1 ఇంటర్మీ డియట్ దానికి సరిగా యగుమార్కుల మెరిట్70% మార్కులు కలిగి ఉండాలి అన్నారు.2 ప్రత్యేక కేటగిరీలు వితంతువులు-5 మార్కులు, అనాథలు -10 మార్కులు, వికలాంగులు - 5 మార్కులు.3 జిల్లాఎంపిక కమిటీ నిర్వహించే ఇంటర్వ్యూ - 10 మార్కులు. అంగన్వాడీ టీచర్ పోస్ట్ కోసం ఆన్లైన్ దరఖాస్తుహ్ట్రజూం/ /ఒుఎఒ.స్త్ర. ఱఅఒ.ఱఅ/ వెబ్సైట్ నందు మాత్రమే అప్లై చేయవలెను. ఈ నోటిఫికేషన్ పూర్తిగా రద్దు చేయుటకు లేదా అవసరమైన మార్పులు చేయుటకు జిల్లా కలెక్టర్/ చైర్మన్ జయశంకర్ భూపాలపల్లి వారికి పూర్తి అధికారాలు కలవు.సిడిపిఓ/ డి డబ్ల్యు ఓ/ ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తులు పరిగణలోకి తీసుకోబడవన్నారు .జిల్లాలోని ఐసిడిఎస్ భూపాలపల్లి పరిధిలో 12 అంగన్వాడి టీచర్ పోస్టులు ఖాళీగా మాత్రమే ఉన్నాయన్నారు. మహాదేవపూర్ ఐసిడిఎస్ పరిధిలో 29 అంగన్వాడీ టీచర్ పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయని అర్హులైన మహిళలు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి డిడబ్ల్యు ఓ గొర్రె మల్లేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు.

## జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ భూసేకరణ, పరిహారం చెల్లింపు,

**పునరావాసానికి సంబంధించిన ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.**

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 21**
శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు తదితర అంశాలపై నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో కలిసి మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పెండింగ్ భూసేకరణను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.2,800 కోట్లు విడుదల చేసేందుకు చర్యలు చేపట్టిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని పేర్కొన్నారుౢత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా పెండింగ్ భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేసి, ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ భూసేకరణ, పరిహారం చెల్లింపు, పునరావాసానికి సంబంధించిన ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పెండింగ్ భూసేకరణకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో సమన్వయం



చేసుకుంటూ పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, నీటి పారుదల డిప్యూటీ సీ ఈ వెంకట్ రెడ్డి, ఎస్ ఈ చంద్ర శేఖర్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యంఅందించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి /చిట్యాలమీడియా టుడే ఆగస్టు21:**
అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యులను ఆదేశించారు. శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డులు, ప్రసూతి విభాగం, ఐసీయూ, రక్త పరీక్షల ల్యాబ్‌లను పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, మందులు, ఆసుపత్రిలోని సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులతో బాధపడుతూ వైద్యసేవలకు వచ్చే ప్రజల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ పరిశుభ్రంగా ఉందని అభినందించారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కొత్త నియామకాల ద్వారా వైద్యులు, సిబ్బంది అందుబాటులోకి రావడం, మాతా శిశు సంరక్షణ సేవలు, ప్రసవాల సంఖ్య పెరుగుతుండటం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. రోగుల నమూనాలను టీ-హబ్‌కు పంపించి పరీక్షల నివేదికలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్యాధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చిన మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి ఆయన సానుకూలంగా స్పందించారు. బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు అవసరమైన పరికరాలు కొరకుప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. కోసం ఐస్ లైన్డ్ రిఫ్రిజిరేటర్లు (×ా=) మంజూరుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వార్డుల్లో ర్యాక్‌లు, డిస్పోజల్ కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. గత నాలుగేళ్ౢగా పెండింగ్‌లో ఉన్న అల్ట్రాసౌండ్ మిషన్ ప్రోబ్ సమస్యను పరిష్కరించి, యంత్రాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. మహదేవ్‌పూర్ సామాజిక ఆసుపత్రిలో గైనకాలజిస్ట్, నియామకానికి మీకు తెలిసిన మిత్రులు ఉంటే నియామకానికి తగిన చర్యలుతీసుకుంటామని తెలిపారు. రాత్రి వేళల్లో వైద్యులు అందుబాటులో ఉండాలని సూచించారు. పాము, తేలు వంటి విష జంతువుల మందులు, ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆసుపత్రుల సమన్వయ అధికారి డా శ్రీకాంత్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, తహసీల్దార్ వసంత రావు వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నిరోధానికి సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశాం

**- విద్యాసంస్థల్లో విద్యార్థుల సర్వవర్తనకు కమిటీలు, అవగాహన కార్యక్రమాలు.**

**- పోలీసుప్రజాభరోసా ద్వారా ప్రజల్లో సామాజికఅంశాలపై చైతన్యం.**

**- సరిహద్దు వెంట - నిఘా, సమాచార - వనరుల బలోపేతం. సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్.**



**కోదాడ, ఆగస్టు 21 (మీడియా టుడే)–:**
జిల్లాలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాల తనిఖీల్లో భాగంగా కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి తో కలిసి శుక్రవారం సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ కోదాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం తనిఖీ చేశారు. సిబ్బంది గౌరవ వందనం స్వీకరించి కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు. సిబ్బందితో మాట్లాడి సామర్థ్యంతో పని చేసి బాధితులకు, పౌరులకు పోలీసు సేవలు అందించాలని అన్నారు. సర్కిల్ పరిధిలో ఉన్న కోదాడ రూరల్, అనంతగిరి, చిలుకూరు, చింతలపాలెం, మెళ్లచెరువు పోలీస్ స్టేషన్ లకు సంభందించిన కేసుల నమోదు, దర్యాప్తు పరిశీలించారు. అయా పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల చరిత్ర రికార్డ్స్ ను, సస్పెక్ట్ షీట్స్, రౌడీ షీట్స్ రికార్డ్స్ తనిఖీ చేశారు, సర్కిల్ పరిధిలో ఉన్న స్టేషన్ ల పనితీరు, సిబ్బంది పనితీరు బాగా ఉన్నది అని అభినందించారు, కేసులు, పిర్యాదులు పెండింగ్ ఉంచకుండా పని చేయాలని అన్నారు.. అనుమానిత వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచి నేరాలను నివారించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. సర్కిల్ పరిధిలో చాలా విద్యాసంస్థలు ఉన్నాయి విద్యాసంస్థల్లో విద్యార్థులు ఎలాంటి గొడవలు పెట్టుకోకుండా, వ్యసనాలకు లోనూ కాకుండా పోలీసు ప్రజా భరోసా ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నాము. అంతరాష్ట్ర సరిహద్దు కలిగి ఉన్నందున నిఘా అప్రమత్తం చేశాను చెక్ పోస్ట్ ల ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నాం అన్నారు, అలాగే ప్రతి రోజూ స్టేషన్ ల పరిధిలో ఉన్న అన్ని ప్రధాన మార్గాల్లో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నాం అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఎన్ఫోర్స్మెంట్ నిర్వహిస్తూ చర్యలు తీసుకున్నాం అన్నారు. అక్రమ రవాణా జరగకుండా నిఘా విభాగాన్ని, సమాచార వనరులను అభివృద్ధి చేశామని తెలిపారు. దొంగతనాల నివారణకోసం ఎక్కువ మొత్తంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నాము, సీసీటీవీ కెమెరాలను జిల్లా కేంద్రానికి అనుసందానం చేశాం అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, కోదాడ సర్కిల్ ఇంచార్జీ సిఐ మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి, ఎస్ఐ లు నవీన్ కుమార్, యాకూబ్, అంజి రెడ్డి, డిసిఆర్బి సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సీసీ సందీప్, టెక్నికల్ కానిస్టేబుల్ అబెద్, సిబ్బంది ఉన్నారు.

## ప్రతిరోజూ ఒక వార్డు' - ఈరోజు కైత్లాపూర్ వార్డు

### స్థానిక అవసరాలను అర్థం చేసుకోవడం పరిష్కారం చేయడం

### - సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 21:** 'ప్రతిరోజూ ఒక వార్డు' కార్యక్రమంలో భాగంగా, కైత్లాపూర్ వార్డులోని ఆంజనేయ నగర్ పార్కులో, సీఎంసీ కమిషనర్, జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ మరియు సంబంధిత శాఖల అధిపతులతో కలిసి కాలనీ ఆర్‌డబ్ల్యూఏ ప్రతినిధులు మరియు నివాసితులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రోడ్ల విస్తరణ మరియు భూసేకరణ, కైత్లాపూర్ ఎక్స్ రోడ్ వద్ద ట్రాఫిక్ రద్దీ, రోడ్డు అనుసంధానం, యూజీడీ ఓవర్‌ఫ్లో, వీధి దీపాలు, పారిశుధ్యం మరియు అమలు సమస్యలతో సహా పలు కీలక పౌర మరియు అభివృద్ధి సమస్యలపై దృష్టి సారించారు. పవర్ నగర్‌లో మహిళా పార్కు ఏర్పాటు చేయాలనే ఆవశ్యకతను ఆర్‌డబ్ల్యూఏలు లేవనెత్తారు. అలాగే, గుర్తించిన ప్రాంతాలలో స్క్రాప్ దుకాణాలు మరియు ప్రైవేట్ బస్సుల పార్కింగ్‌పై తమ ఆందోళనలను తెలియజేశారు. కమిషనర్, లేవనెత్తిన సమస్యలను సమీక్షించి, వార్డులో అనుసంధానం, ట్రాఫిక్ నిర్వహణ మరియు ప్రాథమిక పౌర సౌకర్యాలను మెరుగుపరచడానికి ప్రాధాన్యతనిస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని మరియు పెండింగ్‌లో ఉన్న పనులను పర్యవేక్షించాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.

## గౌతమి కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 21 :** జక్రాన్ పల్లి మండలం జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ గా పనిచేసిన దివంగత గౌతమి కుటుంబానికి పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వం ద్వారా లభించిన ఒక లక్ష రూపాయల ఇన్సూరెన్స్ మొత్తానికి సంబంధించిన చెక్కును శుక్రవారం వారి నివాసానికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు పొద్దుటూరు మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగోని కిషన్, జక్రాన్ పల్లి మండల శాఖ అధ్యక్షులు నవీన్ బాగుల, ప్రధాన కార్యదర్శి మామిడి గోపి ఆధ్వర్యంలో దివంగత గౌతమి భర్త పి.రాజు కి ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యుల కుటుంబాలకు అండగా నిలవడం పి ఆర్ టి యు టి ఎస్ ప్రధాన లక్ష్యాలలో ఒకటని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్రాన్ పల్లి మండలానికి చెందిన మండల విద్యాధికారి ఎం. శ్రీనివాస్, జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్. లింగన్న, మాజీ జిల్లా అధ్యక్షులు తుమ్మల లక్ష్మణ్, మాజీ జిల్లా కార్యదర్శి పెంట జలంధర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఘంటా అశోక్, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు గోపిడి రవీందర్, వేల్పూర్ మండల అధ్యక్షులు దేవానంద్, ఆర్మూర్ రూరల్ ప్రధాన కార్యదర్శి సంఘం అశోక్, రాష్ట్ర సభ్యులు వినయ్ కుమార్, ఆకుల గంగాధర్, బొమ్మ కంటి శ్రీనివాస్, బాలరాజు, రాజారాం మండల కార్యవర్గం మండల అసోసియేషన్ అధ్యక్షులు యం. గంగ మోహన్, ఎన్ నర్సారెడ్డి మండల ఉపాధ్యక్షులు మట్ట రాజేందర్, రాకేష్, కే. శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొని దివంగత గౌతమి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దంపతులు

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి అగస్ 21**



పెద్దమందడి మండలం బలిజపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠతో పాటు శ్రీ పోచమ్మ అమ్మవారి నాభి శిలల పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , వాసంతి లి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, లిధ్వజస్తంభ ప్రతిష్ఠ మరియు పోచమ్మ అమ్మవారి నాభి శిలల పునఃప్రతిష్ఠ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం బసవ కళ్యాణ ఆశ్రమ పీఠాధిపతి, మహా తపస్వి పూజ్య శ్రీ షడా బసవలింగ అవధూత స్వామి వారి ఆశీస్సులను మాజీ మంత్రి దంపతులు స్వీకరించారు. స్వామి వారితో ఆధ్యాత్మిక విషయాలపై మాట్లాడి, వారి ఆశీర్వాదం పొందారు. ఈ పవిత్ర ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా గ్రామ ప్రజలందరికీ శ్రీ వీరభద్ర స్వామి, శ్రీ పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, పాడిపంటలతో సమృద్ధి నెలకొనాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆకాంక్షించారు. అలాగే ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలను గ్రామ ప్రజలు ఐకమత్యంతో కొనసాగించడం అభినందనీయమని పేర్కొన్నారు. భక్తుల విశ్వాసం, గ్రామ ప్రజల భాగస్వామ్యంతో ఆలయాలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ ఆదేశాలు.. గంటల్లోనే సౌకర్యాలు

### - తహసీల్దార్ నరేష్ బృందానికి సబ్ కలెక్టర్ అభినందన

**మణుగూరు,ఆగస్టు 20(మీడియా టుడే)**




బాలికల అనాథ శరణాలయంలో సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట ఆకస్మిక తనిఖీలో గుర్తించిన సమస్యలు గంటల వ్యవధిలోనే పరిష్కారమయ్యాయి. బాలికలకు అవసరమైన మౌలిక వసతులను వెంటనే ఏర్పాటు చేయడంతో పాటు వారి ఇష్టానుసారం ప్రత్యేక విందును కూడా ఏర్పాటు చేశారు. ఆగస్టు 20న శరణాలయాన్ని సబ్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా బాలికలకు సరిపడా డైనింగ్ టేబుల్స్, కుర్చీలు లేవని గుర్తించారు. అదనంగా ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు కూడా అవసరమని పరిశీలించారు. సమస్యలను గుర్తించిన వెంటనే స్పందించిన సబ్ కలెక్టర్, మణుగూరు తహసీల్దార్ నరేష్‌ను అదే రోజు సాయంత్రంలోగా అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే బాలికలకు వారి అభిరుచికి అనుగుణంగా ప్రత్యేక విందు ఏర్పాటు చేయాలని సూచించారు. సబ్ కలెక్టర్ ఆదేశాలపై తహసీల్దార్ నరేష్, ఆయన బృందం వెంటనే స్పందించి డైనింగ్ టేబుల్స్, కుర్చీలు, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లను ఏర్పాటు చేశారు. అదే రోజు బాలికలకు ప్రత్యేక విందును కూడా ఏర్పాటు చేశారు. సమస్యలను గుర్తించిన వెంటనే ఆలస్యం చేయకుండా పరిష్కరించడంలో తహసీల్దార్ నరేష్, ఆయన బృందం చూపిన చొరవ, అంకితభావం, వేగవంతమైన స్పందనను సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అభినందించారు. డివిజన్ పరిధిలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గురుకులాలు, కళాశాలలు, హాస్టళ్లు, ఇతర ప్రభుత్వ సంస్థల్లో చిన్న సమస్యలు కూడా విద్యార్థులు, చిన్నారులపై ప్రభావం చూపుతాయని అన్నారు. అలాంటి సమస్యలను అధికారులు స్వయంగా గుర్తించి తక్షణమే పరిష్కరించే విధంగా చొరవ చూపాలని సూచించారు. సకాలంలో స్పందించే అధికార యంత్రాంగం ద్వారా చిన్నారులు, విద్యార్థుల సంక్షేమంలో గణనీయమైన మార్పు తీసుకురావచ్చని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు.

## డిజిటల్ టెక్నాలజీల ఏకీకరణతో కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచొచ్చు

### ఐఎన్ఎస్ విశ్వకర్మలో ఏఐ-ఆధారిత నావికా ఇంజనీరింగ్ పై గీతం ప్రొఫెసర్ ప్రసంగం



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 21 :** డిజిటల్ టెక్నాలజీల ఏకీకరణ ద్వారా తెలివైన సముద్ర వ్యవస్థలను ఎలా ఏర్పాటు చేయవచ్చో, కార్యాచరణ సామర్థ్యాన్ని ఎలా పెంచవచ్చో, వేగవంతమైన, మరింత సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి ఎలా తోడ్పడగలదో ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్ వివరించారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ ప్రీతి, భారతీయ యుద్ధ నౌక ఐఎన్ఎస్ విశ్వకర్మలో 'ఏఐ-ఆధారిత నావికా ఇంజనీరింగ్: స్మార్ట్ షిప్పులు, ప్రిడిక్టివ్ మేనేజ్ మెంట్, అటానమస్ సిస్టమ్స్' అనే అంశంపై ఇటీవల విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు. నావికా ఇంజనీరింగ్, సముద్ర కార్యకలాపాల భవిష్యత్తును తీర్చిదిద్దడ...

## వైభవంగా వరలక్ష్మి పూజలు

## శ్రావణ శుక్రవారం భక్తులతో పోటెత్తిన ఆలయం



**మంథని, ఆగస్టు 21 (మీడియా టుడే)**

శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి ఆలయం లో మహిళలంతా భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా వరలక్ష్మి వ్రతాన్ని జరుపుకున్నారు. మహిమాన్వితం కలిగిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకోవడానికి ఉదయం నుండే అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. వరలక్ష్మి వ్రతం పూజలు నిర్వహించడం ద్వారా కుటుంబంలో సుఖశాంతులు, ఐశ్వర్యం, ఆరోగ్యం కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం ద్వారా అమ్మవారి ఆశీస్సులు పొందుతారని భక్తుల విశ్వాసం. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మారుపాక ప్రశాంత్ శర్మ ఆలయంలో అమ్మవారిని పూలతో విశేషంగా అలంకరించారు. అలాగే భక్తుల సౌకర్యం కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయం ముందున్న పోచమ్మ తల్లిని భక్తులు దర్శించుకున్నారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కోలాహలంగా మారింది.

## కార్మికుల హక్కుల కై ఉద్యమిద్దాం

## ఎఐటియుసి జిల్లా కార్యదర్శి : ఎండి ఇమ్రాన్

**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 21**




యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో జరిగిన ఏఐటీయూసీ 3వ మహాసభలో ముఖ్యఅతిథిగా సంఘం జిల్లా కార్యదర్శి ఎం.డి ఇమ్రాన్ పాల్గొని మాట్లాడారు. బ్రిటిష్ వారు పాలిస్తున్న సమయంలోనే దేశంలో సాధించుకున్న కార్మిక 44 చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లు గా మార్చి కార్మికుల జీవితాలతో చెలగడం వాడుతున్న కేంద్ర ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమించాలని అన్నారు. కనీస వేతన చట్టాలు అమలు చేయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తుంది. అనంతరం వలిగొండ మండల ఏఐటియూసి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఏఐటియూసి మండల అధ్యక్షులుగా కనకబోయిన ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా ఎల్లంకి మహేష్ మండల కార్యవర్గ సభ్యులుగా కందుకూరి సంజీవ, ఐలపాక స్వామి, నానంచర్ల వెంకటేష్, గడ్డల నరసింహ, బొలుగుల రామ్మూర్తి, కసరబోయిన మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.

## ఇల్లంతకుంట , తంగళ్లపల్లి పోలీసు స్టేషన్లకు నూతన ఎస్ఐ లు .బాధ్యతలు స్వీకరణ




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 21** : ఇల్లంతకుంట మండల ఎస్ఐ గా ఉపేంద్ర చారి , తంగళ్లపల్లి మండల ఎస్ఐ గా సిరిసిల్ల అశోక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. .ఇప్పటివరకు తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ గా విధులు నిర్వహించిన ఉపేంద్ర చారిని ఇల్లంతకుంటకు సాధారణ బదిలీ , ఇల్లంతకుంట లో విధులు నిర్వహించిన సిరిసిల్ల అశోక్ ను తంగళ్లపల్లి కి సాధారణ బదిలీ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు...ఈ మేరకు ఎస్ఐ లు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణతోపాటు ప్రజల సమస్యలపై సత్వర స్పందనకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు

## నిజామాబాద్-రైల్లో 24.3 కిలోల ఎండు గంజాయి పట్టివేత - ఇద్దరు యువకుల అరెస్ట్



**నిజామాబాదు ఆగష్టు 21 (మీడియా టుడే ప్రతినిధి):** నిజామాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలో రైలు తనిఖీల్లో భారీగా ఎండు గంజాయి పట్టుబడింది. విశ్వసనీయ సమాచారం మేరకు తెల్లవారుజామున 12.35 గంటల సమయంలో సాయి షిర్డీ రైలులో అర్పిఎఫ్ పోలీసులు, నిజామాబాద్ ఎస్ఎచ్ఓ ఆధ్వర్యంలో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులు తమ సీట్ల కింద రెండు సూట్‌కేసులతో అనుమానాస్పదంగా ప్రయాణిస్తుండటాన్ని పోలీసులు గుర్తించారు. సూట్‌కేసులను తనిఖీ చేయగా మొత్తం 24.3 కిలోల ఎండు గంజాయి లభించింది. దీంతో గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల విచారణలో తాము ఒడిశా నుంచి షిర్డీకి గంజాయిని తరలిస్తున్నామని నిందితులు తెలిపినట్లు అధికారులు వెల్లడించారు. ఈ రవాణా కోసం గుర్తుతెలియని వ్యక్తి తమకు రూ.10 వేల నగదు ఇచ్చి, షిర్డీలో ఒక నిర్దిష్ట ప్రదేశంలో ఆటో సిద్ధంగా ఉంటుందని, గంజాయిని ఆ ఆటోలో పెట్టి వెళ్లాలని సూచించినట్లు వారు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. అరెస్టైన నిందితులు:గణేష్ పోలి (20), కుమార్ పోలి కుమారుడు, కలిమేఘి, జగిలిపడే పోస్టు, కోడాలా సబ్‌డివిజన్, గంజాం జిల్లా, ఒడిశా.దీపక్ సాహు (21), లోచన్ సాహు కుమారుడు, జగిలిపడే పోస్టు, గంజాం జిల్లా, ఒడిశా.స్వాధీనం చేసుకున్నవి:24.3 కిలోల ఎండు గంజాయి2 మొబైల్ ఫోన్లునిందితులపై కేసు నమోదు చేసిన పోలీసులు వారిని గౌరవ న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్ఐ మల్లేష్,అర్పిఎఫ్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, పీఈసీ సిబ్బంది శైలేష్,సలీం, దేవేందర్‌తో పాటు అర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాయి దుర్గానగర్, బయ్యన్నగూడలో నేడు విద్యుత్ బంద్

### ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా నిలిపివేత

**ఉప్పల్, ఆగస్టు 21 (మీడియా టుడే ప్రతినిధి)**

విద్యుత్ నిర్వహణ పనుల నేపథ్యంలో శనివారం ఇందిరానగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు చిల్కానగర్ విద్యుత్ శాఖ ఏఈ వినయ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సాయి దుర్గానగర్, బయ్యన్నగూడ, గణేష్‌నగర్‌తో పాటు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రధాన రహదారి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. ఆయా ప్రాంతాల వినియోగదారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకుని సహకరించాలని అధికారులు కోరారు.

## బిఆర్ఎస్ నాయకులు అబద్ధపు ప్రచారాలు మానుకోవాలి

### -బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు ధోండి రమణ

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 21 :**



కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న నిరాధారమైన అబద్ధపు ఆరోపణలు చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు ధోండి రమణ మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కళ్యాణ లక్ష్మి పథకానికి చట్టబద్ధత కల్పించకపోవడం వల్లే నేడు హైకోర్టులో న్యాయపరమైన సమస్యలు తలెత్తితే అసలు ఈ పథకాలనే నిలిపివేస్తున్నారంటూ అబద్ధపు ప్రచారం చేయడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై బిఆర్ఎస్ మొసలి కన్నీరు కారుస్తోందని, ఏలాంటి లొసుగులు లేకుండా సరైన విధానంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తే ప్రస్తుతం ఈ పరిస్థితి ఉత్పన్నమయ్యేది కాదని ధోండి రమణ అభిప్రాయపడ్డారు. ఈ పథకాలపై ఇష్టమైన జీవోలు ఇవ్వడమే ప్రస్తుత పరిస్థితికి కారణమనీ, అబద్ధపు ప్రచారాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని నిలిపివేసినట్లు తప్పుడు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల అమలుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో జరిగిన పొరపాటు కారణంగానే ఈ పథకాలను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను ఇచ్చిందని, ఈ ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం డివిజనల్ బెంచ్ లో అప్పీలు చేయనున్నట్లు పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకులు కల్లబొల్లి మాటలు మానుకోవాలనీ, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యధావిధిగా కొనసాగిస్తుందని బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ధోండి రమణ తెలిపారు.

## పార్థీనియం నిర్మూలనతోనే పంటలకు, ఆరోగ్యానికి రక్షణ

### -- వ్యవసాయ విద్యార్థుల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం

### -- పూత పూయకముందే కాంగ్రెస్ గడ్డిని వేర్లతో సహా పీకేయాలని సూచన




**?గరిడేపల్లి, ఆగస్టు 21 (మీడియా టుడే):** మండల కేంద్రంలో వ్యవసాయ విద్యార్థుల ఆధ్వర్యంలో రైతులకు పార్థీనియం (కాంగ్రెస్ గడ్డి) వల్ల కలిగే నష్టాలు మరియు వాటి నివారణ చర్యలపై శుక్రవారం విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. పార్థీనియం కలుపు మొక్కల వల్ల పంటల ఎదుగుదల దెబ్బతినడమే కాకుండా, మనుషులు మరియు పశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు.?రైతులకు ప్రాక్టికల్ ప్రదర్శన ద్వారా పార్థీనియం నిర్మూలనా పద్ధతులను వివరించారు. పార్థీనియం మొక్కలను గుర్తించి, పూత పూయడానికి ముందే చేతులకు గ్లౌజులు ధరించి వేర్లతో సహా పీకి వేయాలని, తొలగించిన మొక్కలను సక్రమంగా తగలేసి నాశనం చేయాలని సూచించారు. పొలం గట్లు, రహదారి పక్కలు, ఖాళీ స్థలాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని తెలపాలి. వ్యవసాయ పనిముట్లు, వాహనాల ద్వారా ఈ విత్తనాలు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో రైతులందరూ సామూహికంగా భాగస్వాములై పార్థీనియం నిర్మూలన చేపడితేనే ఆరోగ్యకరమైన పర్యావరణం, కలుపు రహిత వ్యవసాయ భూములు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.?రసాయన నివారణ పద్ధతులు:పార్థీనియం నియంత్రణకు పంటలు లేని ప్రదేశాలు, ఖాళీ భూములు, రహదారుల పక్కన గ్లైఫోసేట్, 2,4- డి లేదా మెట్రిబుజిన్, వంటి కలుపు సంహారకాలను (హెర్బిసైడ్లు) ఉపయోగించవచ్చని తెలిపారు. అయితే గ్లైఫోసేట్ నాన్-సెలెక్టివ్ హెర్బిసైడ్ అయినందున పంటలపై పడకుండా జాగ్రత్త పడాలని, రసాయనాలను స్థానిక వ్యవసాయ అధికారుల (ఉూూ/ూజుూ) సూచనల మేరకు మాత్రమే సరైన మోతాదులో వాడాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.?కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ విద్యార్థులు:ఈ అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఇ. గీతాంజలి, లహరి, శరణ్య, వినీల, అభివర్ష రెడ్డి, షిజా తదితరులు పాల్గొన్నారు.

# అమీన్పూర్‌లో ప్రభుత్వ / సీలింగ్ భూములపై రీ-లేఅవుట్లు, నిర్మాణాలు,
# భారీ స్థాయి విక్రయాలపై సమగ్ర దర్యాప్తు చేయాలి: అడ్వకేట్ వి. రవికృష్ణ

**1035, 1036, 1042, 1043, 1044 సర్వే నంబర్లపై జిల్లా కలెక్టర్‌కు అత్యవసర ప్రజా ప్రయోజన ఫిర్యాదు**



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే,ఆగస్టు 21: సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలంలోని సర్వే నంబర్లు 1035, 1036, 1042, 1043, 1044 మరియు సంబంధిత భూములపై భూముల అసలు స్వభావం, ప్రభుత్వ/సీలింగ్ భూముల స్థితి, పాత లేఅవుట్లు, రీ-లేఅవుట్లు, నిర్మాణాలు, రిజిస్ట్రేషన్లు మరియు కోట్ల రూపాయల విలువైన విక్రయ కార్యకలాపాలపై సమగ్ర రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్, మున్సిపల్ మరియు పోలీస్ దర్యాప్తు చేపట్టాలని అడ్వకేట్ వి. రవికృష్ణ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులను కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, ఆర్డీఓ, అమీన్పూర్ తహసీల్దార్, సర్వే & ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, రిజిస్ట్రేషన్ శాఖ, అమీన్పూర్ మున్సిపాలిటీ/హెచ్ఎంఏ మరియు సైబరాబాద్ పోలీస్ అధికారులకు సమగ్ర ప్రతినిధిత్వం సమర్పించారు. 2014 హైకోర్టు కామన్ ఆర్డర్ కీలకం 2014 ఫిబ్రవరి 21న గౌరవ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన కామన్ ఆర్డర్‌లో అమీన్పూర్ తదితర ప్రాంతాల్లోని భూములకు సంబంధించి ప్రైవేట్ పట్టా భూములు, ప్రభుత్వ భూములు, వివిధ రకాల అసైన్డ్ భూములు ఉన్నట్లు చారిత్రక రికార్డుల ఆధారంగా ప్రస్తావించబడిందని రవికృష్ణ తెలిపారు. ప్రతి భూమి యొక్క ప్రస్తుత హక్కు, వర్గీకరణ మరియు బదలాయింపు సామర్థ్యాన్ని అసలు రెవెన్యూ, సర్వే, అసైన్మెంట్, సీలింగ్, ఇనాం/… మరియు మ్యూటేషన్ రికార్డుల ఆధారంగా ప్రత్యేకంగా నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు. 1035, 1036 సర్వే నంబర్లలో 1999 … పూర్తి రికార్డు పరిశీలన అవసరం సర్వే నంబర్లు 1035, 1036లోని భూమికి సంబంధించి 1999లో … సంగారెడ్డి జారీ చేసినట్లు పేర్కొంటున్న … పత్రం తమ వద్ద ఉందని, దాని అసలు … ఫైల్‌ను అధికారులు పరిశీలించాలని రవికృష్ణ కోరారు. ఆ … చట్టబద్ధతపై ముందుగానే తుది నిర్ణయం తీసుకోకుండా, అసలు దరఖాస్తు, నోటీసులు, విచారణ రికార్డులు, ఇనాం వర్గీకరణ, సీలింగ్ రికార్డులు, మ్యూటేషన్, ప్రీమియం, దరఖాస్తుదారుడి అర్హత మరియు … జారీకి ఆధారమైన పూర్తి రికార్డులను పరిశీలించాలని ఆయన కోరారు. 1042, 1043, 1044పై సీలింగ్ భూముల అంశం 1042, 1043, 1044 సర్వే నంబర్లకు సంబంధించిన అందుబాటులో ఉన్న రెవెన్యూ/ఎన్‌క్రోచ్‌మెంట్ పత్రాలు కొన్ని భాగాలను … పేర్కొంటూ, వాటిపై ఆక్రమణ/నిర్మాణాలను ప్రస్తావిస్తున్నాయని ప్రతినిధిత్వంలో పేర్కొన్నారు. అందువల్ల ఈ సర్వే నంబర్లకు సంబంధించి అసలు ప్రభుత్వ రికార్డులను పిలిపించి భూమి వర్గీకరణ, విస్తీర్ణం, ప్రభుత్వంలో వెస్టింగ్, ప్రస్తుత స్వాధీనం, నిర్మాణాలు, లేఅవుట్లు, తదుపరి రిజిస్ట్రేషన్లు మరియు బిల్డింగ్ అనుమతులు అన్నింటినీ సర్వే నంబర్ వారీగా పరిశీలించాలని కోరారు. రీ-లేఅవుట్లు, +1 ఇళ్లు -- రూ. 1.50 కోటి నుంచి రూ. 2 కోట్ల వరకు విక్రయాలపై దర్యాప్తు ప్రస్తుతం సంబంధిత భూముల్లో కొన్ని ప్రాంతాల్లో తాజా/రీ-లేఅవుట్ కార్యకలాపాలు, +1 ఇళ్ల నిర్మాణం జరుగుతున్నట్లు సమాచారం ఉందని, ఒక్కో ఇంటిని సుమారు రూ. 1.50 కోటి నుంచి రూ. 2.00 కోట్లకు మార్కెట్ చేస్తున్నట్లు లేదా విక్రయానికి ఉంచుతున్నట్లు ప్రతినిధిత్వంలో పేర్కొన్నారు. ఈ సమాచారాన్ని అధికారులు స్వతంత్రంగా భౌతిక పరిశీలన, మున్సిపల్ రికార్డులు, రిజిస్ట్రేషన్ రికార్డులు మరియు ఇతర ఆధారాల ద్వారా ధృవీకరించాలని కోరారు. వందల కోట్ల ఆర్థిక లావాదేవీల కోణంలో దర్యాప్తు చేయాలి. ఇలాంటి కార్యకలాపాలు అనేక ప్లాట్లు, ఇళ్లు మరియు వివిధ లావాదేవీలకు సంబంధించినవిగా తేలితే, మొత్తం వ్యవహారంలో భారీ స్థాయి ఆర్థిక లావాదేవీలు మరియు అనేక మంది కొనుగోలుదారుల ప్రభావితమయ్యే అవకాశం ఉందని రవికృష్ణ పేర్కొన్నారు. అందువల్ల మొత్తం భూమి విస్తీర్ణం, సృష్టించిన ప్లాట్లు, నిర్మించిన ఇళ్లు, విక్రయాలు, పొందిన మొత్తాలు, బిల్డర్లు, ఫైనాన్షియర్లు, మధ్యవర్తులు మరియు తుది లబ్ధిదారులను గుర్తించాలని కోరారు. ప్రభావశీల వ్యక్తుల పాత్రపై స్వతంత్ర దర్యాప్తు తనకు అందిన సమాచార ప్రకారం మాజీ స్థానిక మున్సిపల్ చైర్మన్ కుమారుడు మరియు కొంతమంది బిల్డర్లు/డెవలపర్లు ఈ కార్యకలాపాలతో సంబంధం కలిగి ఉండవచ్చని సమాచారం ఉందని రవికృష్ణ తెలిపారు. అయితే ఎవరి ప్రమేయాన్నీ నిర్ధారిత వాస్తవంగా తాను ప్రకటించడం లేదని, రిజిస్ట్రేషన్, రెవెన్యూ మరియు ఆర్థిక రికార్డుల ఆధారంగా స్వతంత్ర దర్యాప్తు ద్వారా మాత్రమే వాస్తవాలను నిర్ధారించాలని ఆయన స్పష్టం చేశారు. సైబరాబాద్ పోలీస్ మరియు ఎకనామిక్ అఫెన్సెస్ విచారణకు విజ్ఞప్తి వివాదాస్పద వ్యక్తులు, వరుస ఆస్తి లావాదేవీలు, రీ-లేఅవుట్లు, నిర్మాణాలు మరియు భారీ ఆర్థిక లావాదేవీల అంశం ఉన్నందున సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో సమన్వయంతో క్రిమినల్ దర్యాప్తు జరపాలని కోరారు. అవసరమైతే, చట్టపరంగా సముచితమైన సందర్భంలో … లేదా ఇతర ప్రత్యేక దర్యాప్తు విభాగాలకు ఆర్థిక అంశాలను అప్పగించి బ్యాంకు లావాదేవీలు, విక్రయ సొమ్ము, బిల్డర్/కాంట్రాక్టర్లకు చెల్లింపులు, మధ్యవర్తులు, ఫైనాన్సింగ్ మరియు తుది లబ్ధిదారులను గుర్తించాలని కోరారు. డీమ్డ్ సెక్షన్ 111 వర్తిస్తుందా అనే అంశాన్ని పరిశీలించాలి వ్యక్తులు, నిరంతర కార్యకలాపాలు, రీ-లేఅవుట్లు, ఆర్థిక లావాదేవీల వంటి అంశాలు దర్యాప్తులో నిర్ధారణ అయితే, … 111 -- … చట్టపరమైన నిబంధనలు వర్తిస్తాయా అనే అంశాన్ని సంబంధిత పోలీస్ అధికారులు సాక్ష్యాల ఆధారంగా పరిశీలించాలని కోరారు. అమాయక కొనుగోలుదారులను రక్షించాలి ప్రస్తుతం ఇలాంటి ఆస్తులను కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తున్న అమాయక ప్రజలు భారీ మొత్తాలను చెల్లించి తరువాత హక్కు, సర్వే గుర్తింపు లేదా ప్రభుత్వ భూమి వివాదాల్లో చిక్కుకునే ప్రమాదం ఉందని రవికృష్ణ హెచ్చరించారు. అందువల్ల భూముల అసలు స్థితి నిర్ధారించే వరకు అనధికారిక రీ-లేఅవుట్లు, నిర్మాణాలు మరియు కొత్త థర్డ్-పార్టీ హక్కుల సృష్టిని చట్టపరమైన అధికారాల పరిధిలో నిరోధించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. "ప్రభుత్వ భూమి రక్షణ -- ప్రజల డబ్బు రక్షణ రెండూ అత్యవసరం"సర్వే నంబర్ల వారీగా జాయింట్ ఫిజికల్ సర్వే, అసలు రెవెన్యూ రికార్డుల పరిశీలన, రిజిస్ట్రేషన్ లావాదేవీల పూర్తి ట్రేసింగ్, …/మున్సిపల్ అనుమతుల ధృవీకరణ, ఆర్థిక లావాదేవీల దర్యాప్తు మరియు బాధ్యుల గుర్తింపుతో సమగ్ర చర్యలు తీసుకోవాలని రవికృష్ణ కోరారు. ఈ అంశాన్ని … పరిగణించి, చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ మరియు అన్ని సంబంధిత అధికారులను కోరారు.

# ఉపాధ్యాయుల శాంతియుత నిరసన ర్యాలీ

సూర్యాపేట,ఆగస్టు 21(మీడియా టుడే): నల్లగొండ జిల్లా కొండమల్లెపల్లి గ్రామంలోని నాగార్జున పాఠశాల ప్రిన్సిపల్ రూపారెడ్డి దారుణ హత్యకు గురి కావడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ యునైటెడ్ ట్రస్మా, తెలంగాణ ప్రైవేట్ టీచర్ అండ్ లెక్చరర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం 2 వేల మంది ఉపాధ్యాయులు,ఆయా పాఠశాలలు,ఇంటర్,డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, కరస్పాండెంట్లు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, తల్లిదండ్రుల తరువాతి స్థానం గురువుదని అలాంటి గురువును దారుణంగా హత్య చేయడం దారుణమన్నారు. ఏ గురువైనా విద్యార్థులను మంచిగా ఉండమని చెబుతారు తప్ప చెడిపోమ్మని కాదన్నారు. తమ నుంచి విద్యాబుద్ధులు నేర్చుకున్న విద్యార్థులు గంజాయికి బానిసై, మాదకద్రవ్యాలకు అలవాటు పడి చెడు ప్రవర్తనతో ఉంటే మందలించడం రూపారెడ్డి తప్పా అని ప్రశ్నించారు. స్వాతంత్య్ర భారతదేశంలో టీచర్లకు రక్షణ, కఠిన చట్టాలు లేక పోవడం దారుణమన్నారు. ప్రభుత్వాలు స్పందించి నవతరాన్ని తయారు చేసే ఉపాధ్యాయులకు రక్షణ కల్పించడంతో పాటు వారి కోసం కఠిన చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు ఏది చెప్పినా అది మన మంచి కోసమే అని విద్యార్థులు గ్రహించాలని అప్పుడే వారు మంచి పౌరులుగా సమాజంలో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ట్రస్మా ప్రతినిధులు త్రివేణి హరి, ఆర్.ప్రకాష్రెడ్డి, పగడాల



ఉపేందర్రెడ్డి, రామసాని శ్రీనివాసనాయుడు, ఖమ్మంపాటి భిక్షపతి, గాలి రమేష్, మారం లింగారెడ్డి, వెంపటి అజయ్కుమార్, తీగల ఉపేందర్రావు, టీపీటీఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహారావు, గౌరవాధ్యక్షులు సోమరాజు, ఉపాధ్యక్షులు బాలకృష్ణ, రాజశేఖర్‌లతో పెద్ద ఎత్తున ప్రైవేట్ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# కొత్తపాలెం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



మీడియా టుడే ఎర్రుపాలెం: ఎమ్మార్పీఎస్ బలోపేతానికి గ్రామ కమిటీలను నిర్వహించాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన తరం యువకులతో గ్రామ పెద్దలతో ఎంఆర్పీఎస్, ఎంఎస్పి గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని అని ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ శుక్రవారం ఓ ప్రకటన తెలిపారు. ఎర్రుపాలెం మండలం కొత్తపాలెం గ్రామం ఎమ్మార్పీఎస్ఎర్రుపాలెం మండల ఇన్చార్జ్ గట్టుగోండి కిషోర్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు సునీల్ మాదిగ సమక్షంలో నూతన తరం యువకులను గ్రామ పెద్దలతో గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సునీల్ మాట్లాడుతూ వరంగల్ లో సెప్టెంబర్ 9న జరగబోయే మండల కమిటీ జాతీయ మహాసభను విజయవంతంచేయడంలో భాగంగా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన తరం యువకులను భాగస్వాములను చేసి నూతన ఉత్తేజాన్ని సభ ప్రాంగణంలో వెల్లు విరయాలనే సంకల్పంతో ఈ కమిటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కొత్తపాలెం ఎమ్ ఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా గుండ్ల రామయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులు గుండ్ల గణేష్ మాదిగ, అధికార ప్రతినిధి గుండ్ల మహేష్ మాదిగ,ప్రధాన కార్యదర్శి గుండ్ల జయరాజ్ మాదిగ, ప్రధాన కార్యదర్శి ఇత్తడి భాస్కరరావు మాదిగ, ఉపాధ్యక్షులు కోమలిరాజేష్ మాదిగ, రెండవ ఉపాధ్యక్షుడు రావూరి రమేష్ మాదిగ, మూడవ ఉపాధ్యక్షుడు గుండ్ల సుధాకర్ మాదిగ, కోశాధికారి జోజి మాదిగ, కార్యదర్శులు, సహాయ కార్యదర్శులుగా,వినయ్, ముత్తయ్య, మల్లికార్జునరావు, ప్రభుదాస్ ,నాగరాజు,శీను, లాజరు ,మహేష్ ,మోహన్ రావు లను గ్రామ పెద్దలు, మహిళలు ,యువకులు, విద్యార్థులు ఎంఆర్పిఎస్ పెద్దల సమక్షంలో ఎన్నుకొని పార్టీ ఆదేశాల మేరకు పని చేసేయాలని ఆకాంక్షించారు.

# డిసెంబర్ డెడ్‌లైన్.. మెడికల్ కాలేజీ పనులు పూర్తి చేయాలి

**- హాస్టళ్లకు నెల రోజుల గడువు -- కలెక్టర్ అంకిత్**

భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్టు 21(మీడియా టుడే): కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన, నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కళాశాల ప్రాంగణంలోని బాయ్స్, గర్ల్స్ హాస్టళ్లు, తరగతి గదులు, ల్యాబొరేటరీ బ్లాక్, ఆసుపత్రి తదితర నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. పనుల నాణ్యతను నిర్దేశిత ప్రమాణాల మేరకు పాటిస్తూ ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని సూచించారు. బాయ్స్, గర్ల్స్ హాస్టల్ పనులు తుది దశకు చేరుకున్నాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కళాశాల నిర్మాణ మ్యాప్‌ను పరిశీలించిన కలెక్టర్ అంతర్గత రహదారులు, లైబ్రరీ, తరగతి గదులు, ల్యాబొరేటరీలు, విద్యార్థుల వసతి తదితర మౌలిక సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు, బోధనా సిబ్బంది, వైద్య సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రతి సంవత్సరం 150 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం సర్వింగ్ కళాశాలలో కొనసాగుతున్న బోధన, విద్యార్థులకు అందుతున్న వసతి, తరగతి గదులు, ల్యాబొరేటరీలు, తాగునీరు తదితర సదుపాయాలను కూడా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం జిల్లాకు కీలకమైన ప్రాజెక్టు అని అన్నారు. బాయ్స్, గర్ల్స్ హాస్టల్ నిర్మాణాలను నెల రోజుల్లోగా పూర్తి



చేయాలని, మిగిలిన నిర్మాణ పనులను డిసెంబర్ నాటికి పూర్తిచేసేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. సుమారు 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న వైద్య కళాశాలలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక సదుపాయాలు కల్పించాలని, నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో వైద్య, ఇంజినీరింగ్, నిర్మాణ శాఖల అధికారులు, సర్వింగ్ కళాశాల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ప్రజల సహకారం అవసరం : కౌన్సిలర్ ఓం ప్రకాష్ గౌడ్



కోస్గి మీడియా టుడే ఆగస్టు 21: ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న డ్రై డే కార్యక్రమంలో భాగంగా కోస్గి మున్సిపల్ 5వ వార్డులో కౌన్సిలర్ ఓంప్రకాష్ గౌడ్, మున్సిపల్ అధికారులు పర్యటించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. దోమల వ్యాప్తిని అరికట్టి ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కౌన్సిలర్ కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తో పాటు మాజీ సర్పంచ్ వెంకట్రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవయ్య, నాయకులు వెంకటయ్య గౌడ్, సురేష్ గౌడ్, సిద్దయ్య గౌడ్, చిన్న వెంకటయ్య, కృష్ణయ్య, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## అంకాపూర్ గ్రామాన్ని సందర్శించిన మంత్రి పొంగులేటి



మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 21 : ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామాన్ని రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ సందర్శించారు. అంకాపూర్ లో కొనసాగుతున్న డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పరిశీలించారు. ఆర్మూర్ ఎమ్మెల్యే సొంత గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ నిర్మాణం త్వరితగతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. పనులను వేగవంతం చేస్తు, నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ లో నిర్మాణ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ కట్టడాలు జరిపిన వాటి పంపిణీ మాత్రం చేయకుండా ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని అలాగే అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను మిగులు లబ్ధిదారులకు అవసరం మేరకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా డబ్బులు అందజేసి పంపిణీ చేయాలని ఎమ్మెల్యే కోరడంతో మంత్రి అధికారులను ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆలూర్ ఎమ్మార్వో కార్యాలయం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ మాట్లాడుతూ నిధులు మంజూరు కు అనుకూలంగా స్పందిస్తూ హామీ ఇవ్వడం జరిగింది.

## మిలాద్ ఉన్ నబీ వేడుకలకు పోలీసు అధికారులకు ఆహ్వానం



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగస్టు 21 న్యూస్ : మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఈ నెల 26న మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించనున్న మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి జన్మదిన వేడుకలకు హాజరు కావాలని కోరుతూ మహేశ్వరం ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో పోలీసు అధికారులకు ఆహ్వానం అందజేశారు. సందర్భంగా శుక్రవారం (ఆగస్టు 21) మహేశ్వరం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, సర్కిల్ ఇన్స్పెక్టర్‌తో పాటు మహేశ్వరం జోన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్‌ను ముస్లిం కమిటీ ప్రతినిధులు కలిసి కార్యక్రమానికి అధికారికంగా ఆహ్వానించారు. మహేశ్వరం ముస్లిం కమిటీ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ ఫరీద్, ఉపాధ్యక్షులు, 5వ వార్డు మెంబర్ షేక్ ఆజం, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ మోసిన్ ఖాన్, కోశాధికారి సయ్యద్ షకీల్ అలీ, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా, మైనార్టీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్ పాల్గొన్నారు. అలాగే గ్రామ ముస్లిం పెద్దలు మొహమ్మద్ షానవాజ్, మహమ్మద్ హనీఫ్, చోటే మజీద్ మౌజాన్ సాహెబ్ సయ్యద్ షుజా అలీ, యువకులు మొహమ్మద్ హైదర్ ఖురేషి, మహమ్మద్ ఇంతియాజ్, మహమ్మద్ అబ్బాస్ ఖురేషి, మొహమ్మద్ ఫహద్, మొహమ్మద్ షాహిద్ తదితరులు పాల్గొన్నారు. మిలాద్ ఉన్ నబీ వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించేందుకు ముస్లిం కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## పట్టణ డైరెక్టరీ ఏర్పాటుకు అధికారుల సమన్వయం

**- వివిధ శాఖల నుంచి సమగ్ర సమాచార సేకరణ.**

**కమిషనర్ సి.హెచ్. హన్మంత రెడ్డి.**



సూర్యాపేట,ఆగస్టు 21 (మీడియా టుడే): డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్‌లో భాగంగా సూర్యాపేట పట్టణ డైరెక్టరీ ఏర్పాటుకు అవసరమైన సమగ్ర సమాచారాన్ని సేకరించేందుకు వివిధ శాఖల అధికారులతో మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. హన్మంత రెడ్డి అధ్యక్షతన శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. పట్టణంలోని విద్య, వైద్యం, రోడ్లు, భవనాలు, మున్సిపల్, సీడీపీఓ, విద్యుత్, పంచాయతీరాజ్, వ్యవసాయం తదితర శాఖలకు సంబంధించిన సదుపాయాలు, వసతులు, మౌలిక సదుపాయాల వివరాలను సేకరించి పట్టణ డైరెక్టరీని రూపొందించనున్నట్లు కమిషనర్ తెలిపారు. 2025 డిసెంబర్ 31 నాటికి అందుబాటులో ఉన్న సమాచారాన్ని ప్రామాణికంగా తీసుకుని డైరెక్టరీని రూపొందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పట్టణంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ, ప్రజా సదుపాయాలకు సంబంధించిన పూర్తి వివరాలను సంబంధిత శాఖల అధికారులు సకాలంలో అందించాలని కమిషనర్ కోరారు. శాఖల వారీగా కచ్చితమైన సమాచారాన్ని సేకరించడం ద్వారా సమగ్ర పట్టణ డైరెక్టరీ రూపకల్పనకు సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ నాగప్రసాద్, చీఫ్ ప్లానింగ్ ఎస్.ఓ. రామారావు, రాజేష్, మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ ఈఈ, డీపీఈ సోమయ్య, టౌన్ ప్లానింగ్ సిబ్బంది అఖిల్ రెడ్డి, శివాజీ, సెక్షన్ క్లర్క్ గోపారపు రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కెమెరాతో సమాజానికి అద్దం దత్రపు దేవాకు మరో అవార్డు!

**15 ఏళ్ల ఫోటో జర్నలిజానికి గుర్తింపు.. హైదరాబాద్ యూనివర్సిటీ నుంచి రెండోసారి సత్కారం**

**ప్రజా సమస్యలు, సామాజిక అన్యాయాలను వెలుగులోకి తెచ్చిన దత్రపు దేవా**

**కెమెరాతో సామాజిక బాధ్యతకు బాటలు.. దేవాకు జర్నలిస్టుల అభినందనలు**



**ఉప్పల్, ఆగస్టు 21(మీడియా టుడే ప్రతినిధి):**
గత 15 ఏళ్లుగా ఫోటో జర్నలిస్టుగా సేవలందిస్తున్న ఈనాడు జర్నలిస్టు దత్రపు దేవాకు మరో ప్రతిష్ఠాత్మక గౌరవం దక్కింది. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం--2026 సందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు అవార్డు అందజేశారు. యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్, కార్యక్రమ కన్వీనర్ డా. చెల్లి జనార్ధన్‌రావు చేతుల మీదుగా దత్రపు దేవా అవార్డును అందుకున్నారు. యూనివర్సిటీ నుంచి ఆయనకు అవార్డు రావడం ఇది రెండోసారి. ప్రజా సమస్యలు, సామాజిక అన్యాయాలను తన కెమెరా ద్వారా వెలుగులోకి తీసుకువస్తూ దత్రపు దేవా ఫోటో జర్నలిజంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. సామాజిక బాధ్యతతో పనిచేస్తున్న ఆయనకు మరోసారి అవార్డు దక్కడంపై జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# దేవాలయాల్లో శ్రావణ శుక్రవారం పూజలు

**- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు**

**- వైభవంగా వరలక్ష్మి వ్రతాలు.**



**సూర్యాపేట, ఆగస్టు 21 (మీడియా టుడే):**
శ్రావణమాసంలోని రెండో శుక్రవారం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో, చివ్వెంల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భవాని సమేత జ్ఞానలింగేశ్వర స్వామి శివాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామునే ఆలయ అర్చకులు శివరామకృష్ణ శర్మ, వినోద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు సమర్పించిన పట్టు వస్త్రాలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలోని శ్రీచక్రానికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి అమ్మవారికి వడిబియ్యం పోసి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాలకు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని చీరలు, రవికలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టారు. మహిళలు పరస్పరం వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. శ్రీ సంతోషిమాత దేవాలయంలో అమ్మవారిని ప్రత్యేక ఊయలలో పవళింపజేసి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం వైభవంగా లక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో మహిళా భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పేదల గూడును కూల్చోద్దు

**రైల్వే అధికారులను కోరిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవు**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 21 :**
పటాన్ చెరు కార్పొరేషన్ బండలగూడ పరిధిలో గత 50 సంత్సరాలుగా స్థిర నివాసం ఏర్పరచుకోని ఉంటున్న పేదలకు రైల్వే శాఖ అధికారుల నుండి ఇండ్లు కుల్చివేస్తామంటూ ఇచ్చిన నోటీసుల అంశాన్ని మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్ మెదక్ ఎంపీ రఘునందన్ రావు దృష్టికి తీసుకువెళ్ళారు. 50 ఏండ్లకు పైగా స్థిర నివాసం ఏర్పరచుకున్న వారికి రైల్వే శాఖ నుండి నోటీసులు రావడం బాధకరమని అనేక కుటుంబాలకు అన్యాయం జరుగుతుందని ఎంపీకి వివరించారు. పేదల న్యాయం చేయాలని కోరారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు బండలగూడ రైల్వే నోటీసులు అందుకున్న బధితులను కాపాడాలని సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవను కలిసి కోరారు. సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవని కలిసి వారిలో మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో పాటు మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్, మాజీ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబెర్ మసనూరి చంద్రశేఖర్ ఉన్నారు. ఈ కార్యక్రమములో విక్రమ్, శ్రీరాములు, దశరథ్, నితీష్, యేసు, సతీష్, ప్రభాకర్, రైల్వే బధిత నిర్వాసితులు పాల్గొన్నారు.

# సరస్వతి శిశు మందిర్‌లో ఘనంగా వరలక్ష్మీ వ్రతం

**50 మంది గృహిణులతో ప్రత్యేక పూజలు**

**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఆగస్ట్ 21**



కల్వకుర్తిలోని సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన సుమారు 50 మంది గృహిణులు సంప్రదాయబద్ధంగా పూజల్లో పాల్గొని ప్రత్యేక వ్రత కార్యక్రమాలను నిర్వహించారు. కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియడంతో పాటు పాఠశాల అభివృద్ధి చెందాలని వరలక్ష్మీ అమ్మవారిని ప్రార్థించారు. దీంతో పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈకార్యక్రమంలో పాఠశాల సహకార్యదర్శి గుగ్గిల శంకర్, ప్రధానాచార్యులు సేవకుల రాజు, ఆచార్యులు, మాతృజీలు, విద్యార్థులు పాల్గొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను విద్యార్థులతో పాటు సమాజంలో పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. అనంతరం మహిళలకు ప్రసాదం పంపిణీ చేశారు.

# గాలిపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే, ఆగస్టు 21 :**
ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పర్శరాంగారి శ్రీనివాస్ రెడ్డి , కక్రావుల శ్రీకాంత్ , గ్రామ కార్యదర్శి అనీల్ , అంగన్వాడీ టీచర్ విజయ , తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీసీ మహిళ విమర్శిస్తే సస్పెండ్ చేయాలా

**రెడ్డి నాయకులు విమర్శిస్తే తప్పులేదా?**

**-- తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్**



**మీడియా టుడే ఆగస్టు 21**
**మిర్యాలగూడ( నల్లగొండ జిల్లా బ్యూరో )**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతోందా? లేక రెడ్ల ప్రభుత్వం కొనసాగుతోందా? అని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ ప్రశ్నించారు. ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీసీ మహిళ చేసిన విమర్శలను సాకుగా చూపుతూ ఆమెపై చర్యలు తీసుకోవాలని, బీసీ మహిళా మంత్రి రాజీనామా చేయాలని కొందరు కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీని, ప్రభుత్వాన్ని పలువురు రెడ్డి నాయకులు విమర్శించిన సందర్భాల్లో ఎలాంటి చర్యలు తీసుకున్నారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. మంత్రి పదవులు, రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా, ఒక బీసీ మహిళ ప్రశ్నిస్తే మాత్రం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం వివక్షకు నిదర్శనమని సైదులు గౌడ్ విమర్శించారు. తెలంగాణలో దొరల పాలన పోయిందని భావిస్తే, ఇప్పుడు రెడ్ల ఆధిపత్య పాలన వచ్చినట్లుగా కొందరు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతున్న నాయకులను ప్రశ్నించినందుకు చర్యలు ఎందుకు తీసుకోవాలో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో అగ్రవర్ణ నాయకులకు ఒక విధమైన ప్రాధాన్యత, బడుగు బలహీన వర్గాల నాయకులకు మరో విధమైన ప్రాధాన్యత ఇవ్వడం సరికాదన్నారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలకు చెందిన నాయకులే ఒక బీసీ మహిళను విమర్శించడం, ఆమెను తప్పుపట్టడం బాధాకరమైన విషయమని సైదులు గౌడ్ అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన నాయకులు ఆత్మగౌరవంతో ఐక్యంగా ఉండి బహుజనుల హక్కులు, ప్రయోజనాల కోసం అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులతో అత్యవసర సమీక్షా సమావేశం

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో మండల, పట్టణ అధ్యక్షులతో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించనైనది. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించటానికి టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మండల,పట్టణ అధ్యక్షులను వారి వారి మండల, పట్టణాలలోని అన్ని బూత్ లకు సూపర్ వైజర్ నియమించారని తక్షణమే అధ్యక్షులు అందరు ఈ బాధ్యతలను స్వీకరించి, అన్ని పోలింగ్ బూత్ ల పర్యవేక్షణ విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మండల, పట్టణ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా ఈ నెల ది ఆగస్టు 08-2026 వరకు మండల, పట్టణ కమిటీల నియామకం పూర్తి చేయాలని ఆగస్టు 30-2026 వరకు గ్రామ, వార్డు కమిటీల నియామకం పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్ర (బి జె పి) హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్ పార్టీని జాతి వ్యతిరేకి విమర్శించడం అహంభావానికి,నిస్సా హాయతకు నిదర్శనం అని నాడు స్వాతంత్ర్య సముపార్జనకు నడుం బిగించి ముఖ్య పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీని,నాయకులను విమర్శించడం ఆకాశంపై ఉమ్మి వేసిన చందంగా ఉందని ఎద్దేవా చేశారు, దేశ ప్రజలు బీజేపీ కి వ్యతిరేకంగా రానున్న రోజులలో గుణపాఠం చెబుతారని బీజేపీ నాయకుల తీరు జిల్లా కాంగ్రెస్ కమిటీ పక్షాన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు, అదే విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాభివృద్ధికోరకు రాష్ట్రానికి పెద్దుబడుల నిమిత్తం అనేక ఒప్పందాలు చేసుకొనేందుకు అమెరికా పర్యటన వెళ్తున్న సందర్భంలో రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనను బీజేపీ ప్రభుత్వం నిస్సిగ్గుగా రద్దు చేయించిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ పక్షాన తీవ్రంగా ఖండించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. ఈ కార్యక్రమంలో వీరితో పాటు టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్,డాక్టర్ కాపా మురళి కృష్ణ,బొడ్డు బొందయ్య,పుచ్చకాయల వీరభద్రం, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, మండల, పట్టణ అధ్యక్షులు ,ఇంచార్జి లు పాల్గొన్నారు.

# మోతే మండలంలో దంపతుల హత్య కేసులో నిందితుడిపై చర్యలు

**ప్రధాన నిందితుడు పోలీస్ కానిస్టేబుల్ మహమ్మద్ షరీఫ్ పోలీస్ ఉద్యోగం నుండి డిస్మిస్.**

**ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్.**



**సూర్యాపేట మీడియాటుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 21.**
మోతే మండల కేంద్రంలో సంచలనం సృష్టించిన భార్యాభర్తల హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న పోలీస్ కానిస్టేబుల్ మహమ్మద్ షరీఫ్‌ను పోలీస్ ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగిస్తూ (డిస్మిస్) జిల్లా ఎస్పీ ఈరోజు ఉత్తర్వులు జారీ చేశారు. మోతే మండల కేంద్రంలోని ఒక వ్యవసాయ భూమిలో పాతిపెట్టిన భార్యాభర్తల మృతదేహాల ఘటనపై మోతే పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో అత్యంత వేగంగా దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, పక్కా సమాచారంతో కేవలం 24 గంటల వ్యవధిలోనే నేరానికి పాల్పడిన నిందితులను పట్టుకుని, వారిని రిమాండ్‌కు తరలించడం జరిగింది. ఈ దారుణ హత్య ఉదంతంలో మోతే పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ షరీఫ్ ప్రధాన నిందితుడిగా తేలడం, అతను ప్రస్తుతం రిమాండ్‌లో ఉండడంతో ఈ విషయాన్ని అత్యంత తీవ్రంగా పరిగణించింది. చట్టాన్ని రక్షించాల్సిన స్థానంలో ఉండి ఇటువంటి ఘాతుకానికి ఒడిగట్టడం తీవ్రమైన క్రమశిక్షణా రాహిత్యంగా భావిస్తూ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ సదరు కానిస్టేబుల్‌ను ఉద్యోగం నుండి తొలగిస్తూ తక్షణ ఆదేశాలు జారీ చేశారు. - కేసులో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటి సెక్షన్ లు పెట్టడం జరిగినది.- డిఎస్పీ నీ కేసు దర్యాప్తు అధికారిగా నియమించాం.- కేసులో త్వరగా తీర్పు రావడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు కు పంపుతాం.- నేరస్థులకు త్వరగా కఠిన శిక్షలు పడేలా కృషి చేస్తున్నాం.- బాధిత కుటుంబానికి ప్రభుత్వం ద్వారా కంపెంజేశన్ త్వరగా వచ్చేలా చర్యలు తీసుకున్నాం. శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, నేరాలకు పాల్పడినా సొంత శాఖకు చెందిన వారైనా సరే ఉపేక్షించేది లేదని, చట్టం ముందు అందరూ సమానులేనని ఈ చర్య ద్వారా జిల్లా పోలీస్ యంత్రాంగం స్పష్టం చేసింది.

# రామన్నపేట కోర్టు వద్ద న్యాయవాదుల నిరసన

**బీసీఐ చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా వెంటనే రాజీనామా చేయాలి**

**ఐలూాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి**




**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, ఆగస్టు 21: రామన్నపేట,ప్రతినిధి**
బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా అనుసరిస్తున్న ఏకపక్ష, అప్రజాస్వామిక, రాజకీయ పక్షపాత వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని,ఆయన వెంటనే బీసీఐ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. రామన్నపేట కోర్టు ఆవరణలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ--- మనన్ కుమార్ మిశ్రా పద్నాలుగు సంవత్సరాలకు పైగా బీసీఐ చైర్మన్‌గా కొనసాగుతూ, చట్టబద్ధమైన ప్రజాస్వామిక సంస్థలో అధికా రాన్ని వ్యక్తిగతంగా కేంద్రీకరించడం అభ్యంతరకరమన్నారు. బీసీఐ ఏ రాజకీయ పార్టీకి లేదా ప్రభుత్వానికి అనుబంధ సంస్థ కాదని, దేశంలోని న్యాయవాదులందరికీ ప్రాతినిధ్యం వహించాల్సిన స్వతంత్ర చట్టబద్ధ సంస్థ అని పేర్కొన్నారు. బీసీఐ అధికారిక పదవిని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించడం సంస్థ స్వతంత్రతను, విశ్వసనీయతను దెబ్బతీస్తుందని విమర్శించారు. నల్సార్ న్యాయ విశ్వవి ద్యాలయం 2026 బ్యాచ్ పట్టభద్రులను న్యాయవా దులుగా నమోదు చేయవద్దని రాష్ట్ర బార్ కౌన్సిళ్లకు ఆదేశాలు జారీ చేయడం ఏకపక్షమైన, చట్టవిరుద్ధమైన చర్యగా పేర్కొన్నారు. కొంతమంది విద్యార్థులు శాంతియుతంగా అభిప్రాయం వ్యక్తం చేసినందుకు మొత్తం బ్యాచ్‌ను శిక్షించడం రాజ్యాంగ విలువలకు, న్యాయవాదుల చట్టం--1961కు విరుద్ధమన్నారు. ఆదేశాలను అనంతరం ఉపసంహరించుకున్నప్పటికీ, విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టిన బాధ్యత నుంచి చైర్మన్ తప్పించుకోలేరన్నారు. ప్రజాస్వామికంగా ఎన్నికైన రాష్ట్ర బార్ కౌన్సిళ్ల స్వతంత్రతలో జోక్యం చేసుకోవడం ,ఎన్నికల్లో ఓడిపోయిన వ్యక్తులను నామినేషన్ల ద్వారా అధికార స్థానాల్లోకి తీసుకురావడానికి ప్రయత్నించడం ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధమన్నారు. న్యాయవిద్య ప్రమాణాలు, న్యాయ కళాశాలల తనిఖీలు,అనుమతులకు సంబంధించి వస్తున్న ఆరోపణలపై స్వతంత్ర, నిష్పాక్షిక విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బీసీఐ కోల్పోయిన గౌరవం,విశ్వసనీయత, ప్రజాస్వామిక స్వభావాన్ని పునరుద్ధరించేందుకు మనన్ కుమార్ మిశ్రా వెంటనే చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షుడు పాల్వంచ జగతయ్య, జిల్లా కమిటీ సభ్యులు యాదాసు యాదయ్య, గడ్డం నరసింహ,వీరమల్ల నర్సింహ,అంతటి రమేష్, అంకం నరేష్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలిచిన సింగరేణి ఉద్యోగులు

**మణుగూరు,ఆగస్టు 20(మీడియా టుడే)**
రోడ్డు ప్రమాదంలో గాయపడి మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సింగరేణి ఐటీఐ అప్రెంటిస్ రవి కిషోర్ కుటుంబానికి ఓసి-2 డంపర్ మెయింటెనెన్స్ విభాగం ఉద్యోగులు మానవతా దృక్పథంతో రూ.25 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ మొత్తాన్ని విభాగం ఇన్‌చార్జ్ మనోహర్ రవి కిషోర్ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ.. ప్రమాద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. రవి కిషోర్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. తమ కుటుంబానికి ఆపద సమయంలో ఆర్థిక సహాయం అందించిన ఉద్యోగులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ, రామకృష్ణ, ఎఫ్ఎం షేక్ అబ్దుల్ రవూఫ్,



మేకల ఈశ్వర్‌రావు, జీవరత్నం, దీపక్, నవీన్, సీహెచ్ వెంకటేశ్వరరావు, శాంతికుమార్, ఏఎస్ఎన్ ప్రసాద్, నర్సింహారావు, డి. వెంకటేశ్వరరావు, మన్సూర్ అలీ, రాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

శనివారం, ఆగస్టు 22, 2026

# ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ నూతన కార్యవర్గం ఎన్నిక



**సూర్యాపేట, ఆగస్టు 21 (మీడియా టుడే):**

సూర్యాపేట జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ నూతన కార్యవర్గ ఎన్నికలు స్థానిక శ్రీ సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించారు.ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా టాస్క్‌ఫోర్స్ ఆఫీసర్ స్టీవెన్‌సన్, సూర్యాపేట ఎక్సైజ్ సీఐ మల్లయ్య ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా కె.వి.వి. సాగర్, జనరల్ సెక్రటరీగా మేడవరపు శ్యాంకుమార్, కోశాధికారిగా వేణుగోపాల్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా అఫ్సర్ అలీ, ఉపాధ్యక్షుడిగా పుట్టా శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా వసంత, ప్రచార కార్యదర్శిగా కె. గోపిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సీహెచ్ ఉమా, బి. భవాని ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కె.వి.వి. సాగర్, జనరల్ సెక్రటరీ మేడవరపు శ్యాంకుమార్ మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ ఎన్నికల్లో జిల్లాలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పచ్చదనంతో మానసిక ప్రశాంతత

## ఆస్పత్రి సూపరిండెంట్ డా. వెంకటేశ్వర్లు



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 21:రామన్నపేట,ప్రతినిధి రామన్నపేట**

పచ్చదనంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆయన వైద్యులు,వైద్య సిబ్బందితో కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మొక్కలు కార్బన్ డయాక్సైడ్‌ను పీల్చుకుని స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను అందిస్తాయి. దీంతో దుమ్ము,కాలుష్యం తగ్గుతుంది.ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రశాంతమైన వాతావరణం,స్వచ్ఛమైన గాలి అందించడమే మా లక్ష్యం"అని పేర్కొన్నారు.భావితరాలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందించాల్సిన బాధ్యత మనపై ఉందని, అందుకే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. సిబ్బంది కూడా తమ బాధ్యతగా నాటిన ప్రతి మొక్కను పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డా.సదాఫ్ ఫాతిమా,డా. లావణ్య,డా.జైనబ్ సుల్తానా,నర్సింగ్ సూపరింటెండెంట్ నిర్మల ఆనంద్,హెడ్ నర్స్ సోలి, సిబ్బంది సాయి తేజ, సత్యనారాయణ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో ఉత్తమ సిపిగా సాయి చైతన్య

## -శుభాకాంక్షలు తెలిపిన పట్వారి బ్రదర్స్




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 21 :**

టాప్ 100 పోలీస్ చిప్స్ జాబితాలో జాతీయ స్థాయిలో ఉత్తమ జిల్లా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఎంపిక అయిన సందర్భంగా ఆర్మూర్ పట్టణ పట్వారీ గోపికృష్ణ, పట్వారీ తులసి జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సిపి కి కలిసి శుభాకాంక్షలు తెలిపి గ్రీన్ ఛాలెంజ్ లో బాగంగా మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజలకు రక్షణ నిలుస్తున్న సాయి చైతన్య సేవలు జాతీయ స్థాయి లో గుర్తింపు రావడం జిల్లా కి గర్వకారణమని అన్నారు. అనంతరం ఇటీవల 80 వ స్వాతంత్ర్య దినోత్సవము సందర్భంగా ప్రైడ్ ఆఫ్ ఇండియా జాతీయ పురస్కారం అందుకున్న సందర్భంగా పట్వారీ తులసిని సాయి చైతన్య అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమిత భూములు పేదలకు పంచాలంటూ దళితుల ఆందోళన

## -రేగులపల్లి నుంచి మహా పాదయాత్ర

## -రసమయి కోళ్లఫారం వద్ద మౌనదీక్ష, వంటావార్పు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 21 :**

ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించి కోళ్ల ఫారం నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ, ఆ భూములను వెంటనే స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ దళితులు, యువజన, మహిళా సంఘాల ఆధ్వర్యంలో శనివారం మహా పాదయాత్ర నిర్వహించనున్నారు.బెజ్జంకి మండలం రేగులపల్లి గ్రామం నుంచి ఉదయం 11 గంటలకు ఈ మహా పాదయాత్ర ప్రారంభం కానుంది. రేగులపల్లి నుంచి అనంతసాగరం, శనిగరం మీదుగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు చెందిన పేర్కొంటున్నకోళ్ల ఫారం వరకు పాదయాత్ర కొనసాగనుంది. ఈ కార్యక్రమానికి దళితులు, మహిళలు, యువకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.పాదయాత్రలో భాగంగా మార్గమధ్యంలోని సరస్వతీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వినతిపత్రం సమర్పించనున్నారు.కోళ్ల ఫారం వద్దకు చేరుకున్న అనంతరం దళిత మహిళలు, యువకులు, సంఘాల నాయకులు మౌనదీక్ష చేపట్టనున్నారు. ప్రభుత్వ భూములు పేదలకు దక్కే వరకు తమ ఆందోళనను కొనసాగిస్తామని నిర్వాహకులు స్పష్టం చేయనున్నారు. అనంతరం అక్కడే వంటావార్పు కార్యక్రమం నిర్వహించి నిరసన వ్యక్తం చేయనున్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు

## ఉపసర్పంచ్ సూచిత-వరుణ్ గౌడ్

**మంథని, ఆగస్టు 21 (మీడియా టుడే):**



పెద్దపల్లి జిల్లా మంథని మండలం సూరయ్య పల్లె,మీదుగా కాకర్లపల్లి, రామకృష్ణాపూర్, సీతంపల్లి వరకు రూ. 29కోట్ల94లక్షల రూపాయలతో బిటి రోడ్డుకు నిధులు మంజూరు చేసి బీటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి సూరయ్యపల్లి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల.శ్రీధర్ బాబు,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబులకు సూరయ్యపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఆరెల్లి సూచిత వరుణ్ గౌడ్, కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే మూడు మెటల్ రోడ్లు మంజూరు చేయాలని,రైతులకు రవాణా సౌకర్యం కల్పించాలని మంత్రి శ్రీధర్ బాబును కోరడం జరిగిందన్నారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ రోడ్లకు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశామని ఆయన పేర్కొన్నారు.రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా సూరయ్యపల్లి గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# జిల్లా ఎస్పీ ని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లాలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ లు

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 21**



జిల్లాలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తంగళ్లపల్లి ఎస్ఐ సిరిసిల్ల అశోక్ , ఇల్లంతకుంట ఎస్.ఐ ఉపేంద్ర చారి , వేములవాడ రూరల్ ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి , కొనరావుపేట ఎస్ఐ రామ్మోహన్ శుక్రవారం రోజు ఆయా పోలీస్ స్టేషన్ల లో బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందించడం జరిగింది ఈసందర్భంగా జిల్లా ఎస్పీ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేలా సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని, విజిబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు

# టీ యు డబ్ల్యూ జె హెచ్-143 అడహక్ కమిటీ కన్వీనర్‌గా కొట్టే రాజిరెడ్డి

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం



**ములుగు జిల్లా ఆగస్టు21(మీడియా టుడే)**

ములుగు జిల్లా కేంద్రంలోని మారుతి స్టూడియోలో శుక్రవారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీ యు డబ్ల్యూ జె) హెచ్-143 అడహక్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడహక్ కమిటీ కన్వీనర్‌గా సీనియర్ జర్నలిస్టు కొట్టే రాజిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కో-కన్వీనర్లుగా పోలోజు రామ్మూర్తి, చుంచు రవి, గండ్రకోట విష్ణు, బోయినపల్లి శ్రీధర్ రావు, గాదం దేవేందర్, బొమ్మనబోయిన పృథ్వీరాజ్, దూడబోయిన రాకేష్, రామిడి కృష్ణారెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
ఈ సందర్భంగా కొట్టే రాజిరెడ్డి మాట్లాడుతూ యూనియన్‌ను బలోపేతం చేయడంతో పాటు అర్హులైన జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు సాధించేందుకు కృషి చేస్తామని, జర్నలిస్టుల హెల్త్ కార్డుల పునరుద్ధరణకు కృషి చేస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగుతామని తెలిపారు.

# ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజా కార్యక్రమం నిర్వహించిన మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక



**మీడియా టుడే, ఆగస్టు21/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**

శుక్రవారం రోజు శ్రావణమాసం సందర్భంగా రెండవ శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతం పూజా కార్యక్రమం మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ఆధ్వర్యంలో ఘనంగా అమ్మవారిని చూడముచ్చటగా అలంకరించి రకరకాల నైవేద్యాలు పెట్టి మహిళలందరూ వరలక్ష్మి పూజలు ఘనంగా నిర్వహించి పూజా తదనంతరం మహిళలు ఒక్కరికి ఒక్కరు వాయినాలు ఇచ్చి పుచ్చు కోవడం జరిగింది. ఈసందర్భంగా మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక మాట్లాడుతూ సంవత్సరానికి ఒక్కసారి వచ్చే శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రత పూజకు విశిష్ట ప్రాముఖ్యత కలిగి ఉన్నది మరి ముఖ్యంగా మహిళలు వరలక్ష్మీ వ్రతం సందర్భంగా అమ్మవారిని గౌరమ్మ రూపంలో పోల్చుకొని అమ్మవారిని చూడముచ్చటగా అలంకరించుకొని భక్తిశ్రద్ధలతో నిష్ఠతో వరలక్ష్మి వ్రతం నోచుకోవడం జరుగుతుంది. మహిళలందరూ సుమంగళిగా ఉండాలని పసుపు కుంకుమలు వాయనాలు ఒక్కరికి ఒక్కరు ఇచ్చిపుచ్చుకోవడం జరుగుతుంది.అమ్మవారి ఆశీస్సులతో భువనగిరి పట్టణ ప్రజలందరూ సుఖఃసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ముఖ్యంగా వర్షాలు కూడా బాగా కురవాలని ఆ వరలక్ష్మీ అమ్మవారిని వేడుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రేవతి,రమణ,అనసూయ,లక్ష్మీ, లావణ్య,మణెమ్మ,కళ్యాణి, మల్లమ్మ,శ్యామల,లత,హరిత, స్రవంతి,వీక్షణ,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మైనారిటీ అభివృద్ధికి రూ.45 కోట్ల నిధులు

## -ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి.



**మహబూబ్‌నగర్. ఆగస్టు21(మీడియా టుడే):-**

మహబూబ్‌నగర్ పట్టణంలో మైనారిటీ సంక్షేమం, అభివృద్ధి కోసం గతంలో ఎన్నడూ లేని విధంగా సుమారు రూ.45 కోట్ల నిధులను తీసుకువచ్చామని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వీరన్నపేటలోని హజ్రత్ హతావుల్లా షరీఫ్ మున్సి దర్గా వద్ద మైనారిటీ వెల్ఫేర్ ఫండ్ నుంచి రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రహరీగోడను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. గతంలో దర్గా వద్దకు వచ్చిన సమయంలో ప్రహరీగోడ నిర్మించాలని స్థానికులు తన దృష్టికి తీసుకువచ్చారని, నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చానని ఎమ్మెల్యే తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు మైనారిటీ వెల్ఫేర్ ఫండ్ నుంచి రూ.20 లక్షలు మంజూరు చేయించి ప్రహరీగోడ నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని కబరస్తాన్లు, దర్గాలు, మసీదులు తదితర మైనారిటీ ప్రార్థనా స్థలాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, మంజూరైన పనులను దశలవారీగా ప్రారంభిస్తున్నామని, ఇప్పటికే కొన్ని పనులు పూర్తికాగా మరికొన్ని పనులు పూర్తయ్యే దశలో ఉన్నాయని వివరించారు. హైలే అద్దీస్ ఈద్గా వద్ద కాంపౌండ్ వాల్ పనులు పూర్తయ్యాయని, అలాగే రహిమానియా ఈద్గా వద్ద బౌండరీ వాల్ నిర్మాణం, రాక్ కటింగ్, బ్యూటిఫికేషన్ తదితర పనులు కొనసాగుతున్నాయని, ఈ పనులు సుమారు 75 శాతం పూర్తయ్యాయని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో జామియా మసీదు వద్ద అండర్‌గ్రౌండ్, సెల్లార్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని, మదీనా మసీదు వద్ద ఎక్స్‌టెన్షన్, అదనపు గదుల నిర్మాణానికి ఎస్టిమేషన్లు సిద్ధం చేశామని, ఆ పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే వెల్లడించారు. తన పదవీకాలంలో మంజూరైన ప్రతి పనిని గ్రౌండ్ చేసి, పూర్తిచేసే బాధ్యతను తీసుకుంటానని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్‌లో మైనారిటీ ప్రార్థనా స్థలాల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. అంతకుముందు ఆయన దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా ప్రతినిధులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి, కార్పొరేటర్ సయ్యద్ మోసిన్, నాయకులు ఖాజా పాషా, సాదుల్లా, అబ్దుల్ హక్, రిజవాన్ సాయబ్, మౌనుద్దీన్ రఫీ, ఇర్ఫాన్ అమేర్, నసీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు(ఎం)పట్టణ కాంగ్రెస్,ఎస్సీ సెల్, మైనార్టీ సెల్,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ,సంఘాల కమిటీ నియామకం



**మీడియా టుడే, ఆగస్టు21/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజు ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ అనుబంధ సంఘాలకు నూతన కమిటీలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందడి అనంతరెడ్డి, మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకుల సమక్షంలో ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతరబోయిన భాస్కర్ అధ్యక్షతన నూతన కమిటిలను నియమించడం జరిగింది. నూతన యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా యాస మురళి రెడ్డి,ఎన్ఎస్యూఐ పట్టణ అధ్యక్షునిగా పైళ్ళ మహేష్,ఎస్సీ సెల్ అధ్యక్షునిగా గట్టు రాజు,మైనార్టీ సెల్ అధ్యక్షునిగా ఎండీ జహంగీర్ లను నియమించడం జరిగింది. నూతనంగా నియమించిన అధ్యక్షులు మరియు వారి కార్యవర్గాలు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు.

# ప్రిన్సిపల్ రూప రెడ్డికి ఘన నివాళులు

## నిందితులను కఠినంగా శిక్షించాలి

## బిస్మార్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జలంధర్ రెడ్డి డిమాండ్

**మీడియా టుడే, ఆగస్టు21/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**

బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ ఐఐటి ప్రాంగణంలో ఇటీవల దుర్మార్గుల చేతిలో హత్యకు గురైన నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ రూపా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రిన్సిపల్ రూపా రెడ్డిని అతి దారుణంగా హత్య చేయడంను నిరసిస్తూ నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సభ్య సమాజం తలదించుకోనేలా ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకరమని అన్నారు. ఇలాంటి సంఘటనలు జరగడంతో ఉపాధ్యాయులు భయానికి లోనవుతున్నారు. అందువలన ఉపాధ్యాయులకు రక్షణ కల్పించేలా ప్రత్యేకమైన చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బి స్మార్ట్ యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బసవరెడ్డి, కోశాధికారి ప్రభాకర్ రెడ్డి, రవి కుమార్,మల్లేశం గౌడ్, రమేష్, శ్రీనివాస్ రావు,శ్రీనివాస్,జార్జ్, జోసెఫ్,విద్యా సాగర్, అరుణకుమారి,జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# వయోవృద్ధుల గ్రామ కమిటీ ఎన్నిక



**మీడియా టుడే, ఆగస్టు21/ఆలేరు ఆర్సీ ఎన్ రవిందర్ రెడ్డి:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచి సతీష్ రెడ్డి మరియు ఉపసర్పంచి, వయోవృద్ధులు సుమారుగా 50 మంది సమావేశము ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంకి అధ్యక్షులుగా సర్పంచి సతీష్ రెడ్డి ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు మరియు వయోవృద్ధుల కమిటీ జిల్లా బాధ్యులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ ఒగ్గు క్రిష్టఫర్, మండల కమిటీ ప్రధాన కార్యదర్శి పరిగెల రాములు, వల్లాల మధుసూదన్ మరియు బంద్రురాజమల్లు, పేరపురాములు, తదితరులు వయోవృద్ధుల గురించి కష్టసుఖాలను చర్చించి ఆరోగ్య విషయాలు చర్చించి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పేరపు రాములు, ఉపాధ్యక్షులుగా లోడంగి చిన్న మల్లయ్య,ప్రధాన కార్యదర్శిగా కర్రే ఎల్లయ్య,సంయుక్త కార్యదర్శిగా మక్కాల మల్లయ్య,కోశాధికారి విట్కూరు ఆంజనేయులు, మండల సమన్వయకర్త పల్లపు సంజీవరెడ్డి,గౌరవ సలహాదారులు సత్తయ్య, కార్యవర్గ సభ్యులు పేరపు స్వరూప,గ్యార అంజమ్మ, కందుల బిక్షపతి వీరిని ఎంపిక చేయనైనది.ఎన్నికైన వారు వయోవృద్ధులకు వారి శక్తి మేరకు సేవలు అందిస్తానని తెలియజేశారు.సర్పంచ్ ఈ కమిటీకి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తారని తెలియజేశారు.

## ఇక్కుర్తి గ్రామానికి24గంటల సింగిల్ ఫేజ్ కరెంటు సీసీ కెమెరాలు వాటర్ ఫిల్టర్ నీటిని ఫ్రీగా ఇప్పిస్తానన్న చామకూర శశిధర్ రెడ్డి

### అభినందించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**మీడియా టుడే, ఆగస్టు21/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరులో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని మర్యాద పూర్వకంగా శుక్రవారం రోజు కలవడం జరిగింది.ఇక్కుర్తి గ్రామానికి సింగిల్ ఫేస్ 24 అవర్స్ కరెంటు, సీసీ కెమెరాలు మరియు ఉచితంగా గ్రామ ప్రజలకు వాటర్ ఫిల్టర్ నీటిని ఫ్రీగా అందిస్తానని ఎమ్మెల్యేకి చెప్పగానే చామకూర ఇండస్ట్రీ అధినేత చామకూర శశిధర్ రెడ్డిని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అభినందించారు.అలాగే ఇక్కుర్తి గ్రామంలో 20 ఇనుప స్తంభాలు ఉన్నాయి అనగానే ఎమ్మెల్యే స్పందించి వెంటనే గురువారం రోజు గ్రామానికి 20 సిమెంట్ స్తంభాలు పంపించారు. వారికి మనస్ఫూర్తిగా మా ఇక్కుర్తి గ్రామం తరపున అభినందనలు తెలపడం జరిగింది.అలాగే ఇంకో 20 సిమెంట్ స్తంభాలు కావాలనగానే త్వరలోనే ఇస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపే సందర్భంలో గ్రామ సర్పంచ్ కందుల చిరంజీవి,ఉపసర్పంచ్ దడిగే నవనీత పరుశురాం, సిహెచ్ శశిధర్ రెడ్డి, వార్డ్ మెంబర్ నామిలే విజయ స్వామి,అయిలి సత్యనారాయణ,గోడ అబ్బ సాయిలు,సిహెచ్ కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హర్ష టయోటా గ్రామీణ మహోత్సవం

### ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో దీపంజ్యోతిని వెలిగించి ప్రారంభించిన ఎస్సై ఎన్ లక్ష్మీనారాయణ



**మీడియా టుడే, ఆగస్టు21/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో హర్ష టయోటా ఆధ్వర్యంలో గ్రామీణ మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది.మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా మెయిన్ రోడ్డుపై శుక్రవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు (ఎం)సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మరియు ఆత్మకూరు(ఎం)సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్. లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య అతిథులు రిబ్బన్ కట్ చేసి, దీపంజ్యోతి వెలిగించి గ్రామీణ మహోత్సవాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా హర్ష టయోటా ఆధ్వర్యంలో కొత్త కార్ల కొనుగోలు, ఎక్స్ఛేంజ్ వాల్యుయేషన్, యూజ్డ్ కార్లు, ఫైనాన్స్ సదుపాయాలు వంటి ప్రత్యేక సేవలు అందుబాటులో ఉంటాయి.ఈ గ్రామీణ మహోత్సవం మరో రెండు రోజుల పాటు ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో కొనసాగనుంది. కావున ఆత్మకూరు(ఎం)మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హర్ష టయోటా నిర్వాహకులు కోరారు.

## 'శక్తి'తో బీటెక్ చదివే అవకాశం కోల్పోతున్నాం! - జీవో నం.97 రద్దు చేయాలని



**కోదాడ, ఆగస్టు 21 (మీడియా టుడే)-:**
కోదాడ పట్టణంలోనే కిట్స్ కళాశాల పాలిటెక్నిక్ విద్యార్థులు ఆందోళన చేపట్టారు. శక్తి స్కీం పేరుతో పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడాన్ని నిరసిస్తూ,ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో తమ భవితవ్యం ప్రశ్నార్థకం అవుతుందని, జీవో నెంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. విలీన ప్రక్రియతో పాలిటెక్నిక్ విద్యార్థులు బీటెక్?లో చేరే లేటరల్ ఎంట్రీ విధానానికి స్వస్తి పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు కళాశాల ఎదుట విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాలు చేపట్టారు.విద్యార్థులు, అధ్యాపకులు, సాంకేతిక విద్యానిపుణులతో విస్తృతంగా చర్చించకుండా ఏకపక్ష నిర్ణయాలతో వేలాది మంది విద్యార్థుల ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతోందని వారు వాపోయారు. పాలిటెక్నిక్ కళాశాలలను యథావిధిగా సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమం లో డిప్లొమా విద్యార్థినులు పాల్గొన్నారు.

# అడెల్లి పోచమ్మ ఆలయ బహిరంగ వేలం వాయిదా



**సారంగాపూర్ ఆగస్టు 21మీడియా టుడే :**
సారంగాపూర్ మండల పరిధిలోని ప్రసిద్ధ అడెల్లి శ్రీ మహా పోచమ్మ దేవాలయంలో నిర్వహించాల్సి ఉన్న బహిరంగ వేలం పాటను అనివార్య కారణాల వల్ల వాయిదా వేస్తున్నట్లు ఆలయ ఈవో కే. భూమయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు, టోల్ టాక్స్, తైబజార్, పిల్ల మేకలు ఇతర హక్కులకు సంబంధించి నిర్వహించాల్సిన బహిరంగ వేలం నిర్వహణ కొన్ని పరిపాలనా పరమైన కారణాల వల్ల తాత్కాలికంగా నిలిపివేయబడింది.మళ్లీ వేలం నిర్వహించే తేదీలను, సమయాన్ని త్వరలోనే నిర్ణయించి ముందస్తుగా ప్రకటిస్తామని అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని పాటదారులు, భక్తులు గమనించాలని కోరారు. వేలం పాట తేదీల కోసం స్థానిక ప్రకటనలు చూడాలని ఆలయ నిర్వహణ కమిటీ విజ్ఞప్తి చేసింది.

## ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్య విద్యా వ్యవస్థకే మాయనిమచ్చ.



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, ఆగస్టు 21:రామన్నపేట,ప్రతినిధి**
కొండమల్లేపల్లి నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ రూపారెడ్డి దారుణ హత్య ప్రస్తుత విద్యా వ్యవస్థకే మాయనిమచ్చ అని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని రామన్నపేట మండల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు డిమాండ్ చేశాయి. రూపారెడ్డి హత్య ను నిరసిస్తూ శుక్రవారం మండల వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల బంద్ కార్యక్రమం నిర్వహించారు.అన్ని పాఠశాలల యాజమాన్యాలు,ఉపాధిఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం నుండి సుభాష్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సుభాష్ సెంటర్ లో ఏర్పాటు చేసిన రూపారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు కరెస్పాండెంట్స్ మాట్లాడుతూ నేటి విద్యా వ్యవస్థలో కొంతమంది విద్యార్థుల,వారి తల్లిదండ్రులు ధోరణి తీవ్ర ఆందోళనకరంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.సమాజ మనుగడలో గురుతర బాధ్యత వహించే ఉపాధ్యాయులకు రక్షణ కరువైందని,ఇది విద్యా వ్యవస్థ మనుగడకు పెను ముప్పు అని ఆందోళన వ్యక్తం చేశారు.రూపారెడ్డి హంతకులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరెస్పాండెంట్స్ టి. మల్లిఖార్జున్,జె.మార్టిన్, జి.నరేందర్ రెడ్డి, కనకచారి,నాగరాజు, శ్రీధర్ ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దొడ్డ శేషు మరణం యాదవ సంఘానికి తీరని లోటు

### భౌతిక కాయానికి నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్



**మీడియా టుడే ఖమ్మం ఆర్సీ**
ఖమ్మం : అఖిల భారత యాదవ మహాసభ మాజీ ఖమ్మం నగర అధ్యక్షులు,పెయింటింగ్ వర్కర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ నాయకులు దొడ్డ శేషు యాదవ్ మరణం యాదవ సంఘానికి తీరని లోటని,వారు లేని స్థానం పూడ్చలేనిదని, డిసిసిబి డైరెక్టర్, అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గురువారం రాత్రి అనారోగ్యంతో దొడ్డ శేషు యాదవ్ మరణించిన వార్త తెలుసుకున్న యాదవ సంఘం నాయకులతో పాటు మల్లి బాబు యాదవ్ ఖమ్మంలోని వారి స్వగృహానికి చేరుకొని శేషు యాదవ్ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ అఖిల భారత యాదవ మహాసభ సీనియర్ నాయకులు కనక బండి పాండురాజు, కీర్తిశేషులుమీగడ కన్నయ్య, అమరబోయిన సైదయ్య సారు, బోళ్ళ వెంకటేశ్వర్లు, గడ్డం మల్లికార్జునరావు లాంటి నాయకులతో ఖమ్మం పట్టణంలో యాదవ సంఘాన్ని బలోపేతం చేశారని, అదేవిధంగా పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు చంద్రకాని రమణ,42వ డివిజన్ నాయకులు తోడేటి లింగరాజు,కోడి లింగయ్య, దొడ్డ సురేష్ దొడ్డ నరసింహారావు తుపాకుల వెంకన్న,జె. శ్రీను, ఎ . గురుమూర్తి, ఎస్. వెంకన్న, కొండయ్యయాదవ్, దొడ్డ శ్రీను,దొడ్డ రమేష్, వల్లపు వీరయ్య జి లక్ష్మణ్, ఎండి ముజాయుద్దీన్, నయీమ్ మరియు యాదవ సంఘం నాయకులు, పెయింటింగ్ వర్కర్స్ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## మార్పు కావాలి నినాదంతో సీపీఐ బస్సు యాత్ర



**ఇబ్రహీంపట్నం,ఆగస్టు21(మీడియా టుడే):**
బద్లావ్ జరూరీ హై -- మార్పు కావాలి నినాదంతో సీపీఐ చేపట్టిన బస్సు యాత్ర శుక్రవారం ఇబ్రహీంపట్నం చేరుకుంది. ఈ సందర్భంగా సీపీఐ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి కావలి సురేష్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ యాత్రను చేవెళ్లలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రారంభించారు.అనంతరం ఇబ్రహీంపట్నం చేరుకున్న బస్సు యాత్రలో సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారి హాజరైనారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, రైతులు, కార్మికులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు కావలి నర్సింహ, ముత్యాల యాదిరెడ్డి, ఓరుగంటి యాదయ్య, పోచమోని నీలమ్మ, ప్రభులింగం, బొడ్డుల జంగయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శివకుమార్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దత్తు నాయక్, ఏఐఎస్ఎఫ్ క్రాంతి, మహిళా జిల్లా కార్యదర్శి శ్రీదేవి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూభారతి సాదా బైనమా బల్క్ ల్యాండ్ సర్వే వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి/చిట్యాల మీడియా టుడే ఆగస్టు 21:**
భూ భారతి, సాదా బైనామా, బల్క్ ల్యాండ్ సర్వే వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం చిట్యాల తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బల్క్ భూముల సర్వే, భూ భారతి, సాదా బైనామా, సర్ ప్రక్రియకు నోటీసులు జారీ తదితర అంశాలపై తహసీల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. సాదా బైనామాలో 2325, భూ భారతి 93 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సర్ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కానీ ఓటర్లు, అనామలిస్ ఓటరులకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. జారీ చేసిన నోటీసు, నోటీసు తీసుకున్న వ్యక్తి ఫోటోలు ఎన్నికల సంగం పోర్టల్ అప్ లోడ్ చేయాలని సూచించారు. బల్క్ ల్యాండ్ సర్వే పూర్తి అయిన సర్వే నంబర్లుపై సమగ్ర నివేదికలు అందచేయాలని స్పష్టం చేశారు.ఈ తనిఖీలో శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, తహసీల్దార్ వసంత రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తలకొక్కుల లక్ష్మణ్ జన్మదిన వేడుకలు

### తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు

### అభినందనీయం: ఎన్‌సి రాజమౌళి



**గజ్వేల్ ఆగష్టు 21మీడియా టూ డే**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో తలకొక్కుల లక్ష్మణ్ జన్మదిన వేడుకలు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ, తలకొక్కుల లక్ష్మణ్ తమ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. అనంతరం తలకొక్కుల లక్ష్మణ్ కుమారులు దుర్గాప్రసాద్ మధుసూదన్ మాట్లాడుతూ మా నాన్న జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు పద్మశాలి సంఘం నాయకులు స్థానిక పుర ప్రముఖులు తలకొక్కుల లక్ష్మణ్ కు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు డాక్టర్ కుమారస్వామి, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు దేవదాస్,యువజన అధ్యక్షులు ప్రేమ్ కుమార్,లయన్ పరమేశ్వర చారి, ఎర్రం శ్రీనివాస్,,దొంతుల సత్యనారాయణ, మల్లేశం గౌడ్, రాజారాం, ఎల్లంరాజు వాసు, వెంకటేష్,శ్రీనివాస్ తలకొక్కుల లక్ష్మణ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు కృతజ్ఞతలు గంపల జీవన్ రెడ్డి

### షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్



**యాదాద్రి భువనగిరి జిల్లామీడియాటుడే,ఆగస్టు21: రామన్నపేట,ప్రతినిధి**
రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ లాయర్ గంపల జీవన్ రెడ్డి యాదాద్రి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా జిల్లా అధికారుల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. అనంతరం ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ షెడ్యూల్ కులాల జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యునిగా తనకు అవకాశం కల్పించినందుకు ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కు కృతజ్ఞతలు తెలిపినారు. రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న జగన్మోహన్ కు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డికి,కాంగ్రెస్ పార్టీ బోగారం గ్రామ శాఖ అధ్యక్షులు మద్దెలపురి ఐలయ్య,మాజీ సర్పంచ్ గంపల రామచంద్రారెడ్డి, గోగు సత్తయ్య,తెలంగాణ ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగయ్య,ఎండి ఇమామ్,గోగు హరిప్రసాద్,నవీన్,గోగు సురేష్,కానుక మల్లేష్ తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

## రాబోయే ఖరీఫ్ వానకాలం ధాన్యం సేకరణ

### దృష్టిలో ఉంచుకొని జిల్లాలలో అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాటు చేయాలి....

### పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్టీఫెన్ రవీంద్ర



**భూపాల్ పల్లి డెస్క్ డెస్క్ మీడియా టుడే ఆగస్టు 21:**
రాబోయే ఖరీఫ్ (వానాకాలం) ధాన్యం సేకరణను దృష్టిలో ఉంచుకుని జిల్లాలలో అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు.శుక్రవారం పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వానాకాలం ధాన్యం కొనుగోలుపై అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారులు, జిల్లా మేనేజర్లలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ధాన్యం సేకరణకు సంబంధించిన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు.రాబోయే ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, మౌలిక వసతులు కల్పన, ధాన్యం నిల్వ, రవాణా, మిల్లర్లతో సమన్వయం, ఆన్‌లైన్ డేటా నమోదు తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అదేవిధంగా గత సీజన్లలో ఈ వేలం ద్వారా ధాన్యం విక్రయాలు, పెండింగ్ చెల్లింపులు, రికవరీలు, సీఎంఆర్ రికవరీలపై జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న రికవరీలు, సీఎంఆర్ రికవరీలను వేగవంతం చేసి రావాల్సిన బకాయిలను నిర్ణీత గడువులోగా రికవరీ చేయాలని ఆదేశించారు.జిల్లాల వారీగా ధాన్యం సేకరణ ఏర్పాట్లు, రికవరీలు, పెండింగ్ అంశాల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, సమస్యలను వెంటనే పరిష్కరించేలా క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియ పారదర్శకంగా, సమర్థవంతంగానిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశానికి ఐడిఓసి కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

# దామరకుంటలో వీబీజీ రాంజీ పథకం కింద ఫాం పాండ్ భూమి పూజ

## గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్



**మర్కూక్ ఆగస్టు 21(మీడియా టూ డే)**

సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం దామరకుంట గ్రామంలో గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ ఆధ్వర్యంలో వీబీజీ రాంజీ పథకం కింద ఫాం పాండ్ నిర్మాణానికి గురువారం రోజున నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన బోళ్ల లక్ష్మయ్య,బోళ్ల శ్యాం భూమిలో 12/12 సైజుతో సుమారు రూ.78,000 లేబర్ ఖర్చుతో ఈ ఫాం పాండ్ మంజూరైనట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం దీని నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పత్తి నర్సింహులు యాదవ్, ఉప సర్పంచ్ దేవి విజయ రమేష్, వార్డు సభ్యులు రాజబోయిన రమేష్, వనం శ్రీశైలం, బక్కల సంజీవ, ఫీల్డ్ అసిస్టెంట్ మాదర్ మల్లేష్, పత్తి భాను, బోళ్ల రామచంద్రం, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 31న జరుగు చలో ఇందిరా పార్క్ను జయప్రదం చేయండి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు : ఎండి జహంగీర్




**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 21**

ఆగస్టు 31న జరుగు చలో ఇందిరాపార్క్ మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.జహంగీర్ ప్రజలను కోరారు. శుక్రవారం రోజు మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో జరిగిన సిపిఎం జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టుల నిధుల సాధన కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక రకాల పోరాటాలు నిర్వహించామని ప్రభుత్వం నిధుల విడుదల విషయంలో చేస్తున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఆగస్టు 29,30, 31 తేదీల్లో భువనగిరి నుండి ఇందిరాపార్క్ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా 31 వ తేదీన చలో ఇందిరా పార్క్ మహాధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆయన తెలిపారుహ ఈ మహా ధర్నాకు ప్రజలు, రైతులు స్వచ్ఛందంగా కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు కరువు ప్రాంతంగా ఉన్న జిల్లాలోని సగభాగానికి సాగునీరు అందించే బునాది గాని కాలువ ప్రారంభమై దశాబ్దాలు గడుస్తున్న పాలకులు మారారే తప్ప ప్రజలకు రైతులకు మీరు అందలేకపోయిందని మొద్దు నిద్రలో ఉన్న పాలకుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక రకాల పోరాటాలను నిర్వహించడం ద్వారా నిధులను విడుదల చేస్తున్నట్టు ప్రకటించాలని కానీ అది ప్రకటనలకే పరిమితమైందని నిధులను విడుదల చేసి పనులను పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. అందుకే మొద్దు నిద్రలో ఉన్న పాలకుల మత్తును తొలగించేందుకు సిపిఎం ఆధ్వర్యంలో భువనగిరి అంబేద్కర్ చౌరస్తా నుండి హైదరాబాద్ ఇందిరా పార్క్ వరకు మూడు రోజులపాటు వందలాదిమందితో పాదయాత్ర నిర్వహించి ఆగస్టు 31వ తేదీన ఇందిరాపార్క్ దగ్గర మహా ధర్నాను నిర్వహిస్తున్నామని ఈ ధర్నాలు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి,మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, మండల కార్యదర్శివర్గ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి, శాఖ సహాయ కార్యదర్శి వేముల నాగరాజు, సీనియర్ నాయకులు దొడ్డి బిక్షపతి, వరికుప్పల యాదయ్య, వడ్డేమాన్ వెంకటయ్య, కొమ్మిడి సత్తిరెడ్డి, యాదయ్య, ఈర్ల రమేష్, వడ్డమాని రవి, వరికుప్పల బాబు, వడ్డెమాని మధు, సందెల లింగస్వామి, శ్రీశైలం, వెంకటేశం, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండ మండల తహసిల్దార్ ను ఘనంగా సన్మానించిన

## ఆర్యవైశ్య నాయకులు కౌన్సిలర్ పాపిశెట్టి రాము

**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 21**




స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలకు గాను అవార్డు అందుకున్న వెల్దండ మండల తహసీల్దార్ కార్తీక్ కుమార్ ని ప్రముఖ సంఘ సేవకులు ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ పాపిశెట్టి రామన్న రామన్న మిత్ర మండలి సభ్యులు శ్రీను నాయక్ ప్రజాప్రతినిధులు శుక్రవారం నాడు ఘనంగా సన్మానించారు.తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనకు శాలువా కప్పి,పూలమాల వేసి అభినందనలు తెలిపారు.ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందించడంలో,మండల అభివృద్ధిలో ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు ఈ సందర్భంగా తహసీల్దార్ కార్తీక్ కుమార్ మాట్లాడుతూ తనకు వచ్చిన అవార్డు తన ఒక్కడిది కాదని,సిబ్బంది అందరి సహకారంతోనే సాధ్యమైందని తెలిపారు.భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు,అధికారులు పాల్గొన్నారు

## సర్--2026లో ప్రతి అర్హత గల ఓటరు పేరు

# తుది జాబితాలో కొనసాగించడమే లక్ష్యం

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ -అనామలీస్, నో మ్యాపింగ్ కేసులకు వెంటనే నోటీసులు జారీ చేయాలి**

**ఓటర్లకు 11 రకాల ధృవపత్రాలపై అవగాహన కల్పించి అవసరమైన ఆధారాలు సేకరించాలి**

**సర్ పై క్షేత్రస్థాయిలో పూర్తి అవగాహనతో అధికారులు, సిబ్బంది పనిచేయాలి**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : సర్--2026 ప్రక్రియలో ప్రతి అర్హత గల ఓటరు పేరును తుది జాబితాలో కొనసాగించడమే లక్ష్యంగా అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.సర్--2026పై ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లతో జిల్లా కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ...గత మూడు నెలలుగా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమష్టిగా కృషి చేయడం వల్ల ఖమ్మం జిల్లాలో అనామలీస్, నో మ్యాపింగ్ కేసులు చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు. ఇతర జిల్లాల్లో ఒక్కో నియోజకవర్గంలో సగటున 50 వేల వరకు అనామలీస్, నో మ్యాపింగ్ ఓట్లు నమోదైనప్పటికీ, ఖమ్మం జిల్లా ప్రస్తుతం కొంత సౌకర్యవంతమైన స్థితిలో ఉందని తెలిపారు.ప్రస్తుతం రెండు ప్రధాన అంశాలపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. మొదటిది అనామలీస్, నో మ్యాపింగ్ కేసులకు నోటీసులు జారీ చేయడం, రెండవది వచ్చే రెండు నెలల్లో క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరించి, పరిష్కరించడం అని తెలిపారు. సర్ ప్రక్రియపై ప్రతి అధికారి, సిబ్బందికి క్షేత్ర స్థాయిలో పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్కు సంబంధించి గుర్తించిన వివిధ రకాల అనామలీస్పై ప్రత్యేక అబ్స్ట్రాక్ట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. పేర్లలో వ్యత్యాసాలు,తండ్రి--కొడుకుల వయస్సు మధ్య 15 సంవత్సరాల కంటే తక్కువ వ్యత్యాసం, తాత--మనవడి వయస్సు మధ్య 40 సంవత్సరాల కంటే తక్కువ వ్యత్యాసం, ఒకే ఓటరుకు ఆరు కంటే ఎక్కువ ఓట్లు మ్యాప్ కావడం, తదితర కారణాలతో అనామలీస్ ఏర్పడ్డాయని తెలిపారు.పేరు మార్పు, పేర్లలో వ్యత్యాసాలకు సంబంధించిన అనామలీస్ పరిష్కారంపై ఓటర్ల నుంచి పేరు మార్పుకు గల కారణాన్ని వివరిస్తూ డిక్లరేషన్ తీసుకోవాలని సూచించారు. సంబంధిత ఆధారాలను పరిశీలించి కేసులను పరిష్కరించాలని తెలిపారు.ప్రతి నోటీసులో విచారణ తేదీ, విచారణ జరిగే ప్రదేశం, సమయం స్పష్టంగా పేర్కొనాలని కలెక్టర్ ఆదేశించారు. నోటీసు అందజేసిన ప్రతి విషయాన్ని బీఎల్ఓ యాప్లో ఫోటోతో సహా నమోదు చేయాలని తెలిపారు. నోటీసు జారీ చేసిన తేదీకి, విచారణ తేదీకి మధ్య కనీసం ఏడు రోజుల వ్యవధి ఉండాలని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలతో పాటు ఓటర్లు సమర్పించిన ఆధారాలను కూడా యాప్లో అప్లోడ్ చేయాలని సూచించారు.పేరు వ్యత్యాసాల కేసులకు ముందుగానే విచారణ తేదీలను నిర్ణయించి,నోటీసులు జారీ చేసే సమయంలోనే వాటిని పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 27 నుంచి విచారణలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.మిగిలిన అనామలీస్, నో మ్యాపింగ్ కేసులకు నోటీసులు జారీ చేసే సమయంలో ఓటర్ల వద్ద 11 రకాల ధృవపత్రాల్లో ఏవైనా ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించి వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంబంధిత ధృవ పత్రాలు లేని అర్హులైన ఓటర్లకు కుల ధృవ పత్రం జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కుల ధృవపత్రం కోసం ప్రత్యేక దరఖాస్తు నమూనా రూపొందించామని, ధృవపత్రాలు లేని ఓటర్లతో ఆ దరఖాస్తును పూర్తి చేయించి, కుల ధృవపత్రం జారీకి అవసరమైన అన్ని పత్రాలను సేకరించాలని సూచించారు. ఓటర్లకు 11 రకాల ధృవ పత్రాలపై పూర్తి అవగాహన కల్పించాలని, అవసరమైన ఆధారాలను సమర్పించేలా వారిని చైతన్యపరచాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అర్హత గల ఓటరు ఓటును పునరుద్ధరించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. పేరు మార్పు సంబంధిత అనామలీస్కు శనివారం నుంచే నోటీసుల తయారీ ప్రారంభించాలని, సోమవారం నుంచి ఇతర ఓటర్లకు కూడా నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.సర్ ప్రక్రియలో సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, బీఎల్ఏలను భాగస్వాములను చేసి నోటీసులు, విచారణ ప్రక్రియపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి అర్హమైన ఓటరు పేరును తుది జాబితాలో ఉండేలా వారి సహకారం తీసుకోవాలని అన్నారు. విచారణ తేదీని ఒకసారి మాత్రమే వాయిదా వేసే అవకాశం ఉంటుందని, ఓటరు విచారణకు హాజరై అవసరమైన ఆధారాలు సమర్పించకపోతే తుది ఓటర్ల జాబితా నుంచి ఆ ఓటు తొలగిపోయే అవకాశం ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.విచారణల నిర్వహణకు అవసరమైన అధికారులను నియమించాలని సూచించారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపి ఎన్నికల సంఘం అనుమతులు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సెక్టార్ అధికారులను గుర్తించి విచారణ ప్రక్రియలో వారి సేవలను సమర్థవంతంగా వినియోగించు కోవాలని తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం, పారదర్శకంగా నిర్వహిస్తూ అర్హులైన ప్రతి ఓటరు పేరు తుదిజాబితాలో ఉండేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్డీసీ సదానందం, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటీ అన్సారీ, ఏఈఆర్ఓలు, మునిసిపల్ కమిషనర్లు, బిఎల్ఓ సూపర్వైజర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవదుల నీటిని ఏజెన్సీ మండలాలకు అందించాలి

## బీజేపీ కిసాన్ మోర్చా



**ములుగు, ఆగస్టు 21: మీడియా టుడే** దేవదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుంచి ఏజెన్సీ ప్రాంతంలోని ఏటూరు నాగారం, మంగపేట, తాడ్వాయి, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండలాల రైతులకు సాగు, తాగునీరు అందించేందుకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా. జాడి రామరాజు నేత అన్నారు.శుక్రవారం రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బస్వాపురం లక్ష్మీనర్సయ్యను కలిసి ఏజెన్సీ ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న నీటి సమస్యలను వివరించినట్లు తెలిపారు. దేవదుల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఇతర ప్రాంతాలకు నీటిని తరలిస్తున్నప్పటికీ, ప్రాజెక్టు పరిధిలోని ఏజెన్సీ మండలాల రైతులకు సాగునీరు అందకపోవడం బాధాకరమన్నారు. ఏటూరునాగారం, మంగపేట, తాడ్వాయి, కన్నాయిగూడెం మండలాల్లో సుమారు 75 వేల మంది సన్నకారు, చిన్నకారు రైతులు ఉన్నారని, సుమారు 1.90 లక్షల ఎకరాల సాగుభూమి ఉన్నప్పటికీ నీటి వసతి లేక కేవలం 80 వేల ఎకరాల్లోనే సాగు జరుగుతోందన్నారు. మిగిలిన సుమారు 1.10 లక్షల ఎకరాలు బీడుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.సాగునీరు, తాగునీటి సమస్య కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉపాధి కోసం వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. ఏజెన్సీ ప్రాంత రైతులకు దేవదుల నీటిని అందించే వరకు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు.బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రణాళికాబద్ధంగా ఉద్యమాలు చేపట్టి, ఆరు ఏజెన్సీ మండలాలకు దేవదుల నీరు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని రామరాజు నేత తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి కిసాన్ మోర్చా నిరంతరం ప్రజల పక్షాన స్పందిస్తుందని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కమిటీని ప్రకటించినట్లు తెలిపారు. జిల్లా కమిటీలో ముగ్గురు ఉపాధ్యక్షులు, ఇద్దరు ప్రధాన కార్యదర్శులు, నలుగురు కార్యదర్శులు, ఒక కార్యాలయ కార్యదర్శి, ఒక కోశాధికారి, మీడియా కన్వీనర్, కో-కన్వీనర్, సోషల్ మీడియా కన్వీనర్, కో-కన్వీనర్లను నియమించినట్లు వెల్లడించారు. పార్టీ బలోపేతంలో భాగంగా ప్రతి మండలంలో సామాజిక వర్గాల వారీగా కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.రైతుల సమస్యలు, సాగునీరు, తాగునీరు, వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలపై బీజేపీ కిసాన్ మోర్చా నిరంతరం పోరాడుతుందని జిల్లా అధ్యక్షులు డా. జాడి రామరాజు నేత అన్నారు.

# 23 ఏళ్లుగా పూర్తికాని ధర్మారెడ్డిపల్లి కాలువను పూర్తి చేసి సాగునీరు అందించాలి

**గుంతలమయమైన ఆర్ఎంబీ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి**

**అర్హులైన పేదలందరికీ పింఛన్లు మంజూరు చేయాలి**



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, ఆగస్టు 21:రామన్నపేట,ప్రతినిధి**

రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కొమ్మాయిగూడెం సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా సీపీఎం సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి జల్లెల పెంటయ్య మాట్లాడుతూ, ధర్మారెడ్డిపల్లి కాలువ నిర్మాణం ప్రారంభమై 23 సంవత్సరాలు గడిచినా నేటికీ పూర్తికాకపోవడం దారుణమన్నారు. కాలువను వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని భూములు పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాలువ పూర్తయితే ఈ ప్రాంతంలోని అనేక మంది రైతులకు సాగునీటి సౌకర్యం కలుగుతుందని వెంటనే బడ్జెట్ కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. రామన్నపేట--కొమ్మాయిగూడెం మీదుగా పెద్దకాపర్తి వరకు ఆర్ఎంబీ రోడ్డు అనేక సంవత్సరాలుగా గుంతలమయంగా మారి కాళ్లు చేతులు విరిగి ప్రాణాలు పోయినా అధికారులు ప్రభుత్వం పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అధ్వాన్న స్థితిగా ఉన్న రోడ్డును వెంటనే నూతనంగా ఏర్పాటు చేయాలని అన్నారు.గ్రామంలో అనేక మంది అర్హులైన పేదలు ఉన్నప్పటికీ సంవత్సరాలు దాటుతున్ననేటికీ పింఛన్లు అందడం లేదన్నారు.అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వశీ,పింఛన్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళన కొనసాగిస్తామని అన్నారు.కొమ్మాయిగూడెం నుండి వెలిమినేడు.సిరిపురం గ్రామాలకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్,పార్టీ మండల నాయకులు కూరెళ్ళ నరసింహ చారి,కందుల హనుమంతు,కల్లూరు నాగేష్, బావండ్ల పల్లి బాలరాజ్,ఆవనగంటి నాగేష్,మేడి ముకుందం, మునుకుంట్ల లేనిన్,పల్లె సత్యం, దీక్షలో కూర్చున్న నాయకులు,శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు,ఎర్ర రవీందర్,ఎర్ర కాటమయ్య,అంతటి సత్తయ్య,అంతటి నరసింహ,శానగొండ రాము,సాగర్ల శేఖర్, గుణగంటి,మల్లేష్,జల్లెల మల్లేశం,ఆకిటి మల్లేశం, ఆకిటి శ్రీను,కడప చరణ్, బాణాల నవీన్ రెడ్డి,గోలి ఉత్తేజ్,కొండగడప నవీన్, జల్లెల శివకుమార్, బోయపల్లి శంకర్, పొట్లచెరువు శంకరయ్య, మాజీ సర్పంచ్ జల్లెల లక్ష్మమ్మ,ఎర్ర సుమలత, ఎర్ర అలివేలు,బాత్క ఐలమ్మ,బాత్క మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లిలో భక్తిశ్రద్ధలతో శ్రావణ వరలక్ష్మీ వ్రతాలు

## శ్రీ గుండాలమ్మ తల్లి ఆలయంలో మహిళా భక్తుల ప్రత్యేక పూజలు

**?గరిడేపల్లి, ఆగస్టు 21 (మీడియా టుడే):**

శ్రావణ మాస రెండవ శుక్రవారాన్ని పురస్కరించుకుని గరిడేపల్లి మండల కేంద్రంలోని శ్రీ గుండాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో మహిళా భక్తులు వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ?ఉదయం నుంచే ఆలయానికి చేరుకున్న మహిళలు అమ్మవారిని దర్శించుకుని, విశేష అలంకారాలతో పూజలు నిర్వహించారు. వరలక్ష్మీ దేవి అనుగ్రహం కోసం వేద మంత్రోచ్ఛారణల నడుమ నోములు నోచుకుని, ఒకరికొకరు వాయనాలు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం అమ్మవారి నామస్మరణతో, భక్తి పారవశ్యంతో నిండిపోయింది.?ఇంటింటా లక్ష్మీదేవి కటాక్షం కలగాలని, కుటుంబ సభ్యులందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ మహిళలు భక్తి శ్రద్ధలతో ఈ వ్రతాన్ని ఆచరించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మండలవ్యాప్తంగా వివిధ గ్రామాల్లో కూడా శ్రావణ వరలక్ష్మీ వ్రత వేడుకలు కోలాహలంగా సాగాయి.



# జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ధనావత్ మోహన్ బాబు



**మీడియా టుడే,ఆగస్టు21/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:** యాదాద్రి భువనగిరి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి డిస్ట్రిక్ట్ విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నియమితులైన యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మరియు రుస్తాపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు ధనావత్ మోహన్ బాబు నాయక్ ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్ట రేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

## తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించడమే లక్ష్యంగా జరుగుతున్న ప్రత్యేక ఓటరు సవరణకు రాజకీయ పార్టీల సహకారం అవసరం

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి మీడియా టుడే ఆగస్టు 21**: పారదర్శకమైన మరియు తప్పులులేని ఓటర్ల జాబితా రూపొందించడమే లక్ష్యంగా జరుగుతున్న ప్రత్యేక ఓటరు సవరణకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మతెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో ప్రత్యేక ఓటరు సవరణతో భాగంగా జరుగుతున్న మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలిస్ ఓటర్లుకు నోటీసులు జారీ అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ, ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరు పేరుజాబితాలోఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ సర్ ప్రక్రియ పురోగతి, అనామలిస్, అన్‌మ్యాప్ ఓటర్లకు నోటీసుల జారీ, పరిష్కార ప్రక్రియ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ 17న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాప్రచురించామని, ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్స్,అభ్యంతరాలు స్వీకరిస్తామని తెలిపారు. జిల్లాలో 11,739 మంది అన్‌మ్యాప్ ఓటర్లు, 20,685 మంది అనామలీస్ ఉన్న ఓటర్లు ఉన్నారని, మొత్తం 32,424 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయాల్సి ఉందని వెల్లడించారు. సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు ద్వారా నోటీసులు జారీ చేసి, వారం రోజుల్లో నిర్వహించే విచారణకు హాజరు కావాలని తెలిపారు. అవసరమైన ఆధారాలను పరిశీలిస్తూ అక్టోబర్ 15 నాటికి ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. నోటీసుల జారీ, విచారణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రతి మండలంలో ఎంపిడిఓలను, భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్‌ను అదనపు ఏఈఆర్‌ఓలుగా నియమించి అవసరమైన శిక్షణ అందించినట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత తేదీల్లో విచారణకు హాజరై తమ జనన తేదీ, నివాసం తదితర వివరాలను ధృవీకరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన ఆధారాలను సమర్పించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. పాస్‌పోర్ట్, జనన ధృవీకరణ పత్రం, విద్యార్హత ధృవపత్రాలు, ఆధార్‌తో పాటు ఎన్నికల సంఘం సూచించిన ఇతర పత్రాలను అవసరాన్ని బట్టి సమర్పించవచ్చని తెలిపారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ సూపర్‌వైజర్లు సమన్వయంతో పనిచేసి సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నవీన్ రెడ్డి, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి,భూపాలపల్లి తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, ఎన్నికల సెక్షన్ డిటి అబ్బాస్, సిబ్బంది నవీన్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు పేరుతో మహిళపై అత్యచారం

**మీడియా టుడే, ఆగస్టు21/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయిగూడెం గ్రామానికి చెందిన మహిళకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని చెప్పి ఆ మహిళకు ఆశ చూపించి, ఇందిరమ్మ ఇల్లు లిస్ట్ లో మీ పేరు వచ్చింది అని చెప్పి ఆ తర్వాత సిమెంట్ బస్తాలు ఇప్పిస్తాని చెప్పి గ్రామ శాఖ అధ్యక్షుడు మాజీ శంకర్ రెడ్డి ఆ మహిళపై పలు మార్లు అత్యాచారం చేసాడు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టవద్దు అని గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో పంచాయతీ పెట్టి అర ఎకరం భూమి ఇస్తానని చెప్పాడు. ఆ మహిళను ఆమె భర్తను పలు మార్లు భయభ్రాంతులకు గురి చేశాడు.ఈ విషయంపై శుక్రవారం రోజున స్థానిక పోలీస్ స్టేషన్ లో బాధితురాలు ఆమె భర్త ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తామని ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

**అధికార మహంతో ఏదైనా చేయొచ్చా**

కాంగ్రెస్ పార్టీ అధికారంలో అధికార పార్టీకి సంబంధించిన నాయకులు అధికారం వుంది అని ఏదైనా చేయొచ్చు అని మహిళ సంఘాల లీడర్లు అంటున్నారు. చాలా రోజుల నుంచి పుల్లాయిగూడెం గ్రామంలో చాలా మంది మహిళలకు మీకు ఇందిరమ్మ ఇల్లు వచ్చిందని ఆశ చూపుతున్నాడని అన్నారు.

## కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు హెల్త్ కార్డుల పంపిణీ




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 21 :** కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులకు తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా మంజూరైన హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ శుక్రవారం జిల్లా కోర్టు ఆవరణలో పంపిణీ కార్యక్రమం జరిపారు. రెండు లక్షల రూపాయల విలువ ప్రమాద బీమా న్యాయవాది తో సహ నలుగురు కుటుంబ సభ్యులకు అందనుంది. ఈ హెల్త్ కార్డుల పంపిణీలోభాగంగా మొదటి కార్డు ను మాజీ ఎమ్మెల్యే, న్యాయవాది ఆరెపల్లి మోహన్ కు గడ్డం లక్ష్మణ్ అందించి ప్రారంభించగా,అనంతరం 629 మంది న్యాయవాదులకు ఈ హెల్త్ కార్డులను పంపిణీ గావించారు. ఇప్పటికే న్యాయవాది మృతి కి బార్ అసోసియేషన్ పక్షాన 25 వేల రూపాయలు అంత్యక్రియలకు అందిస్తుండగా,బార్ కౌన్సిల్ 10 లక్షల రూపాయలు డెత్ బెనిఫిట్స్ గా అందిస్తున్నది.

# నూతన ఎస్సై రమేష్ బాబుకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకుల శుభాకాంక్షలు



**మీడియా టుడే( మహబూబాబాద్ జిల్లా ఆగస్ట 21)** మహబూబాబాద్ జిల్లా గూడూరు పోలీస్ స్టేషన్లో నూతనంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్. రమేష్ బాబును టీయూడబ్ల్యూజే (ఐజేయూ) గూడూరు మండల నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ బాబుకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖతో కలిసి సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు జర్నలిస్టులు తమ వంతు సహకారం అందిస్తారని నాయకులు తెలిపారు. ప్రజాక్షేత్రంలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, మీడియా విధులకు సంబంధించిన అంశాలు, పోలీస్--మీడియా పరస్పర సహకారంపై ఎస్సైతో చర్చించారు.ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు మీడియా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. పోలీస్ శాఖ, మీడియా సమన్వయంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) గూడూరు మండల అధ్యక్షులు గుర్రపు యాకాంబ్రం, జిల్లా ఉపాధ్యక్షులు ముక్కవరం సత్యనారాయణ, కోటే పాపయ్య, మండల నాయకులు బూరుగు నవనీత్ కుమార్, భీమగాని యాదగిరి, మంతాపురం యాకయ్య, ఎల్లంకి వెంకటేష్, భూక్యా మోహన్, అరకాల రాజేందర్, పానుగంటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తానూర్ మండల పంచాయతీ కార్యదర్శుల యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఏన్నిక



తానూర్, ఆగస్టు 21(): తానూర్ మండల పంచాయతీ కార్యదర్శుల యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ ప్రతినిధులు సమావేశమై నూతన అధ్యక్షుడిగా జాదవ్ గోపినాథ్, గౌరవ అధ్యక్షుడిగా నానా రవికాంత్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా మొహమ్మద్ షఫీ, ఉపాధ్యక్షులుగా తిరుపతి రెడ్డి, కరుణ పవార్, కోశాధికారిగా భరత్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా జాదవ్ జీవన్లను ఎన్నుకున్నారు. పంచాయతీ కార్యదర్శుల హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) శ్రీధర్, ఎంపీఓ ప్రత్యేకంగా అభినందించారు.

## బోంద్రేట్ ప్రకృతి వనంలో 1,000 మొక్కల పెంపకం



**తానూర్,ఆగస్టు 21():** మండలంలోని బోంద్రేట్ గ్రామంలో ఉన్న ప్రకృతి వనంలో 1,000 మొక్కలు నాటినట్లు గ్రామ సర్పంచ్ రవీందర్ పటేల్ సింధే తెలిపారు.గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.?ప్రతి ఒక్కరూ నాటిన మొక్కలను సంరక్షించి, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణాన్ని అందించాలని గ్రామస్తులను ప్రజాప్రతినిధులు కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బత్తె శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శి తిరుపతిరెడ్డితో పాటు వార్డు సభ్యులు అశ్విని యోగేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కట్టడిలో ప్రతిభ

### సీఐ చక్కెర వెంకటేశ్వర్లుకు గుడ్ వర్క్ రివార్డు




**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ ఆగస్టు 21:** డ్రగ్స్ నియంత్రణ, అక్రమ రవాణా నిరోధంలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన మెత్తూరు పోలీస్‌స్టేషన్ సీఐ వెంకటేశ్వర్లుకు ఉన్నతాధికారుల నుంచి గుడ్ వర్క్ రివార్డు లభించింది. డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టడంలో ఆయన చూపిన చొరవ, అంకితభావం, సమర్థవంతమైన విధానాన్ని గుర్తించిన హైదరాబాద్ యాంటీ డ్రగ్స్ విభాగం అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.డ్రగ్స్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతూ, నిందితుల కదలికలను పసిగట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో సీఐ వెంకటేశ్వర్లు కీలకంగా వ్యవహరించినట్లు అధికారులు ప్రశంసించారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పాటు మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రాధాన్యత ఇస్తూ చేపట్టిన చర్యలకు గుర్తింపుగా ఈ రివార్డును అందజేశారు.హైదరాబాద్ యాంటీ డ్రగ్స్ విభాగం ఇన్‌చార్జి అడిషనల్ డీజీపీ సందీప్ శాండిల్య చేతుల మీదుగా సీఐ వెంకటేశ్వర్లుకు గుడ్ వర్క్ రివార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పనితీరును ఉన్నతాధికారులు అభినందిస్తూ మరింత సమర్థవంతంగా విధులునిర్వహించాల సూచించారు.పెద్దమారూర్ గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు పోలీసు శాఖలో అంకితభావంతో విధులు నిర్వహిస్తూ స్వగ్రామానికి మంచి పేరుతీసుకువస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. సీఐగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి శాంతిభద్రతల పరిరక్షణతో పాటు డ్రగ్స్ నియంత్రణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న ఆయనకు గుడ్ వర్క్ రివార్డు రావడం పట్ల పెద్దమారూర్ గ్రామస్తులు, పోలీసు అధికారులు, సహచరులు హర్షం వ్యక్తం చేశారు. సీఐ వెంకటేశ్వర్లును పలువురు అభినందించారు.

# చిన్నంబావి మండల కేంద్రంలో రూపారెడ్డి హత్యను ఖండిస్తూ ఉపాధ్యాయుల ర్యాలీ

**ఉపాధ్యాయులపై దాడులను అరికట్టాలి**

**నిందితులను కఠినంగా శిక్షించాలని తహసీల్దార్‌కు వినతి**






**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ ఆగస్టు 21** నాగార్జున గ్రూప్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి రూపారెడ్డి దారుణ హత్యను ఖండిస్తూ చిన్నంబావి మండలంలోని ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు శుక్రవారం నిరసన ర్యాలీ చేపట్టారు. పలు ప్రైవేట్ విద్యాసంస్థలు పాక్షికంగా బంద్ పాటించగా, ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.చిన్నంబావి ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ నిర్వహించిన ఉపాధ్యాయులు.. "ఉపాధ్యాయులపై దాడులను అరికట్టాలి.. రూపారెడ్డి హత్యకు కారకులను కఠినంగా శిక్షించాలి" అంటూ నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని కొద్దిసేపు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వివేకానంద హైస్కూల్ ప్రిన్సిపాల్ లింగస్వామి మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యాబుద్ధులు, క్రమశిక్షణ నేర్పే ఉపాధ్యాయులపై దాడులు చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. గతంలో "మాతృదేవోభవ.. పితృదేవోభవ.. ఆచార్యదేవోభవ" అంటూ గురువులను గౌరవించే సంప్రదాయం ఉండేదని గుర్తుచేశారు. ప్రస్తుతం కొందరు విద్యార్థులు తల్లిదండ్రుల అతిగారాబంతో చెడు అలవాట్లకు బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను నిత్యం గమనిస్తూ, ఇంటి నుంచే క్రమశిక్షణను అలవర్చాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టేందుకు ఉపాధ్యాయులకు తగిన స్వేచ్ఛ కల్పించాలని కోరారు. ఉపాధ్యాయుల ఆత్మగౌరవానికి భంగం కలిగించే ఘటనలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని డిమాండ్ చేశారు.రూపారెడ్డి హత్యపై సమగ్ర విచారణ జరిపి నిందితులకు కఠిన శిక్ష విధించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు కోరారు.ఈ కార్యక్రమంలో అలెగ్జాండర్, రాజ్‌కుమార్, హుస్సేన్, శశికళ, హబీబా, శ్రీకాంత్, సురేష్, రవీందర్, ఆంజనేయులు, మల్లికార్జున్, జునైద్ పాషా, పద్మ, సుజాత, శివలీల, సమ్మద్, నీలోఫర్, యమున తదితరులు, పలువురు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ రూపా రెడ్డి కి మద్దతుగా ప్రైవేటు స్కూల్ ఉపాధ్యాయులు



**కోస్గి మీడియా టుడే ఆగస్టు 21:** నల్గొండ జిల్లా మల్లేపల్లిలో ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్ రూపా రెడ్డి హత్యను ఖండిస్తూ కోస్గిలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. రామాలయం నుంచి శివాజీ చౌరస్తా వరకు సాగిన ఈ ర్యాలీ అనంతరం, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉపాధ్యాయుల రక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక ఎంఈఓ శంకర్ నాయక్, సీఐ సైదులుకు వినతిపత్రం అందజేశారు.

## వైభవంగా చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం



**మీడియా టుడే ( నల్లగొండ జిల్లా బ్యూరో ) అడవిదేవులపల్లి, ఆగస్టు 21** నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి గ్రామ శివారులోని కృష్ణా నది పరివాహక ప్రాంతం లో గల బౌద్ధమ దేవాలయాల సముదాయంలో ఈ నెల 24న సోమవారం శ్రీ శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి రఘురామయ్య శర్మ తెలిపారు. శ్రావణ శుద్ధ ద్వాదశి సందర్భంగా ఉదయం 10 గంటలకు స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు. కళ్యాణంలో పీటలపై కూర్చోవాలనుకునే భక్తులు పసుపు, కుంకుమ, గంధం, తమలపాకులు, వక్కలు, ఎండు కొబ్బరి, జాకెట్ ముక్క, అరటిపండ్లు, కొబ్బరికాయ, తలంబ్రాల బియ్యం, హారతి కర్పూరం, దీపారాధన నూనె, గ్లాసులు, ప్లేట్లు, విడిపూలు, చిల్లర నాణేలు, పూలమాలలు, స్వామివారికి, అమ్మవారికి వస్త్రాలు తదితర పూజా సామగ్రిని తీసుకురావాలని తెలిపారు. పూజా సామగ్రితో వచ్చిన భక్తులకు కళ్యాణ వేదికలో పీటలపై కూర్చునే అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు.మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు ధనరూపేణా లేదా వస్తురూపేణా సహకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ మేరకు చెన్నకేశవ స్వామివారి సేవకుడు పసుపులేటి అంజయ్య మాట్లాడుతూ, భక్తులందరూ కుటుంబ సమేతంగా హాజరై స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దరఖాస్తు ఆహ్వానం

**- జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ వేణుగోపాల్**



**మహబూబ్‌నగర్. ఆగస్టు21(మీడియా టుడే):-** మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న పీడీ, పి ఈటి అభ్యర్థులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దరఖాస్తు జిల్లాలో గల ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ మరియు ప్రభుత్వం, ప్రైవేట్ ఎయిడెడ్, కేజీబీవీ, గురుకుల, ఆదర్శ పాఠశాల, వివిధ పాఠశాలలకు సంబంధించి ఉపాధ్యాయ అభ్యర్థుల నుంచి దరఖాస్తు ఈ నెల 27వ తేదీ వరకు చేసుకోవచ్చునని వారు పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని వారు సూచించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ ఐదు రోజుల జైలు శిక్ష

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 21 :**



ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన ఇద్దరిని కోర్టులో హాజరు పరచగా ఐదు రోజుల సాధారణ జైలు శిక్ష సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గట్టు గంగాధర్ విధించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మోటార్ వెహికల్ నూతన చట్ట ప్రకారం భారీగా జరిమానా జైలుశిక్షలు కూడా పెంచిందని అన్నారు. ఆర్మూర్ పట్టణం నందు దుకాణ యజమానుదారులు తమ యొక్క దుకాణాలను నిర్మిత సమయంలోపు మూసివేయాలని ఆదేశించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను వాహనాలు నడుపుటకు ఇవ్వకూడదని తెలిపారు.

## సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు మామిడి రాజును , ప్యాక్స్ డైరెక్టర్ ఒగ్గు రమేష్ ను సన్మానించిన గౌడ సంఘం

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 21**



ఇల్లంతకుంట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు మామిడి రాజును, ప్యాక్స్ డైరెక్టర్ ఒగ్గు రమేష్ ను, ఇల్లంతకుంట గౌడ సంఘం గౌడసంఘ భవనంలో శుక్రవారం శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గౌడ సంఘ సభ్యులను ఉద్దేశించి మామిడి రాజు మాట్లాడుతూ ఇల్లంతకుంట గ్రామ గౌడ సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఇల్లంతకుంట శ్రీ రేణుక ఎల్లమ్మ వద్ద కమాన్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన గీతా కార్మికులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవలసిందిగా గౌడ సంఘ సభ్యులకు సూచించారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘ అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు అంతటి రమేష్, కోశాధికారి ముంజ భాస్కర్, వార్డు సభ్యుడు అంతటి శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్ గౌడ్ , బండారి రాజు, బండారి దేవయ్య, ముంజ భూపతి, కొయ్యడ లింగయ్య, బండారి సత్తయ్య, వెంకటేశం ,అంతటి సత్యం, అంతటి శ్రీనివాస్, పంజాల రాములు, సతీష్, సల్లూరి సాయి, తదితరులు పాల్గొన్నారు

## తాళ్లగడ్డ ఆశ్రమ పాఠశాల నుంచి ఇళ్లలోకి మురుగు.. నరకప్రాయంగా స్థానికుల జీవనం

**పగిలిన పైపులు, కూలిన గోడ.. పట్టించుకోని వార్డెన్, అధికారులు**

**ఏటూరునాగారంలో తీవ్ర దుర్గంధంతో స్థానికుల ఆవేదన**

ములుగు జిల్లా ఏటూరునాగారం, **ఆగస్టు21(మీడియా టుడే)**



మండల కేంద్రంలోని తాళ్లగడ్డ బాలికల ఆశ్రమ పాఠశాల అధికారుల నిర్లక్ష్యం కారణంగా స్థానికులు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు. పాఠశాలకు సంబంధించిన మురుగునీటి పైపులు పగిలిపోవడంతో పాటు, ఒక వైపు గోడ పూర్తిగా కూలిపోవడంతో మురుగునీరు, వ్యర్థాలు నేరుగా పక్కనే ఉన్న నివాస గృహాల వైపు ముంచెత్తుతున్నాయిదీనివల్ల కాలనీ అంతా తీవ్ర దుర్గంధం వ్యాపించి, నివసించలేని పరిస్థితి ఏర్పడిందని స్థానికుడు కందకట్ల సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు.కూలిన గోడ, పారుతున్న మురుగునీటి వల్ల దోమలు, ఈగలు విపరీతంగా పెరిగిపోయి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఈ సమస్యపై బాలికల ఆశ్రమ పాఠశాల వార్డెన్ లింగయ్యకు అనేకమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, ఆయన ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. వార్డెన్‌తో పాటు ఐటీడీఏ (ఋణూ) ఇంజనీరింగ్ విభాగం, విద్యాశాఖ అధికారుల దృష్టికి కూడా ఈ ఘోర పరిస్థితిని తీసుకెళ్లినా, ఇప్పటివరకు ఎవరూ స్పందించిన దాఖలాలు లేవని స్థానికులు మండిపడుతున్నారు.చిన్నారులు చదువుకునే ఆశ్రమ పాఠశాల పరిసరాలు ఇలా అపరిశుభ్రంగా మారడంపై, ఇళ్లలోకి మురుగు వస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, యుద్ధప్రాతిపదికన కూలిన గోడను నిర్మించి, పగిలిన పైపులకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

## మల్లంపల్లికి మంచినీటి మోక్షం: మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో 9 వేల లీటర్ల ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్ మంజూరు!

**ఆర్డబ్ల్యూఎస్ శాఖ నుండి వేగంగా అనుమతులు.**

**. పరిశీలన పూర్తి చేసిన అధికారులు, సర్పంచ్!**

**మల్లంపల్లి మండల కేంద్రంలోని 3, 4, 9వ వార్డుల**

**ప్రజలకు తీరనున్న దశాబ్దాల తాగునీటి కష్టాలు!**

**నూతనంగా బోరుబావి, మోటారు, పైప్‌లైన్ నిర్మాణానికి తక్షణ చర్యలు!**

**మంత్రి సీతక్క చొరవతో సమస్యకు శాశ్వత పరిష్కారం దక్కడంపై హర్షం వ్యక్తం చేసిన సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావు!**

**జేడి మల్లంపల్లి ఆగస్టు 21,(మీడియా టుడే )**



మల్లంపల్లి మండల కేంద్రంలోని 3, 4, 9వ వార్డుల ప్రజలు ఎదుర్కొంటున్న సుదీర్ఘ తాగునీటి సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభించనుంది. వేసవి కాలంలో తీవ్రరూపం దాల్చుతున్న తాగునీటి కష్టాలను నివారించేందుకు రూ. 9 వేల లీటర్ల సామర్థ్యంతో నూతన ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) శాఖ అధికారిక అనుమతులు మంజూరు చేసింది. స్థానిక శాసనసభ్యురాలు, రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ప్రత్యేక శ్రద్ధ వహించి చొరవ చూపడంతో ఈ ప్రాజెక్టు పనులకు మార్గం వేగంగా సుగమమైంది.ఈ నూతన ట్యాంక్‌కు నిరంతరం నీటిని అందించేందుకు గాను ప్రత్యేకంగా ఒక బోరుబావిని ఏర్పాటు చేయడంతో పాటు, అధిక సామర్థ్యం కలిగిన మోటార్ మరియు పైప్‌లైన్ నెట్‌వర్క్‌ను నిర్మించనున్నారు. బోరు ద్వారా సేకరించిన నీటిని ఓవర్‌హెడ్ ట్యాంక్‌కు తరలించి, అక్కడి నుండి పైప్‌లైన్ ద్వారా 3, 4, 9వ వార్డుల ఇళ్లకు క్రమబద్ధంగా సరఫరా చేయనున్నారు. ప్రాజెక్టు అమలులో భాగంగా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావుతో కలసి మల్లంపల్లి అంగడి కేంద్రం సమీపంలో ట్యాంక్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థల సేకరణ మరియు సాంకేతిక పరిశీలన ప్రక్రియ పూర్తవడంతో తదుపరి నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అధికారులు తగిన చర్యలు ప్రారంభించారు.మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకుని బోరుబావి, ఓవర్‌హెడ్ ట్యాంక్ మంజూరు చేయించడం పట్ల గ్రామీణులు మరియు వార్డు ప్రజలు తీవ్ర సంతోషం వ్యక్తం చేస్తున్నారని సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావు తెలిపారు. ఈ పనులు త్వరితగతిన పూర్తయితే మూడు వార్డుల ప్రజలకు దశాబ్దాలుగా ఉన్న తాగునీటి ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం ముందుండే మంత్రి సీతక్కకు ఈ సందర్భంగా మల్లంపల్లి ప్రజల తరఫున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రభుత్వం భూముల బాగోతంపై సమగ్ర దర్యాప్తు జరపాలి

## పలు సర్వే నంబర్లపై కలెక్టర్‌కు న్యాయవాది వి. రవికృష్ణ ఫిర్యాదు



**అమీన్పూర్,ఆగస్టు 21 (మీడియా టుడే):** అమీన్పూర్ మండలంలోని పలు సర్వే నంబర్లలో ప్రభుత్వ, సీలింగ్ భూముల స్థితి, పాత లేఅవుట్లు, పునఃలేఅవుట్లు, నిర్మాణాలు, రిజిస్ట్రేషన్లు, భారీ స్థాయి విక్రయ కార్యకలాపాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని న్యాయవాది వి. రవికృష్ణ జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి, అమీన్పూర్ తహసీల్దార్, సర్వే-- భూమి రికార్డుల అధికారులు, రిజిస్ట్రేషన్ శాఖ, అమీన్పూర్ మున్సిపాలిటీ, పట్టణాభివృద్ధి సంస్థ, సైబరాబాద్ పోలీసు అధికారులకు ప్రజా ప్రయోజన ఫిర్యాదు సమర్పించినట్లు తెలిపారు.

**2014 హైకోర్టు ఉత్తర్వుల ఆధారంగా పరిశీలన**

2014 ఫిబ్రవరి 21న హైకోర్టు ఇచ్చిన ఉమ్మడి ఉత్తర్వుల్లో అమీన్పూర్ తదితర ప్రాంతాల్లో ప్రైవేట్ పట్టా, ప్రభుత్వ, వివిధ రకాల అసైన్డ్ భూముల ప్రస్తావన ఉందని రవికృష్ణ పేర్కొన్నారు. ప్రతి భూమికి సంబంధించిన అసలు రెవెన్యూ, సర్వే, అసైన్మెంట్, సీలింగ్, ఇనాం, హక్కు ధ్రువపత్రాలు, మ్యుటేషన్ రికార్డులను పరిశీలించి ప్రస్తుత హక్కులు, భూమి వర్గీకరణను నిర్ధారించాలని కోరారు.

**1035, 1036పై పాత హక్కు ధ్రువపత్రాల పరిశీలన**

1035, 1036 సర్వే నంబర్ల భూములకు సంబంధించి 1999లో సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి జారీ చేసినట్లు పేర్కొంటున్న తుది పట్టా ధ్రువపత్రం, హక్కు ధ్రువపత్రం తమ వద్ద ఉందని రవికృష్ణ తెలిపారు. దాని చట్టబద్ధతపై ముందుగానే నిర్ణయం తీసుకోకుండా అసలు ఇనాం, హక్కు ధ్రువపత్రాల దరఖాస్తు, నోటీసులు, విచారణ వివరాలు, భూమి వర్గీకరణ, సీలింగ్ రికార్డులు, మ్యుటేషన్, ప్రీమియం, దరఖాస్తుదారుడి అర్హత తదితర పూర్తి రికార్డులను అధికారులు పరిశీలించాలని కోరారు.

**1042, 1043, 1044పై సీలింగ్ భూముల అంశం**

1042, 1043, 1044 సర్వే నంబర్లకు సంబంధించిన కొన్ని రెవెన్యూ, ఆక్రమణ రికార్డుల్లో సీలింగ్ భూములుగా పేర్కొన్న అంశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో అసలు ప్రభుత్వ రికార్డులను తెప్పించి భూమి వర్గీకరణ, విస్తీర్ణం, ప్రభుత్వంలో విలీనం, ప్రస్తుత స్వాధీనం, నిర్మాణాలు, లేఅవుట్లు, తదుపరి రిజిస్ట్రేషన్లు, భవన నిర్మాణ అనుమతులను సర్వే నంబర్ వారీగా పరిశీలించాలని కోరారు.

**పునఃలేఅవుట్లు.. కోట్ల రూపాయల విక్రయాలపై విచారణ**

సంబంధిత ప్రాంతాల్లో తాజా లేఅవుట్లు, పునఃలేఅవుట్లు, జీ౦1 ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నట్లు సమాచారం ఉందని రవికృష్ణ తెలిపారు. ఒక్కో ఇంటిని సుమారు రూ. 1.50 కోట్ల నుంచి రూ. 2 కోట్ల వరకు విక్రయానికి ఉంచుతున్నట్లు తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు. ఈ అంశాలను అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన, మున్సిపల్ రికార్డులు, రిజిస్ట్రేషన్ వివరాలు, ఇతర ఆధారాల ద్వారా స్వతంత్రంగా ధృవీకరించాలని కోరారు.అనేక ప్లాట్లు, ఇళ్ల ,, ఆస్తి లావాదేవీలు ఉన్నట్లు తేలితే మొత్తం భూమి విస్తీర్ణం, సృష్టించిన ప్లాట్లు, నిర్మించిన ఇళ్లు, జరిగిన విక్రయాలు, పొందిన మొత్తాలు, బిల్డర్లు, అభివృద్ధిదారులు, ఆర్థిక సహాయం అందించినవారు, మధ్యవర్తులు, తుది లబ్ధిదారుల వివరాలను గుర్తించాలని కోరారు.

**ప్రభావశీలుల పాత్రపై స్వతంత్ర దర్యాప్తు**

తనకు అందిన సమాచారం ప్రకారం మాజీ స్థానిక మున్సిపల్ చైర్మన్ కుమారుడు, కొంతమంది బిల్డర్లు, అభివృద్ధిదారులు ఈ కార్యకలాపాలతో సంబంధం కలిగి ఉండవచ్చని సమాచారం ఉందని రవికృష్ణ తెలిపారు. అయితే ఎవరి ప్రమేయాన్నీ నిర్ధారిత వాస్తవంగా తాను ప్రకటించడం లేదని స్పష్టం చేశారు. అధికారిక రెవెన్యూ, రిజిస్ట్రేషన్, ఆర్థిక రికార్డుల ఆధారంగా స్వతంత్ర దర్యాప్తు నిర్వహించి వాస్తవాలను నిర్ధారించాలని కోరారు.

**పోలీసులతో సమగ్ర విచారణ జరపాలి**

అనేక మంది వ్యక్తులు, వరుస ఆస్తి లావాదేవీలు, పునఃలేఅవుట్లు, నిర్మాణాలు, భారీ ఆర్థిక లావాదేవీల అంశం ఉన్నందున సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరారు. అవసరమైతే ఆర్థిక నేరాల దర్యాప్తు విభాగం లేదా ఇతర ప్రత్యేక దర్యాప్తు విభాగాలకు ఆర్థిక అంశాలను అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.బ్యాంకు లావాదేవీలు, విక్రయ సొమ్ము, బిల్డర్లు, కాంట్రాక్టర్లకు చెల్లింపులు, మధ్యవర్తులు, ఆర్థిక సహాయం అందించినవారు, తుది లబ్ధిదారులను గుర్తించాలని కోరారు. దర్యాప్తులో బహుళ వ్యక్తుల నిరంతర కార్యకలాపాలు, పునఃలేఅవుట్లు, భారీ ఆర్థిక లావాదేవీలు నిర్ధారణ అయితే భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 111 కింద వ్యవస్థీకృత నేరానికి సంబంధించిన నిబంధనలు వర్తిస్తాయా అనే అంశాన్ని సాక్ష్యాల ఆధారంగా పరిశీలించాలని పోలీసులను కోరారు.

**అమాయక కొనుగోలుదారులను రక్షించాలి**

భూముల అసలు స్థితి తెలియక కొనుగోలు చేసే ప్రజలు భారీ మొత్తాలు చెల్లించి భవిష్యత్తులో హక్కులు, సర్వే గుర్తింపు, ప్రభుత్వ భూమి వివాదాల్లో చిక్కుకునే ప్రమాదం ఉందని రవికృష్ణ హెచ్చరించారు. భూముల అసలు స్థితి నిర్ధారణ అయ్యే వరకు అనధికారిక పునఃలేఅవుట్లు, నిర్మాణాలు, కొత్త మూడోపక్ష హక్కుల సృష్టిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.సర్వే నంబర్ల వారీగా సంయుక్త క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి, అసలు రెవెన్యూ రికార్డులను పరిశీలించాలని, రిజిస్ట్రేషన్ లావాదేవీలను పూర్తిగా పరిశీలించాలని, భవన నిర్మాణ అనుమతులను ధృవీకరించాలని, ఆర్థిక లావాదేవీలపై దర్యాప్తు చేసి బాధ్యులను గుర్తించాలని ఆయన కోరారు.ప్రభుత్వ భూముల రక్షణతో పాటు ప్రజల డబ్బు, కొనుగోలుదారుల ప్రయోజనాలను కాపాడటం అత్యవసరమని పేర్కొంటూ ఈ అంశాన్ని ప్రజా ప్రయోజనానికి సంబంధించిన అత్యవసర వ్యవహారంగా పరిగణించి చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను న్యాయవాది వి. రవికృష్ణ కోరారు.

## ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు



**నారాయణఖేడ్:** శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని నారాయణఖేడ్ డివిజన్‌లో వరలక్ష్మీ వ్రతాలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. లక్ష్మీదేవి అనుగ్రహం, కుటుంబ సౌభాగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, అనుపమారెడ్డి దంపతులు వరలక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లలితా వైభవం ట్రస్టు వ్యవస్థాపకులు, పురోహితులు మోహన్ జోషి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు

## 22ఏ నిషేధిత భూముల సమస్యను ఈ ప్రజాప్రభుత్వం పరిష్కరిస్తుంది-ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**మీడియా టుడే ఆగస్టు21/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**



హైదరాబాద్ అసెంబ్లీ మీడియా పాయింట్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మీడియా సమావేశంలో మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేరిన భూముల సమస్యపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లాలోని 22ఏ నిషేధిత భూముల సమస్యపై సుమారు నాలుగు నెలల క్రితం తాను అసెంబ్లీలో ప్రస్తావించానని బీర్ల ఐలయ్య తెలిపారు.ఈ సమస్యను పరిష్కరించాలని సంబంధిత శాఖ మంత్రి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని,రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కోరినట్లు చెప్పారు.దీనిపై మంత్రులు సానుకూలంగా స్పందించి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కొంతమంది అధికారుల నిర్లక్ష్యం, తప్పిదాల కారణంగానే యాదాద్రి భువనగిరి జిల్లాలోని అనేక భూములు 22ఏ నిషేధిత జాబితాలోకి వెళ్లిన పరిస్థితి ఏర్పడిందని బీర్ల ఐలయ్య అన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు సంబంధిత భూములను 22ఏ పరిధిలో ఉన్నట్లు రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు సమాచారం పంపడం వల్ల, ఆయా భూములు నిషేధిత భూములుగా నమోదైనట్లు వివరించారు.ఏ పేదవాడి భూమిని లాక్కోవడం, ఎవరినీ ఇబ్బందులకు గురిచేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశం కాదని బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తోందన్నారు. పేదలకు భూములు అందించి, వారికి ఇళ్లు నిర్మించి ఇచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో వాటిని ఓర్వలేక ప్రతిపక్షాలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని 22ఏ నిషేధిత జాబితా నుంచి అర్హులైన భూములను తొలగించి బాధితులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని బీర్ల ఐలయ్య తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా సుమారు 39 వేల కుటుంబాలకు సంబంధించిన భూములు ఈ సమస్యలో చిక్కుకున్నాయని చెప్పారు.ఈ సమస్యను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని, అర్హులైన భూ యజమానులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు. పేదల భూములకు రక్షణ కల్పిస్తూ, వారికి న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## నాంపల్లి గుట్టపై సుందరీకరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విమానం, ఇతర పనులపై అధికారులకు సూచనలు**

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 21**



వేములవాడ అర్బన్ మండలం నాంపల్లిగుట్టపై వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ(వీ టీ ఏ డీ ఏ) ఆద్వర్యంలో చేపడుతున్న సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు. వీటీఏడీఏ ఆద్వర్యంలో నాంపల్లి గుట్టపై ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విమానం ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ఇక్కడికి తరలించారు. విమానం ఏర్పాటు చేసే, ఇతర సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆ పనులను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. విమానం ఏర్పాటు, సుందరీకరణ పనులను గడువులోగా పూర్తి చేసి.. భక్తులు, పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు

**శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జిల్లా కలెక్టర్ పూజలు**

నాంపల్లి గుట్టపై ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు. స్వామి వారికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కు తీర్థ ప్రసాదాలు అందజేసి.. ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, తహసీల్దార్ జయంత్ కుమార్, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## వివాద రహిత జీవితాలను గడపాలి

**పోలీస్ స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టపోతారు"**

**చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పుప్పాల శ్రీనివాస్"**

**మొబైల్ వ్యాన్ లో విస్తృత ప్రచారం"**



**భూపాలపల్లి మీడియా టుడే ఆగస్టు 21:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మొబైల్ వ్యాన్ ఉపయోగించి భూపాలపల్లి మంజునగర్, మహిప్పల్లె లో న్యాయ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు.చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పుప్పాల శ్రీనివాస్ అతిధిగా పాల్గొని మాట్లాడుతూ వివాద రహిత జీవితాలను గడపాలని సూచించారు.ఉచిత న్యాయ సహాయం పొందగోరెవారు, కోర్టు కేసుల్లో చిక్కి ఇబ్బందులు పడేవారు,న్యాయాన్ని పొందలేని నిస్సహాయులు, ప్రామిసరి నోట్ వివాదాలు, కుటుంబ వివాదాలు,సివిల్ కేసులు, ఇతర కేసుల్లో చిక్కుకొని ఇబ్బందులు పడేవారు జిల్లా న్యాయ సేవధికార సంస్థను సంప్రదించాలని తెలిపారు.సూపరింటెండెంట్ రఘురామ్ మాట్లాడుతూకేసుల్లో రాజీ మార్గాన్ని పాటించాలని,కేసులు పరిష్కారం చేసుకోవాలని పిలుపునిచ్చారు.వివాదాలు లేని సోదరా భావంతో జీవించాలని వారు పేర్కొన్నారు.నల్సా టోల్ ఫ్రీ నెంబర్ 15100 నీ వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లోన్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది అంబాల దేవేందర్, మహిత, వెంకటేష్,రాజ్ కుమార్,గౌతమి,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల తీరుపై తీవ్ర ఆరోపణలు

**నల్ల బ్యాడ్జీలతో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ధర్నా**

**కోదాడ, ఆగస్టు 21 (మీడియా టుడే)-:**



కోదాడ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా గాంధీ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు.టౌన్ సీఐ శివశంకర్ నాయక్ తీరుపై మాజీ ఎమ్మెల్యే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కోదాడలో దళారుల వ్యవస్థను పెంచి పోషించేలా పోలీసుల వ్యవహారశైలి ఉందంటూ ఆరోపించారు.ఇటీవల బర్రె, గొర్ల దొంగతనం కేసులో ఓ దళారి 18 లక్షల రూపాయలు వసూలు చేశారని, అయితే రికవరీగా కేవలం 5 లక్షలు మాత్రమే చూపించారని ఆరోపించిన బొల్లం మల్లయ్య యాదవ్.. మిగిలిన 13 లక్షల రూపాయలు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని సూటిగా ప్రశ్నించారు.పొలాల పంచాయతీలకు ఒక దళారి.. భార్యాభర్తల పంచాయతీలకు మరో దళారి.. భూ వివాదాలకు ఇంకో దళారి.. ఇళ్లలో దొంగతనాలకు పాల్పడిన వారి వ్యవహారాల్లో కూడా దళారుల జోక్యం ఉందంటూ ఆయన ఆరోపించారు.ఇటీవల గంజాయి తాగే, విక్రయించే వ్యక్తుల అరెస్టుల విషయంలోనూ పోలీసుల తీరుపై అనుమానాలు ఉన్నాయని బొల్లం మల్లయ్య యాదవ్ ప్రశ్నించారు. స్టేషన్‌లో అరెస్టు చేసిన వ్యక్తి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని అతడిని తప్పించుకునేలా చేశారనే ఆరోపణలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల వ్యవహారంలో కర్ల రాజేష్‌ను తన పేరు చెప్పే వరకు పోలీసులు చిత్రహింసలకు గురిచేశారని ఆయన ఆరోపించారు. రాజేష్ మృతికి పోలీసుల వేధింపులు కారణమయ్యాయా అనే కోణంలో కూడా విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఈ మొత్తం వ్యవహారంపై స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కూడా స్పందించాలని బొల్లం మల్లయ్య యాదవ్ కోరారు. పోలీసులపై వస్తున్న ఆరోపణలపై సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేపట్టి వాస్తవాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు.తన ఆరోపణలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోకపోతే కోదాడ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహిస్తామని బొల్లం మల్లయ్య యాదవ్ హెచ్చరించారు.కోదాడలో పోలీసుల తీరుపై మాజీ ఎమ్మెల్యే చేసిన ఆరోపణలు ఇప్పుడు రాజకీయంగా, పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# నర్సంపేటలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం

**భక్తిశ్రద్ధలతో పూజలు.. ఐదుగురు ముత్తైదువులకు వాయినాలు**

**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 21 (మీడియా టుడే న్యూస్ )**



నర్సంపేట పట్టణంలో వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసంలో ఎంతో పవిత్రంగా భావించే వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని మహిళలు ఉదయం నుంచే ఇళ్లను శుభ్రం చేసి, మామిడి తోరణాలు, పూలతో అలంకరించి, లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరలక్ష్మీ అమ్మవారి ప్రతిమకు పసుపు, కుంకుమ, పూలతో ప్రత్యేక అలంకరణ చేసి, దీపారాధన నిర్వహించారు. పూజా కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. అనంతరం ఐదుగురు ముత్తైదువులను ప్రత్యేకంగా ఆహ్వానించి వారికి వాయినాలు అందజేశారు. పసుపు, కుంకుమ, పూలు, పండ్లు తదితర మంగళద్రవ్యాలతో వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు. ముత్తైదువులకు వాయినాలు ఇవ్వడం ద్వారా కుటుంబాల్లో సిరిసంపదలు, సౌభాగ్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటూ మహిళలు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రతి ఇంట్లో సుఖశాంతులు నెలకొని, కుటుంబ సభ్యులందరూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని, వరలక్ష్మీ అమ్మవారి కృప ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని కోరుకున్నారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, పూలు, పసుపు, కుంకుమలతో అందంగా అలంకరించుకుని పూజల్లో పాల్గొన్నారు. దీంతో నర్సంపేట పట్టణంలోని పలు ఇళ్లలో ఆధ్యాత్మిక, పండుగ వాతావరణం నెలకొంది. మహిళలంతా భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని నిర్వహించి, కుటుంబ సౌభాగ్యం కోసం అమ్మవారిని ప్రార్థించారు.

# తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 21):**




తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అమ్రాబాద్ మండలం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని వివిధ పాఠశాల్లలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూసాధ్యమైనంత త్వరలో విద్యారంగ,ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ముఖ్యంగా51% ఫిట్మెంట్ తో పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని,పెండింగు లో ఉన్న 6 డి ఎ లను విడుదల చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, కేజీబీవీ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని ఆశ్రమ స్కూల్లో సమస్యలనుపరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకుంటే ఉపాధ్యాయులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షులు భరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయకులు, రమేష్ రాథోడ్,అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# వయోవృద్ధులను గౌరవించాలి

**కుటుంబాలకుపునాదిపెద్దవారే**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి జే జీవన్ కుమార్**




న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన వరల్డ్ సీనియర్ సిటిజన్స్ డే కుటుంబాలకు పునాది పెద్దవారేనాని,వారిని గౌరవించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ చైర్ పర్సన్ జే. జీవన్ కుమార్ అన్నారు. జిల్లాన్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఓల్డ్ ఏజ్ హోమ్ లో వరల్డ్ సీనియర్ సిటిజన్స్ డే ని నిర్వహించారు. వృద్ధాప్యంతో ఇబ్బందిపడుతున్న పెద్దవారిని ప్రధాన న్యాయమూర్తి ఓదార్చారు. పెద్దవారిపట్ల గౌరవ మర్యాదలు పాటించాలని అన్నారు. వారిని ఇబ్బంది పెడితే చట్టాలు కఠినంగా శిక్షిస్తాయనీ పేర్కొన్నారు. వారికీ పండ్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో హోమ్ నిర్వాహకులు శ్యామ్ ప్రసాద్, శైలజ,సూపరింటెండెంట్ రఘురాం,సీనియర్ అసిస్టెంట్ సురేందర్,సిబ్బంది అంబాల దేవేందర్,గోపాల్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల రెవెన్యూ కార్యాలయంలో టాయిలెట్ ను శుభ్రం చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**పెంట్లవెల్లి మండల రెవెన్యూకార్యాలయంలో మంత్రి ఆకస్మిక తనిఖీ.**

**రికార్డులను పరిశీలించిన మంత్రి.**

**అధికారుల పనితీరు, ఫైళ్ల క్లియరెన్స్ లో జాప్యంపై తీవ్ర ఆగ్రహం.**

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 21):**

తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారుల నిర్లక్ష్యంపై వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల కార్యాలయంలోని టాయిలెట్ అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన మంత్రి స్వయంగా తానే దానిని శుభ్రం చేసి అధికారులకు కనువిప్పు కలిగించారు. పెంట్లవెల్లి రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అక్కడ దరఖాస్తులు, ఫైళ్ల పరిష్కారంలో జరుగుతున్న జాప్యంపై ఆయన ఆరా తీశారు. అధికారుల పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన మంత్రి, ఆర్డీఓతో పాటు ఇతర సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పెండింగ్ ఉంచి, వారిని కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం సరికాదని మందలించారు. ఇకనైనా పనితీరును మార్చుకోవాలి హితవు పలికారు. అదే సమయంలో కార్యాలయంలోని మరుగుదొడ్లు అత్యంత అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన మంత్రి సిబ్బంది నిర్లక్ష్యానికి నిరసనగా ఆయనే స్వయంగా నీళ్లు పోసి మరుగుదొడ్లను శుభ్రం చేశారు. ఉన్నత హోదాలో ఉన్న మంత్రి స్వయంగా ఈ పని చేయడంతో అక్కడి సిబ్బంది అవాక్కయారు. అనంతరం పారిశుద్ధ్య సామగ్రి, టైల్స్ ఏర్పాటుకు తన వంతుగా తక్షణ ఆర్థిక సహాయం అందించారు. కార్యాలయ పరిసరాలతో పాటు టాయిలెట్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో జాప్యం లేకుండా చూడటంతో పాటు కార్యాలయాల్లో పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం అధికారుల బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు.



# గురువును చంపేంత కసి... పదో తరగతి వయసులోనే ఎందుకు?

**రూపారెడ్డి హత్య వెంటాడుతున్న ప్రశ్నలు... మన పిల్లలను మనం ఏ దిశలో తీసుకెళ్తున్నాం.?కొన్ని వార్తలు రాసి పక్కన పెట్టేయొచ్చు...కొన్ని వార్తలు చదివి మరచిపోవచ్చు... కానీ కొన్ని ఘటనలు మాత్రం మనసులో ప్రశ్నగా మిగిలిపోతాయి.**




**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి :**

మహబూబ్నగర్ జిల్లా లో రూప రెడ్డి హత్యకు నిరసనగా ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా బందు ప్రకటించుకొని ర్యాలీగా పట్టణం మొత్తం తిరుగుతూ నినాదాలు చేశారు. ఈ సంఘటనను ముక్త కంఠంతో ఖండించారు. నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలో నాగార్జున స్కూల్ ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య కేసును పోలీసులు వెల్లడించిన వివరాలు విన్న తర్వాత ఒక ప్రశ్న తీవ్రంగా కలచివేసింది.. ."పుస్తకాలు పట్టాల్సిన చేతుల్లో కత్తులు ఎందుకొచ్చాయి?"ఇంకా బాధ కలిగించే విషయం...గురువుగా విద్యాబుద్ధులు చెప్పిన వ్యక్తిపైనే ఆమె వద్ద చదువుకున్న పదో తరగతి విద్యార్థులే హత్యకు పాల్పడ్డారనే ఆరోపణలు రావడం. ఇది కేవలం ఒక క్రైమ్ స్టోరీగా చదివి ముందుకు వెళ్లిపోవాల్సిన ఘటన కాదు. ఇది మన కుటుంబ వ్యవస్థను ప్రశ్నిస్తోంది. ఇది మన విద్యా వ్యవస్థను ప్రశ్నిస్తోంది. ఇది మన పిల్లల పెంపకాన్ని ప్రశ్నిస్తోంది. ఇది మన సమాజాన్ని ప్రశ్నిస్తోంది. పదో తరగతి వయసులో హత్య ఆలోచన ఎలా వచ్చింది? పదో తరగతి...ఒక విద్యార్థి జీవితంలో ఎంతో కీలకమైన దశ. ఈ వయసులో పిల్లలు భవిష్యత్తు గురించి కలలు కనాలి. డాక్టర్ కావాలని...ఇంజనీర్ కావాలని...పోలీస్ కావాలని...సైన్యంలో చేరాలని...తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని...కలలు కనే వయసు ఇది. అలాంటి వయసులో...డబ్బు కావాలి... అందుకోసం ఒక మనిషిని చంపాలి అనే ఆలోచన ఎలా వచ్చింది? ఇది ఒక్కరోజులో పుట్టిన ఆలోచనా? లేక చాలా కాలంగా పెరుగుతున్న ఏదో ఒక మానసిక పరిస్థితికి ఇది చివరి రూపమా? డబ్బుపై ఆకర్షణ...జల్సాలపై ఆసక్తి...మద్యం వంటి అలవాట్లు. ..బైకులపై మోజు...కోపం...తప్పు స్నేహాలు...ఇవన్నీ ఒక బాలుడి ఆలోచనలను ఎంతగా ప్రభావితం చేయగలవు? మన పిల్లల మార్కులు మనకు తెలుసు... వారి మనసులు తెలుసా? పిల్లల మార్కులు తగ్గితే మనం వెంటనే గమనిస్తాం. ర్యాంకు తగ్గితే ఆందోళన చెందుతాం. చదువులో వెనుకబడితే పాఠశాలకు వెళ్లి మాట్లాడతాం. కానీ. ..వారి ప్రవర్తనలో మార్పు వస్తే గమనిస్తున్నామా? వాళ్లు ఎవరితో స్నేహం చేస్తున్నారు? ఎక్కడికి వెళ్తున్నారు? ఎవరితో తిరుగుతున్నారు? ఎ ందుకు తరచూ డబ్బు అడుగుతున్నారు? వారి ఫోన్‌లో ఏం చూస్తున్నారు? వారి మాటల్లో, ఆలోచనల్లో కోపం పెరుగుతోందా? మత్తు పదార్థాల వైపు ఆకర్షితులవుతున్నారా? ఈ ప్రశ్నలను మనం ఎంతవరకు అడుగుతున్నాం? మార్కులు తగ్గితే గమనిస్తున్నాం...మరి విలువలు తగ్గితే? పిల్లలకు ఖరీదైన విద్య ఇస్తున్నాం... కానీ జీవితం నేర్పుతున్నామా? పిల్లలకు మంచి పాఠశాల కావాలి. మంచి కాలేజీ కావాలి. మంచి ఉద్యోగం కావాలి. మంచి భవిష్యత్తు కావాలి. ఇవన్నీ కోరుకోవడంలో తప్పు లేదు. కానీ...వారికి మంచి మనిషిగా ఎలా జీవించాలో కూడా నేర్పుతున్నామా? డబ్బు సంపాదించడం ఎలా అనేది నేర్పుతున్నాం. డబ్బు కోసం ఏం చేయకూడదో కూడా నేర్పుతున్నామా? గెలవడం ఎలా అనేది చెబుతున్నాం. ఓడిపోయినప్పుడు ఎలా నిలబడాలో చెబుతున్నామా? కోపం రావడం సహజమే. ఆ కోపాన్ని ఎలా నియంత్రించాలో నేర్పుతున్నామా? స్వేచ్ఛ ఇస్తున్నాం. బాధ్యతను కూడా నేర్పుతున్నామా? ఒకప్పుడు కుటుంబం ఒక పాఠశాల... ఇప్పుడు? ఒకప్పుడు పిల్లల పెంపకంలో కుటుంబం పెద్ద పాత్ర పోషించేది. తాతయ్యలు, అమ్మమ్మలు కథలు చెప్పేవారు. మంచి--చెడు గురించి మాట్లాడేవారు. మన చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ విలువలు పిల్లలకు పరిచయం చేసేవారు. పెద్దలను గౌరవించడం...చిన్నలను ప్రేమించడం...ఇతరుల బాధను అర్థం చేసుకోవడం...తప్పు చేస్తే ఒప్పుకోవడం...ఇవి జీవితంలో భాగమని చెప్పేవారు. ఇప్పుడు పిల్లలకు సమయం ఇస్తున్నామా? లేక...వారికి వస్తువులు ఇస్తూ, సమయాన్ని మాత్రం ఇవ్వలేకపోతున్నామా? ఖరీదైన ఫోన్ కొనివ్వగలుగుతున్నాం. ఖరీదైన విద్య అందించగలుగుతున్నాం. అ వసరమైన ప్రతిదీ కొనివ్వగలుగుతున్నాం. కా ...వారి పక్కన కూర్చొని ."నీ మనసులో ఏముంది?" అని అడగడానికి ఎంత సమయం కేటాయిస్తున్నాం? పాఠశాల బాధ్యత కూడా అంతే ముఖ్యం. పాఠశాల అంటే కేవలం పాఠ్యపుస్తకాలు, పరీక్షలు, మార్కులు కాదు. అది వ్యక్తిత్వాన్ని నిర్మించే స్థలం. ఒక విద్యార్థి ప్రవర్తనలో అకస్మాత్తుగా మార్పు వస్తే...కొత్త స్నేహాలు ఏర్పడితే...అనవసరంగా డబ్బు ఖర్చు చేస్తే...మద్యం లేదా ఇతర మత్తు పదార్థాల ప్రభావం కనిపిస్తే...కోపం, అసహనం పెరిగితే...పాఠశాల కూడా దాన్ని సీరియస్‌గా తీసుకోవాలి. అవసరమైతే కౌన్సెలింగ్ ఇవ్వాలి. ఎందుకంటే...ఒక విద్యార్థిని పరీక్షలో ఫెయిల్ కాకుండా కాపాడటం ఎంత ముఖ్యమో... అతను జీవితంలో తప్పు దారిలోకి వెళ్లకుండా...

# బిజెపి జిల్లా శాఖ తరపున జిల్లా కలెక్టర్‌కి మెమోరెండం అందచేసిన జిల్లా బిజెపి అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్




**మీడియా టుడే, ఆగస్టు21/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**

భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కి బీజేపీ జిల్లా శాఖ తరపున మెమొరెండం ఇవ్వడం జరిగింది. జిల్లా అధ్యక్షుల వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 22ఏ నిషేధిత భూముల జాబితాలో తప్పిదాలు జరిగినట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అంగీకరించిన నేపథ్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గతంలో అసెంబ్లీలో మాట్లాడి, ఇక్కడ పాలాభిషేకం కూడా చేసుకున్నారు, మరి ఏమైంది మీ పాలాభిషేకాలు హామీలు అని చెప్పేసి భారతీయ జనతా పార్టీ ప్రశ్నిస్తోంది. జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ 22ఏ జాబితాలో భారీగా భూములు చేరడం వెనక కుట్ర దాగి ఉందంటూ సీనియర్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడడం మీకు తెలిసిందే. 22ఏ నిషేధిత భూముల జాబితాలో జరిగిన అక్రమాలను,కేవలం పరిపాలనా తప్పిదంగా పరిగణించకుండా, ప్రజల భూ హక్కులకు సంబంధించిన అంశంగా, ప్రభుత్వ రికార్డుల విశ్వసనీయతకు సంబంధించిన అంశంగా, అవసరమైతే ఆర్థిక నేరాల కోణంలోనూ సమగ్రంగా విచారించాల్సిన అవసరం ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల విస్తీర్ణం ఎంత? కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటివరకు ఆ జాబితాలో కొత్తగా ఎంత భూమిని చేర్చారు? ఈ జిల్లాల్లో ఎంత భూమి చేర్చారు? ఏ సర్వే నెంబర్లు, ఏ భూ వర్గాలు, ఏ ఉత్తర్వుల ఆధారంగా చేర్చారు? అనే వివరాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. అందువల్ల మండలం-గ్రామం-సర్వే నంబర్ వారీగా 22ఏ జాబితా వివరాలను బహిర్గతం చేయాలి. 1. జిల్లాలోని 22ఏ నిషేధిత భూముల పూర్తి జాబితాను బహిర్గతం చేయాలి. 2. గ్రామం-మండలం-సర్వే నంబర్ వారీగా వివరాలను ప్రజలకు అందుబాటులో ఉండాలి. 3. గత ప్రభుత్వ కాలం నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని చేర్పులు, తొలగింపులపై సమగ్ర ఆడిట్ నిర్వహించాలి. 4. ధరణి/భూ భారతి పోర్టల్ ఇతర డిజిటల్ భూ రికార్డులపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలి. 5. తప్పుగా 22ఏలో చేర్చిన భూములను గుర్తించి, యజమానులకు న్యాయం చేయాలి. 6. అక్రమ చేర్పులకు బాధ్యులైన అధికారులు, సిబ్బంది, మధ్యవర్తులు, ఇతర వ్యక్తుల పాత్రను విచారించాలి. 7. అవినీతి, కుట్ర లేదా అక్రమ ఆర్థిక లబ్ధికి సంబంధించిన ఆధారాలు లభిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. 8. జిల్లా వ్యాప్తంగా 22ఏ జాబితాపై సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలి. 9. ఈ 22ఏ నిషేధిత భూముల జాబితా అక్రమాలపై స్వతంత్ర న్యాయ విచారణ లేదా సీబీఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించాలన్న మా డిమాండును ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలి. 10. 22ఏ జాబితాలో భారీ తప్పిదాలకు నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలన్న మా డిమాండును ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలి. 11. విచారణ పూర్తయ్యే వరకు అనుమానాస్పదంగా జరిగిన కొత్త చేర్పులు/మార్పులను ప్రత్యేకంగా పరిశీలించి, రికార్డుల భద్రతను నిర్ధారించాలి. 12. విచారణ నివేదికను ప్రజలకు బహిర్గతం చేసి, బాధ్యులపై తీసుకున్న చర్యలను ప్రకటించాలి. 13. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ కంపెనీకి, మరో రియల్ ఎస్టేట్ కంపెనీ ఫీనిక్స్ నుంచి రూ.వేల కోట్ల విలువైన ప్రాపర్టీస్ బదిలీ జరిగిన ఉదంతంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలనే మా డిమాండును ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలి. 14. యాదాద్రి భువనగిరి జిల్లా లో అత్యధికంగా పేదల ఇండ్లు 22ఎ జీవో ద్వారా క్రయ విక్రయాలు అపపేశారు. కాబట్టి 22 జీఓ ను సవరణ చేయాలని డిమాండ్. పై అంశాలను పరిగణనలోకి తీసుకుని, జిల్లా కలెక్టర్ చర్యలు తక్షణమే తీసుకోవాలని కోరుతున్నాము అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పదాధికారులు, జిల్లా నాయకులు, మోర్చాల అధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు, మండల పట్టణ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# మానవత్వంతో మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందచేసిన కాంగ్రెస్ నాయకులు తలసాని వెంకట చల్మా రెడ్డి

**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 21**





కల్వకుర్తి మండలం మార్చాల గ్రామ కాంగ్రెస్ నాయకులు రిటైర్డ్ హెచ్ఎం తలసాని వెంకట చల్మా రెడ్డి ఇటీవల మృతి చెందిన చెన్నంపల్లి కృష్ణయ్య గౌడ్ కుటుంబానికి 5,000 ఆర్థిక సహాయం అలాగే, గురువారం నాడు హఠాన్మరణం చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నేరటి చంద్రమౌళి కుటుంబానికి 5,000 ఆర్థిక సహాయం అందించారు. మృతి చెందిన ఇద్దరి కుటుంబ సభ్యులకు చెరో 5,000 వేల రూపాయల చొప్పున 10,000/బివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలిచి తన మానవత్వాన్ని చాటుకున్న తలసాని వెంకట చల్మా రెడ్డి కి మృతుల కుటుంబ సభ్యులు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యండి నిజాముద్దీన్,ఏ రాంరెడ్డి,వార్డు సభ్యులు పలుస అనురాధ జంగయ్య గౌడ్,సికిందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వట్టేపు బాలయ్య,మాజీ ఎంపీటీసీ జలాల్,మాజీ వార్డు సభ్యులు ఆదిరాల వెంకటయ్య, తాండ్ర వెంకటయ్య,దున్న భాస్కర్,నాయకులు పల్స రామచంద్రయ్య గౌడ్,బాలయ్య, వజ్ర లింగం,మేకల పాండు,పోలే రవి, వట్టేపు రామస్వామి,మోటపురం రాములు,మార్గాల రవి,వట్టేపు రమేష్,సాబేర్,ఆవతిరుపతయ్య, ఇర్ఫాన్,గోపాల్,కూర్మయ్య,స్వామి ప్రేమ్,శశిధర్ తదితరులు పాల్గొన్నారు

# మనోజ్ కుమార్ రెడ్డి--వర్షిణి రెడ్డి వివాహ వేడుకకు హాజరైన చిగిరింత నరసింహారెడ్డి



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగష్టు 21 న్యూస్**

మన్నెగూడలోని బీఎంఆర్ సార్థ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన మనోజ్ కుమార్ రెడ్డి, వర్షిణి రెడ్డి వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు.



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 21):**
శ్రావణమాసం రెండవ శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీ సత్యసాయి బాబా మందిరంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు 49 కుటుంబాలచే శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో నిర్వహించినట్లు సత్య సాయి సేవా సమితి కన్వీనర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.షిరిడి సాయి నాథ ఆలయ ప్రధాన అర్చకులు వావిలాల రాజశేఖర్ శర్మ వరలక్ష్మి వ్రత కథ విధానాన్ని వేదమంత్రో చరణల మధ్య భక్తులకు వివరిస్తూ పూజా విధానాన్ని నిర్వహించారు.వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించుకోవడంతో వారికి సకల సౌభాగ్యాలు,ఇంటిలో అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని తెలిపారు.చారుమతి దేవి అమ్మవారిని కొలుస్తూ పొందిన ఐశ్వర్యాలను భక్తులకు వివరించారు.శ్రావణమాసంలో అమ్మవారిని తమ శక్తి కొలది పూజిస్తే విశేష ఫలితం ఉంటుందని అన్నారు.అనంతరం ఆలయంలో భక్తులకు సామూహిక అన్న ప్రసాద పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్,సత్య సాయి సేవా సమితి కన్వీనర్లు,సత్యసాయి భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి జూపల్లి.



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 21):**
నాగర్కర్నూల్ జిల్లా కొల్లాపూర్ తాలూకా చిన్నంబావి లో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను పర్యాటక సాంస్కృతక మంత్రి జూపల్లి కృష్ణారావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని బాలికలతో కలిసి మంత్రి భోజనం చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులు భోజనం సౌకర్యాలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మేనక ప్రకారం భోజనం అందిస్తున్నారా? ఆహారం రుచిగా నాణ్యతగా ఉందా? అని విద్యార్థులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమకు అందుతున్న భోజనం పాఠశాలలోని సౌకర్యాలపై మంత్రికి వివరించారు. అనంతరం వంటశాల భోజనశాలను పరిశీలించిన మంత్రి విద్యార్థులకు అందించే ఆహారం పదార్థాల నాణ్యత, పరిశుభ్రతపై ఆరా తీశారు. వంటకాల్లో ఉపయోగించే సరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు.

## సిఐటియు పోరాటాల ఫలితంగా
## సెలవులు ప్రకటించిన ప్రభుత్వం

**మున్సిపల్ కార్మికులకు సిఐటియు పోరాటాల ఫలితంగా**

**వారాంతపు, పండగ సెలవుల ప్రకటించిన ప్రభుత్వం.**

**మున్సిపల్ కమిషనర్ గా ఉన్నది పత్రం అందించిన సిఐటియు నాయకులు.**



**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 21):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు పోరాటాల ఫలితంగానే మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులకు, ఉద్యోగులకు,వారాంతపు సెలవులు, పండగ సెలవుల, జీవో విడుదల చేయడం జరిగిందని, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం.శంకర్ నాయక్ అన్నారు.శుక్రవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ మురళికు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి జీవో సర్కులర్ ను అమలు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితంగానే కార్మికులకు వారాంతపు సెలవులు గాని, పండుగ సెలవులు గాని క్యాజువల్ సెలవులు గాని, వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు గాని, విడుదల అయ్యాయని ఇది సిఐటియు పోరాటల ఫలితమే అని ఆయన అన్నారు. ఎన్నో ఏండ్లుగా కార్మికులు తమ రెక్కలను ముక్కలు చేసుకుని పట్టణ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచే మున్సిపల్ కార్మికులకు సెలవులు లేక పండుగలు లేకుండా, శుభకార్యాలు లేకుండా, నిత్యం పనిలో నిమగ్నమై పట్టణ ప్రాంతాలను అందంగా ఉంచే మున్సిపల్ కార్మికులకు సెలవులు మంజూరు కావడం అంటే సిఐటియు పోరాట ఫలితమే అని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే ప్రభుత్వ ఇచ్చిన సర్కులర్ జీవోను వెంటనే అమలు చేసి కార్మికులకు సెలవుల సర్కులర్లు వెంటనే అమలు చేయాలని అదేవిధంగా కార్మికులకు ఇవ్వాల్సిన ఈ ఎస్ ఐ, పి ఎఫ్, పెండింగ్లో ఉన్న ఏరియర్స్ వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు సైదులు, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు తిరుపతయ్య, దామోదర్, ప్రవీణ్, లక్ష్మయ్య, బాలమ్మ, వెంకటమ్మ, అలివేల, సుభద్ర, మున్సిపల్ కార్మికులు అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్‌కు మద్దతుగా రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 21**
చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ ఉపసర్పంచ్ చింతపూల అనిల్‌ను శుక్రవారం రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు బొట్ల కార్తీక్ పరామర్శించారు. రాష్ట్రంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 100 మంది ఉపసర్పంచులతో కలిసి ఆయన ఇందుర్తికి వచ్చారు. ఈ సందర్భంగా బొట్ల కార్తీక్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలో జరుగుతున్న అవినీతిని అడ్డుకునేందుకు ప్రశ్నిస్తున్న ఉపసర్పంచ్‌ను మానసికంగా ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. పంచాయతీ సిబ్బంది జీతాల బిల్లులకు ఇతర బిల్లులను ముడిపెట్టి, ముందుగా అన్ని బిల్లులపై సంతకాలు చేసిన తర్వాతే జీతాల బిల్లులపై సంతకం చేయాలని కార్యదర్శి స్వర్ణలత ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం ఉపసర్పంచ్ సిబ్బంది జీతాలపై సంతకాలు చేయడం లేదంటూ ఎంపీడీవో కార్యాలయం, ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం సమంజసం కాదన్నారు.ఈ వ్యవహారంపై కరీంనగర్ జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) వెంటనే స్పందించి, కార్యదర్శి స్వర్ణలతపై చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దూస కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపగోని నవీన్ కుమార్ గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఆకుబత్తిని విజయ్ కుమార్, జనగామ జిల్లా అధ్యక్షుడు పండుగ హరీష్ ముదిరాజ్, వివిధ మండలాల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు, వివిధ గ్రామాల ఉపసర్పంచులు, ఇందుర్తి వార్డు సభ్యులు తిరుపతి, కిరణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ
## - రూ.12 వేల నగదు, బంగారం అపహరణ



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 21 :**
తాళం వేసి ఉన్న ఇంటినే లక్ష్యంగా చేసుకుని దొంగలు తమ చేతివాటం ప్రదర్శించిన సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో చోటుచేసుకుంది .తాళం వేసి బంధువుల ఊరు వెళ్లిన సమయంలో దుండగులు ఇంట్లోకి చొరబడి నగదు, బంగారు, వెండి ఆభరణాలను దొంగిలించారు.బాధితుడు సూరం ప్రతాపరెడ్డి వెల్లడించిన కథనం ప్రకారం.. దాదాపు పది రోజుల కిందట కుటుంబ సమేతంగా ఇంటికి తాళం వేసి బంధువుల ఊరికి వెళ్లారు. అయితే శుక్రవారం ఉదయం ఇంటి తలుపులు తీసి ఉన్నట్లు గమనించిన పొరుగింటి వారు ప్రతాపరెడ్డికి సమాచారం ఇచ్చారు. దీంతో ఆయన వెంటనే చేరుకుని చూడగా ఇంట్లో దొంగతనం జరిగినట్లు స్పష్టమైంది. వెంటనే ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని సమీక్షించారు. కరీంనగర్ జిల్లా క్లూస్ టీమ్ రప్పించి వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించారు. సుమారు 3 తులాల బంగారం, బంగారు చెవికమ్మలు, 5 తులాల వెండి వస్తువులతో పాటు రూ.12 వేల నగదు చోరీకి గురైనట్లు బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, దుండగుల కోసం గాలింపు చర్యలు వేగవంతం చేపట్టారు



## లక్ష్మిఅమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం



**భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే ఆగస్టు 21**
మండల కేంద్రంలో శుక్రవారంరెంటాల అనూష అనే ఒక నిరుపేద మహిళ తన కుటుంబాన్ని నిలబెట్టుకోవడానికి ఎంతో కష్టపడుతోంది.ఆమె భర్తకు అతిగా మద్యం సేవించడం వల్ల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిని, అవయవాలు పాడయ్యాయి. కుటుంబానికి ఆర్థికంగా ఎలాంటి సహాయం చేయలేని పరిస్థితిలో ఆయన ఉన్నారు.ఇంట్లో చదువుకుంటున్న కుమారుడు ఐటిఐ కుమార్తె ఇంటర్మీడియట్ చదువుతున్నారు. మరోవైపు వృద్ధురాలైన అత్తమ్మ కూడా ఈ కుటుంబంపైనే ఆధారపడి జీవిస్తోంది.ఈ కుటుంబానికి అనూష ఒక్కరే ఆధారం. ఆమె కష్టపడి పనిచేసి సంపాదించినప్పుడే ఇంట్లో అన్ని అవసరాలు తీరుతుంది పిల్లల చదువులు కొనసాగుతాయి కుటుంబం ముందుకు సాగుతుంది.వారి నివాస పరిస్థితి కూడా ఎంతో దయనీయంగా ఉంది. చిన్న స్థలంలో రేకులు వేసుకుని, కనీస సౌకర్యాలు లేకుండా ఆ కుటుంబం జీవిస్తోంది.రోజువారీ జీవనం, పిల్లల చదువులు, వృద్ధురాలి అవసరాలు అన్నింటినీ ఒంటరిగా మోస్తున్న అనూషకు ఆ నిస్సహాయ పేద కుటుంబానికి మద్దతుగా మన హెల్ప్ టు నీడే ద్వారా రొటీన్ కేఐటి లక్ష్మి అమ్మ ఫౌండేషన్ వారు 25 కిలోల రైస్ బ్యాగ్ ను అందజేయడం జరిగింది . ఈ సహాయంతో వారి ఆకలిని తీర్చడమే కాకుండా వారికి కొంత ఊరటను కలిగించాలని ఆశిస్తున్నాము ఇతరులకు సహాయం చేయాలని బాల నారాయణ సంకల్పం స్ఫూర్తిదాయకం.మీ సహాయానికి ధన్యవాదములు.దానం కేవలం ఒకరి ఆకలిని తీర్చదు అది ఆపదలను తొలగించే పుణ్యంగాచెడుదృష్టి అసూయాపరుల కీడును దూరం చేసే రక్షణగా మారుతుంది ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ హెల్ప్ టు నీడ్ సభ్యులు గణపురం అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు

## గొర్రెల పెంపకందారులు అన్ని రంగాల్లో రాణించాలి

### జిల్లా యూనియన్ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్



**చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే , ఆగస్టు 21**
యాదవ,కురుమ సంక్షేమమే ధ్యేయంగా గొర్రెల పెంపకందారుల కుటుంబాలు అన్ని రంగాల్లో ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలని కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం యూనియన్ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ పిలుపునిచ్చారు.శుక్రవారం చిగురుమామిడి మండల ప్రాథమిక గొర్రెల పెంపకందారుల గ్రామ సహకార సంఘాల మండల అధ్యక్షుల సమావేశం జిల్లా యూనియన్ డైరెక్టర్ ముక్కెర సదానందం యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బస్టాండ్ నుండి మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ వరకు డోలు డప్పులతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా చైర్మన్ మల్లేశం యాదవ్ మాట్లాడుతూ జిల్లా యూనియన్ నూతన పాలకవర్గం ఏర్పాటైన తర్వాత మండలాల వారీగా గొర్రెల కాపరుల క్షేత్రస్థాయి సమస్యలను తెలుసుకోవడమే లక్ష్యంగా తాము ఈ పర్యటనలు చేపట్టినట్లు వివరించారు. మండల పరిధిలోని సహకార సంఘాల ప్రతినిధులు తమ దృష్టికి తీసుకువచ్చిన స్థానిక సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని చైర్మన్ హామీ ఇచ్చారు.గొర్రెల కాపరుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్,సంబంధిత శాఖ మంత్రి వాకిటి శ్రీహరిలతో ప్రత్యేకంగా మాట్లాడి సంఘాల సర్వతో ముఖాభివృద్ధికి నిధులు,సౌకర్యాలు సమకూరేలా చూస్తామన్నారు. గతంలో కూడా గొర్రెల కాపరులకు ఎంతో అవసరమైన నట్టల నివారణ మందులను మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరిల సహకారంతో సకాలంలో ఇప్పించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. గొర్రెల కాపరుల హక్కుల సాధన కోసం,వారిని మరింత చైతన్యవంతులను చేయడం కోసం రానున్న రోజుల్లో జిల్లా సహకార సంఘాల ఆధ్వర్యంలో ఒక భారీ మహాసభను నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు.గొర్రెల కాపరుల సంఘాల బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.ఈ విస్తృత స్థాయి సమావేశంలో జిల్లా యూనియన్ వైస్ చైర్మన్ చిగుర్ల శ్రీనివాస్ కురుమ, సంఘం డైరెక్టర్లు అగిత రవీందర్,కాల్వ సురేష్, చౌటపల్లి రంజిత్,జిల్లేల్ల పరశు రాముల,దాడి ఆంజనేయులు,బండి మల్లయ్య,సందవేణి ప్రసాద్,కత్తుల రమేష్, ఉపసర్పంచ్ లు నక్క ఓదెలు యాదవ్,కాశబోయిన విజయలక్ష్మి రాజు యాదవ్, స్థానిక గొల్ల కురుమ యాదవ సంఘం ఉపాధ్యక్షులు మల్లేశం,ప్రధాన కార్యదర్శి అన్న సమ్మయ్య,డైరెక్టర్లు కాశవేణి ఓదెలు,చౌదరి మనోజ్ కుమార్,కాశవేణి రాజు, పోతరవేణి అనిల్, ముక్కెర మహేశ్వరి,చౌదరి లావణ్య, చందబోయిన సంపత్ యాదవ్,మచ్రి రాజు,పోతరవేణి నరసయ్య,సంధవేని ఎల్లయ్య,కొండయ్య,పిరెళ్ల రవీందర్,సంపత్, బైరెడ్డిపల్లి అనిల్,శ్రీనివాస్ లతోపాటు మిగతా గ్రామ శాఖల అధ్యక్షులు,కులబాంధవులు, పెంపకందారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేశారు.

## కీసరలో ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురికి తీవ్ర గాయాలు

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర ఆగస్ట్ 21**



కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కీసరగుట్ట కమాన్ సమీపంలోని సిమెంట్ బ్రిక్స్ కంపెనీ వద్ద ఆగి ఉన్న డీసీఎం వాహనాన్ని ద్విచక్ర వాహనం ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. గాయపడిన ముగ్గురూ అంకిరెడ్డిపల్లికి చెందినవారిగా గుర్తించారు. వీరు కీసరలోని రా స్టూడియోలో పనిచేస్తున్నట్లు తెలిసింది. రెండో షిఫ్ట్ డ్యూటీకి వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం.క్షతగాత్రులను కీసరలోని భాను ఆసుపత్రికి తరలించగా, వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బాదిత కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ



**రాయికల్-మీడియా టుడే- ఆగస్టు 21:**
రాయికల్ మండలంలోని పలు గ్రామాలలో అనారోగ్యంతో బాదపడుతున్న....మృతి చెందిన పలు కుటుంబాలను శుక్రవారం మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించారు. చింతలూరు గ్రామంలో సద్దినేని మల్లేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతు బీమా కుటుంబంలో ఎంత మంది రైతులు ఉంటే అందరికీ వర్తింపజేసేది. గతంలో బీమా ప్రీమియం ఆగస్టు 13 వరకు చెల్లించబడ్డది...మల్లేష్ 19న మృతి చెందారు. దీంతో భీమా సౌకర్యం పొందలేక పోతున్నాడు. భీమ చెల్లించలేకపోవడం ప్రభుత్వ పొరపాటు కావున భాద్యతగా ఆగస్టు 13తర్వాత మృతి చెందిన రైతులకు 5 లక్షలు చెల్లించాలన్నారు. వీరి వెంట మున్సిపల్ చైర్మన్ కటకం రవి, గోపి రాజారెడ్డి, భూక్య రాకేష్ నాయక్, బర్కం మల్లేష్, కొయ్యడి మహిపాల్ తదితరులున్నారు.

## చాయ్‌తో ఆత్మీయ పలకరింపు



**రాయికల్-మీడియా టుడే- ఆగస్టు 21:**
రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత శుక్రవారం పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి చాయ్ తాగుతూ ఆత్మీయంగా ముచ్చటించారు. గ్రామంలోని సమస్యలు, ప్రజల పరిస్థితులు, అభివృద్ధి అంశాలపై వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా కేసీఆర్ రావాలి... కేసీఆర్ పాలనను మరోసారి చూడాలి అంటూ ప్రజలు స్వచ్ఛందంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని దావ వసంత అన్నారు. కేసీఆర్ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధి, రైతులు, పేదలు, మహిళలు, వృద్ధులు తదితర వర్గాలకు అందిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దావ సురేష్, తురగ శ్రీధర్ రెడ్డి, నాయకులు తదితరులున్నారు.

## ప్రిన్సిపాల్ హత్య సమాజానికి చెడు సంకేతం

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 21:**
చదువు చెప్పినా గురునే హత్య చేయడం సమాజానికి చెడు సంకేతం ఇస్తుందని ప్రగతి ప్రిన్సిపాల్ బాలె శేఖర్, శ్రీ గ్రీన్ వుడ్ కరస్పాండెంట్ మహేష్ అన్నారు. ప్రిన్సిపాల్ రూపారెడ్డి మృతికి సంతాపంగా పాఠశాలల్లో ప్రార్థనా సమయంలో విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం, మానవతా విలువలను నేర్పేది ఉపాధ్యాయులేనని అన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువునే విద్యార్థులు హతమార్చడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థుల్లో నైతిక విలువలు, గురువుల పట్ల గౌరవ భావం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. రూపారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన విద్యార్థులు, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# హైదరాబాద్ నుంచి ఆస్ట్రేలియా వరకు..
# సాయిని రాజ్‌కుమార్ రాజకీయ ప్రస్థానం

**'ది రిపబ్లికన్ పార్టీ' వ్యవస్థాపకుడిగా విదేశీ గడ్డపై భారతీయ రాజకీయ స్వరం**

**మోదీ, అల్బనీసి, కేసీఆర్, చంద్రబాబులతో పార్టీ అంశాలపై చర్చలు.. అమిత్ షాతో తాజా భేటీ**

**వై.ఎల్. అశోక్, సీనియర్ జర్నలిస్టు**





**న్యూఢిల్లీ/హైదరాబాద్, ఆగస్టు 20:** విదేశీ గడ్డపై ఒక భారతీయుడు రాజకీయ పార్టీని స్థాపించడం సాధారణ విషయం కాదు. అందులోనూ హైదరాబాద్‌లో మూలాలున్న వ్యక్తి ఆస్ట్రేలియాలో రాజకీయ వేదికను నిర్మించడం మరింత ఆసక్తికరమైన పరిణామం. ఆస్ట్రేలియాలో 'ది రిపబ్లికన్ పార్టీ'ని స్థాపించిన సాయిని రాజ్‌కుమార్ రాజకీయ ప్రస్థానం ఇప్పుడు ప్రత్యేకంగా చర్చనీయాంశమవుతోంది.

విదేశాల్లో స్థిరపడిన భారతీయులు ఆర్థికంగా ఎదగడంతో పాటు అక్కడి సామాజిక, రాజకీయ వ్యవస్థలోనూ తమ భాగస్వామ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందనే ఆలోచనతో సాయిని రాజ్‌కుమార్ తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించినట్లు తెలుస్తోంది. భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, సామాజిక సేవ, ప్రజాస్వామ్య విలువలను కేంద్రంగా చేసుకుని ఆస్ట్రేలియాలో రాజకీయ వేదికను నిర్మించాలన్న ప్రయత్నంగా ఆయన పార్టీని చూడవచ్చు.

## హైదరాబాద్ మూలాలు..
## ఆస్ట్రేలియాలో రాజకీయ అడుగు

తెలంగాణలోని హైదరాబాద్‌కు చెందిన సాయిని రాజ్‌కుమార్ ఆస్ట్రేలియాలో స్థిరపడినా తన భారతీయ మూలాలను, ముఖ్యంగా తెలంగాణతో ఉన్న అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు. ఆస్ట్రేలియాలోని భారతీయులు, తెలుగు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు రాజకీయ వేదిక అవసరమనే ఆలోచనతో 'ది రిపబ్లికన్ పార్టీ'ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొంటున్నారు. విదేశీ గడ్డపై పార్టీని స్థాపించడం ఒక అంశమైతే.. దానిని ప్రజల్లోకి తీసుకెళ్లడం మరో సవాలు. పార్టీకి స్పష్టమైన విధానం, ప్రజలతో నిరంతర సంబంధం, స్థానిక సమస్యలపై అవగాహన, పారదర్శక రాజకీయ విధానం, సామాజిక సేవ వంటి అంశాలే దాని భవిష్యత్ ప్రస్థానాన్ని నిర్ణయించనున్నాయి.

### ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీసి కు పార్టీ వివరాలు

ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ అల్బనీసి కు కూడా 'ది రిపబ్లికన్ పార్టీ' గురించి వివరించినట్లు సాయిని రాజ్‌కుమార్ చెబుతున్నారు. ఆస్ట్రేలియాలో భారతీయ సమాజం పెరుగుతున్న ప్రభావం, వారి సామాజిక అవసరాలు, రాజకీయ భాగస్వామ్యం వంటి అంశాలను అక్కడి నాయకత్వం దృష్టికి తీసుకెళ్లాలన్న ప్రయత్నంగా దీనిని చూడవచ్చు. ఒకవైపు భారత నాయకత్వానికి తన రాజకీయ ఆలోచనలను వివరించడం.. మరోవైపు తాను నివసిస్తున్న దేశ నాయకత్వానికి పార్టీ ఉద్దేశాలను తెలియజేయడం ద్వారా రెండు దేశాల మధ్య ఉన్న భారతీయ సమాజపు అనుబంధానికి రాజకీయ కోణాన్ని జోడించే ప్రయత్నం చేస్తున్నారని చెప్పవచ్చు.

### చంద్రబాబుతోనూ పార్టీ విషయాలపై చర్చ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కూడా సాయిని రాజ్‌కుమార్ పార్టీకి సంబంధించిన అంశాలను చర్చించినట్లు పేర్కొన్నారు. సాంకేతికత, ప్రవాస భారతీయుల భాగస్వామ్యం, అభివృద్ధి, పెట్టుబడులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సమాజంతో సంబంధాలు వంటి అంశాల్లో చంద్రబాబు నాయుడి అనుభవం నేపథ్యంలో ఈ చర్చకు ప్రాధాన్యం ఉందని సాయిని రాజ్‌కుమార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఒక వ్యక్తి ఆస్ట్రేలియాలో రాజకీయ పార్టీని నిర్మించడానికి చేస్తున్న ప్రయత్నానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులతో చర్చలు జరగడం ఒక ప్రత్యేకమైన కోణాన్ని ఆవిష్కరిస్తోంది.

### అమిత్ షాతో తాజా భేటీ.. కొత్త ఆసక్తి

ఈ పరిణామాలన్నింటి మధ్య కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సాయిని రాజ్‌కుమార్ న్యూఢిల్లీలోని ఆయన నివాసంలో భేటీ కావడం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. అమిత్ షాతో జరిగిన ముఖాముఖి సమావేశంలో రాజకీయాలు, సనాతన ధర్మం, భారతీయ విలువలు, సామాజిక సేవా కార్యక్రమాలు, విదేశాల్లో నివసిస్తున్న భారతీయుల సామాజిక, రాజకీయ భాగస్వామ్యం వంటి అంశాలపై చర్చించినట్లు సాయిని రాజ్‌కుమార్ తెలిపారు. తనకు విలువైన సమయాన్ని కేటాయించి, ఆత్మీయంగా స్వాగతించిన అమిత్ షాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ భేటీ ఎంతో ఆత్మీయంగా, ఫలప్రదంగా, ప్రోత్సాహకరంగా సాగిందని పేర్కొన్నారు.

### సనాతన ధర్మం.. సామాజిక సేవకు ప్రాధాన్యం

సాయిని రాజ్‌కుమార్ రాజకీయ ఆలోచనల్లో సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి, సామాజిక సేవకు ప్రాధాన్యం ఉన్నట్లు ఆయన వెల్లడించిన అంశాలను బట్టి తెలుస్తోంది. అయితే విదేశీ సమాజంలో రాజకీయ కార్యకలాపాలను విస్తరించాలంటే భారతీయ సంస్కృతిని పరిరక్షించడంతో పాటు ఆస్ట్రేలియా బహుళ సాంస్కృతిక సమాజ స్వభావాన్ని, అక్కడి చట్టాలను, ప్రజాస్వామ్య విలువలను గౌరవించడం కూడా కీలకం.

సామాజిక సేవ రాజకీయాలకు బలమైన పునాది కావచ్చు. ప్రజల మధ్య పనిచేస్తూ వారి సమస్యలను అర్థం చేసుకోవడం, వాటి పరిష్కారానికి కృషి చేయడం, యువతను రాజకీయ ప్రక్రియలో భాగస్వాములను చేయడం ద్వారా మాత్రమే ఒక రాజకీయ వేదికకు ప్రజాదరణ పెరుగుతుంది.

### పార్టీ స్థాపనకు మించిన అసలు సవాలు

'ది రిపబ్లికన్ పార్టీ' స్థాపన సాయిని రాజ్‌కుమార్ రాజకీయ ప్రయాణానికి ఆరంభం మాత్రమే. ఒక పార్టీని స్థాపించడం కంటే దానిని ప్రజల్లోకి తీసుకెళ్లడం, నిర్దిష్ట విధానాలను రూపొందించడం, స్థానిక సమస్యలకు పరిష్కారాలను సూచించడం, ప్రజల విశ్వాసాన్ని సంపాదించడం అసలు సవాలు. ప్రత్యేకించి ఆస్ట్రేలియా వంటి బహుళ సాంస్కృతిక ప్రజాస్వామ్య దేశంలో భారతీయుల సమస్యలతో పాటు మొత్తం సమాజానికి సంబంధించిన అంశాలపై పార్టీ తన విధానాన్ని ఎలా రూపొందిస్తుంది? యువత, మహిళలు, వృత్తి నిపుణులు, కొత్తగా వలస వచ్చిన భారతీయులను ఏ స్థాయిలో భాగస్వాములను చేస్తుంది? ఆస్ట్రేలియా రాజకీయ వ్యవస్థలో పార్టీకి ఎంత మేరకు స్థానం లభిస్తుంది? అన్నది భవిష్యత్తులో తేలాల్సిన అంశం.

### విదేశీ గడ్డపై భారతీయ రాజకీయ స్వరం

ప్రపంచవ్యాప్తంగా భారతీయుల సంఖ్య, ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో విదేశాల్లో వారి రాజకీయ భాగస్వామ్యానికి కూడా ప్రాధాన్యం పెరుగుతోంది. వివిధ దేశాల్లో భారతీయ మూలాలున్న వ్యక్తులు స్థానిక రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న సందర్భంలో సాయిని రాజ్‌కుమార్ ఆస్ట్రేలియాలో పార్టీని స్థాపించడం కూడా అదే విస్తృత పరిణామంలో భాగంగా చూడవచ్చు. హైదరాబాద్‌లో మొదలైన ఒక వ్యక్తి ప్రయాణం ఆస్ట్రేలియా రాజకీయ వేదికకు చేరడం.. అక్కడ 'ది రిపబ్లికన్ పార్టీ'ని స్థాపించడం.. భారత ప్రధాని నరేంద్ర మోదీతో పార్టీ అంశాలను ప్రస్తావించడం.. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీసి కు పార్టీ ఉద్దేశాలను వివరించడం.. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పార్టీ అంశాలపై చర్చించడం.. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కావడం-ఈ పరిణామాలు సాయిని రాజ్‌కుమార్ రాజకీయ ప్రయాణానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. అయితే పార్టీ స్థాపన ఒక ఆరంభం మాత్రమే. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడం, స్పష్టమైన విధానాలతో ముందుకు సాగడం, సామాజిక సేవను నిరంతరం కొనసాగించడం, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడం ద్వారానే ఈ రాజకీయ ప్రయాణానికి అసలు సార్థకత లభిస్తుంది.

ఒక హైదరాబాద్ వాసి ఆస్ట్రేలియా నేలపై రాజకీయ పార్టీని స్థాపించి, అక్కడి భారతీయుల స్వరానికి ఒక వేదికను నిర్మించాలనుకోవడం ఒక ప్రత్యేకమైన ప్రయత్నం. అయితే ఆ ప్రయత్నం ఎంత బలమైన ప్రజా ఉద్యమంగా మారుతుందన్నదే భవిష్యత్ రాజకీయ పరీక్ష. సాయిని రాజ్‌కుమార్ ప్రస్థానంలో అమిత్ షాతో తాజా భేటీ మరో కీలక మైలురాయి. హైదరాబాద్ నుంచి ఆస్ట్రేలియా వరకు సాగిన ఈ ప్రయాణం ఇకపై ఏ దిశగా పయనిస్తుంది? 'ది రిపబ్లికన్ పార్టీ' ఆస్ట్రేలియా రాజకీయాల్లో ఎంత మేరకు తన ముద్ర వేస్తుంది? అన్నది కాలమే సమాధానం చెప్పాల్సిన ప్రశ్న.






## ప్రధాని మోదీ ఆస్ట్రేలియా పర్యటనలోనూ పార్టీ ప్రస్తావన

సాయిని రాజ్‌కుమార్ రాజకీయ ప్రయాణంలో మరో ఆసక్తికరమైన అంశం.. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా తన పార్టీకి సంబంధించిన అంశాలను ఆయనతో వివరించినట్లు చెప్పడం. ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా 'ది రిపబ్లికన్ పార్టీ' లక్ష్యాలు, ఆస్ట్రేలియాలోని భారతీయ సమాజం కోసం చేపట్టాలనుకుంటున్న కార్యక్రమాలు, రాజకీయంగా భారతీయుల భాగస్వామ్యం వంటి అంశాలను వివరించినట్లు సాయిని రాజ్‌కుమార్ పేర్కొంటున్నారు. భారత్-ఆస్ట్రేలియా సంబంధాలు వ్యూహాత్మకంగా, ఆర్థికంగా, ప్రజల పరస్పర సంబంధాల పరంగా బలపడుతున్న నేపథ్యంలో అక్కడి భారతీయ సమాజం రాజకీయంగా కూడా చురుకుగా మారడం ప్రాధాన్యం సంతరించుకుంటోంది.

## కేసీఆర్‌తోనూ రాజకీయ అంశాలపై చర్చ

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుతో కూడా సాయిని రాజ్‌కుమార్ తన పార్టీ, రాజకీయ ప్రస్థానానికి సంబంధించిన అంశాలపై చర్చించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమం నుంచి రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన కేసీఆర్ వంటి నాయకుడితో విదేశాల్లో భారతీయుల రాజకీయ భాగస్వామ్యం, పార్టీ నిర్మాణం, సామాజిక అంశాలపై చర్చ జరగడం సాయిని రాజ్‌కుమార్ రాజకీయ ప్రయాణంలో మరో ముఖ్యమైన అంశంగా చెప్పవచ్చు. తెలంగాణలో పుట్టి పెరిగిన వ్యక్తిగా రాష్ట్ర రాజకీయ పరిణామాలను దగ్గరగా గమనించిన అనుభవం, ఆస్ట్రేలియాలో తన రాజకీయ ప్రయోగానికి కొంత మేర నేపథ్యంగా ఉపయోగపడుతున్నట్లు ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది.



## అక్షరాస్యత ఉద్యమంగా సాగాలి !

అక్షరాస్యత వందకు వందశాతం సాధిస్తే ఏ దేశమైనా అభివృద్ధిలో దూసుకుని పోతుంది. అక్షరాస్యతతోనే సమాజ పురోగతి సాధ్యమవుతుంది. ఆరోగ్యపరంగా కూడా సమాజం బాగుపడుతుంది. ఏటా అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం జరుపుకుంటున్నా...లక్ష్యం మాత్రం నెరవేరడం లేదు. అక్షరాస్యతను వ్యక్తులు, సంఘాలకు అందించటం లక్ష్యంగా పాలకులు ముందుకు సాగాల్సి ఉంది. అక్ష్యరాస్యతా ముఖ్య ఉద్దేశ్యం ఏంటంటే, ఇది పిల్లల విద్యపైనేగాకుండా, వయోజన విద్య మీద కూడా దృష్టి కేంద్రీకరించాల్సి ఉంది. 1965లో యునెస్కో ప్రతిపాదనతో సెప్టెంబర్ 8, 1966న మొట్టమొదటి సారిగా ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం జరుపుకున్నారు. 2003–12 దశకంను యునైటెడ్ నేషన్స్ అక్షరాస్యత దశకంగా యునెస్కో ప్రకటించింది. ఆ దశకం అంతా లిటరసీ ఇనిషియేటివ్ ఫర్ ఎంపవర్‌మెంట్ పక్రియ ద్వారా అక్షరాస్యుల సంఖ్యను పెంచటానికి కృషి చేసింది. ఢాకాలో జరిగిన కార్యక్రమంలో బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, యునెస్కో డైరెక్టర్ జెనరల్ ఇరిన బొకోవా కలసి 2014 యునెస్కో అంతర్జాతీయ అక్షరాస్యత బహుమతిని అందించారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినం వేడుకలు వివిధ దేశాలలో ప్రత్యేక నేపథ్యాలుగా అందరికీ విద్య అనే లక్ష్యాలను చేరవేసే కృషి చేస్తున్నాయి. ఇతర యునైటెడ్ నేషన్స్ కార్యక్రమాలు యునైటెడ్ నేషన్స్ అక్షరాస్యత డికేడ్ నిర్వహిస్తున్నవి. మనదేశమే తీసుకుంటే ప్రభుత్వాలు విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయిస్తున్నాయి. వయోజనన విద్యావ్యాప్తకి గతంలో జరిగిన ప్రచారం కూడా జరగడం లేదు.నేటికీ ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు తీర్చడం లేదు. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం గతంలో చేసిన హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తెలంగాణలో కెజి టూ పిజి అన్న ప్రతిపాదన కోల్డ్ స్టోరేజీకి వెళ్లింది. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్యవైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. రాష్ట్రం లోని కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగా చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. ఇకపోతే ఎపిలో ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. తెలుగు మీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగ్లీషు వద్దా? అన్న చర్చ సాగింది. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువు కోకూడదా? అన్న మౌళిక ప్రశ్నలు వచ్చాయి. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషులో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? రీతిలో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. అయితే ఇంగ్లీష్ మీడియం ప్రకటించడానికి ముందు ఆ మేరకు స్కూళ్లను సిద్ధం చేసి టీచర్లను నియమించాల్సి ఉంది. ప్రకటనలు బాగున్నా ఆచరణలో పక్కా ప్రణాళిక ఉండాలి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట ఉండకుండా చూడాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడ తాయని అందరి అభిప్రాయం. నిపుణులు కూడా మాతృభాషా బోధనే మేలంటున్నారు. ఇంగ్లీష్ నేర్పడం వేరు.బోధన వేరని ఆయన అభిప్రాయంగా ఉంది. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. భాషా శాస్త్రవేత్తలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో సంప్రదించాలి, చర్చించాలి. అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభాగల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృభాష లోనే ప్రాథమిక విద్య బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటున్నాయి. జపాన్, జర్మనీ, ఫ్రాన్స్‌తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమంలోనే నడుస్తున్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంగ్లీషు నేర్చు కోవడంలో ఆసక్తి ఉండాల్సిందే. కానీ బోధన మాతృభాషలో కొనసాగాలి. ప్రతి ఒక్కరికి విద్య అన్నది నిర్బంధం కావాలి. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయోద్యమంగా సాగాలి.

# గుండె ఆరోగ్యంపై అప్రమత్తతే శ్రీరామరక్ష

### యువతలోనూ పెరుగుతున్న గుండె జబ్బులు.. జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి: డాక్టర్ శశి శ్రీవత్సవ



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 21**

ప్రస్తుత కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా గుండె జబ్బులు పెరుగుతున్నాయని, ముఖ్యంగా 30 నుంచి 40 ఏళ్ల వయసున్న వారిలోనూ గుండెపోటు కేసులు నమోదవడం ఆందోళన కలిగిస్తోందని యశోద ఆసుపత్రి సీనియర్ కార్డియాలజిస్టు (గుండె వైద్య నిపుణుడు) డాక్టర్ శశి శ్రీవత్సవ తెలిపారు. శుక్రవారం మెదక్ ప్రెస్ క్లబ్ భవనంలో గుండె ఆరోగ్యంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని గుండె జబ్బులకు దారితీసే కారణాలు, ముందస్తు హెచ్చరికలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఒకప్పుడు వృద్ధుల్లోనే ఎక్కువగా కనిపించిన గుండెపోటు, ఇతర గుండె సంబంధిత సమస్యలు ప్రస్తుతం యువతలోనూ పెరుగుతున్నాయని తెలిపారు. మారుతున్న జీవనశైలి, శారీరక శ్రమ లేకపోవడం, అధిక మానసిక ఒత్తిడి, నిద్రకు సరైన సమయం కేటాయించకపోవడం, అధిక కొవ్వు, ఉప్పు, చక్కెరతో కూడిన జంక్‌ఫుడ్‌ను ఎక్కువగా తీసుకోవడం వంటి కారణాలు గుండె ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు.

**ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు**

ఛాతీ మధ్యలో తీవ్రమైన నొప్పి లేదా ఒత్తిడి, ఆ నొప్పి ఎడమ చేయి, దవడ లేదా వీపు వైపు వ్యాపించడం, కొద్దిపాటి నడకకే తీవ్రమైన ఆయాసం రావడం, విపరీతంగా చెమటలు పట్టడం, కళ్లు తిరగడం, గుండె వేగంగా లేదా అసాధారణంగా కొట్టుకోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని డాక్టర్ శశి శ్రీవత్సవ సూచించారు.

**గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే..**

రోజూ కనీసం 30 నిమిషాల పాటు నడక లేదా తేలికపాటి వ్యాయామం చేయాలని సూచించారు. పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, పీచు పదార్థాలు అధికంగా ఉండే సమతుల ఆహారాన్ని తీసుకోవాలని, నూనె, ఉప్పు, చక్కెర వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించాలని తెలిపారు. మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు యోగా, ధ్యానం వంటి పద్ధతులను పాటించాలని, తగినంత నిద్రకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. 30 ఏళ్లు దాటిన వారు క్రమం తప్పకుండా రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్), కొలెస్ట్రాల్ వంటి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా గుండె జబ్బులను ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుందని చెప్పారు. 'నివారణ అనేది చికిత్స కంటే ఎంతో మేలు. ఆరోగ్యకరమైన ఆహారం, క్రమబద్ధమైన వ్యాయామం, ఒత్తిడి నియంత్రణ, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా గుండెను పదిలంగా కాపాడుకోవచ్చు" అని డాక్టర్ శశి శ్రీవత్సవ పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సులో పలువురు వైద్యులు, మెదక్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, పాత్రికేయులు పాల్గొన్నారు.




### ఆధ్యాత్మికతతో విద్యార్థుల్లో సత్ప్రవర్తనకు విజ్‌డమ్ స్కూల్‌లో

# శ్రీరామ హృదయ కలశ పూజ, శ్రీ వరలక్ష్మీ వ్రతం

### విజ్‌డమ్ విద్యాసంస్థ అధినేత ఎద్దండి ముత్యంపు రాజురెడ్డి





**రాయికల్ : మీడియా టుడే:ఆగస్ట్ 21:**

రాయికల్‌లోని విజ్‌డమ్ హైస్కూల్‌లో శుక్రవారం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి సప్తతి తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్ర, వరలక్ష్మి మహావ్రతం కార్యక్రమాలు విజ్ డమ్ విద్యసంస్థ అధినేత జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ జిల్లా బాధ్యులు ఎద్దండి నివేదిత – ముత్యంపు రాజురెడ్డి ఆదర్శ దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆధ్యాత్మిక చింతన, సత్ప్రవర్తన, దేశభక్తి పెంపొందించడంతో పాటు ఆచార్యులు, పెద్దలను గౌరవించే సంస్కారం అలవడాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని, ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలని కొనసాగుతున్న శ్రీరామ హృదయ కలశ యాత్ర పాఠశాలకు తీసుకవచ్చే భాగ్యం కలగడం అదృష్టమని అన్నారు. మొబైల్ అడిక్షన్, తల్లిదండ్రుల అతిగారాబం చిన్న వయసు నుండి జల్సాలకు అలవాటు కావడం వంటి సమస్యలు ప్రస్తుత హై స్కూల్ పిల్లలలో ఎక్కువగా కనిపిస్తున్నాయన్నారు. ప్రతిరోజు పోషకుల ప్రత్యక్ష పర్యవేక్షణతో పాటు ఆధ్యాత్మికతతోనే విద్యార్థుల్లో మంచి ఆలోచనలు, సత్ప్రవర్తన, బాధ్యతాయుతంగా నడుచుకోవడం వలన దేశభక్తి పెంపొందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులచే ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించి, కలశానికి భక్తిశ్రద్ధలతో అక్షింతలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముందు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి శ్రీ వరలక్ష్మీ వ్రతాన్ని సామూహికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్, అంబల్ల శివ, మరింగంటి కళ్యాణాచార్యులు, లక్ష్మి, సరోజ, రాణి, శశి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఆచార్యులవారి, శ్రీవరలక్ష్మీ మాత, శ్రీరామచంద్రుని, అనుగ్రహ ప్రసాదం పొందారు.

### రామంతాపూర్ భారత్ పెట్రోల్ బంకులో

# ఫ్లెక్సీ పేరుకే.. మళ్లీ అదే తంతు!




- 'బాటిళ్లలో పెట్రోల్ పోయొద్దు' అంటూ ఫ్లెక్సీ
- పక్కనే ప్లాస్టిక్ బాటిల్‌లో పెట్రోల్ నింపుతున్న దృశ్యాలు
- నిబంధనలు బోర్డులకే పరిమితమా?
- అధికారుల తనిఖీలు, చర్యలు చేపట్టాలని వినియోగదారుల విజ్ఞప్తి



**ఉప్పల్, ఆగస్టు 21(మీడియా టుడే ప్రతినిధి, సురేష్ ఇడపాక):**

పెట్రోల్, డీజిల్‌ను బాటిళ్లు, బారెల్స్‌లో విక్రయించరాదంటూ రామంతాపూర్ లోని భారత్ పెట్రోల్ బంక్‌లో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అయితే, అదే బంక్‌లో ప్లాస్టిక్ బాటిల్‌లో పెట్రోల్ నింపుతున్నట్లు కనిపిస్తున్న దృశ్యాలు చర్చనీయాంశంగా మారాయి.

**ఫ్లెక్సీ ఒకటి.. ఆచరణ మరోటి!**

ఒకవైపు నిబంధనలు పాటించాలని సూచించే ఫ్లెక్సీ ఉండగా.. మరోవైపు బాటిల్‌లో పెట్రోల్ నింపుతున్న దృశ్యాలు కనిపించడంపై వినియోగదారులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. నిబంధనలు కేవలం బోర్డులు, ఫ్లెక్సీలకే పరిమితమవుతున్నాయా?అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**భద్రతా నిబంధనలపై ప్రశ్నలు**

పెట్రోల్ వంటి మండే ఇంధనాన్ని ప్లాస్టిక్ బాటిళ్లలో నింపడం భద్రతాపరంగా సముచితమేనా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. బంక్‌లో ఇంధన విక్రయానికి సంబంధించిన నిబంధనలు కచ్చితంగా అమలవుతున్నాయా లేదా అన్నది సంబంధిత అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని వినియోగదారులు కోరుతున్నారు.

**అధికారులు స్పందించాలి**

బంక్‌లో నిబంధనల అమలుపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలని వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



